ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-2-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 17 పేజీలు: 10+4 వెల: 6.50

రూ.2583 కోట్లతో తెలంగాణ హైకోర్టు కొత్త భవనం 2

ఢిల్లీలో స్వల్ప స్థాయిలో భూ ప్రకంపనలు 5

# నీటివాటాపై అప్రమత్తం

## నిర్ణీత కోటా కంటే ఏపి ఎక్కువ వాడకుండా నిఘా ఉంచాలి: అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

### టెలిమెట్రీ విధానమే పరిష్కారం

### కెఆర్ఎంబికి లేఖ రాయాలని రాహుల్ బొజ్జాకు ఆదేశం

### వేసవిలో గడ్డు పరిస్థితి రాకుండా జాగ్రత వహించాలని సూచన

### ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి



హైదరాబాద్‌లో సోమవారం సాగునీటి శాఖపై సమీక్ష నిర్వహించిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ఈ విషయంపై వెంటనే కేఆర్ ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.కాగా,రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు >>2

# 2060కి భారత్ జనాభా 170 కోట్లు



## చైనాను దాటి ముందుకు.. ఐక్యరాజ్యసమితి అంచనా

### 50 నుంచి 60 శాతం పెరుగనున్న ప్రపంచ జనాభా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** శరవేగంగా అభివృద్ధిచెందుతున్న భారత్ ప్రపంచదేశాలన్నింటికంటే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారుతోంది. 2060 నాటికి 170కోట్లమంది జనాభా ఉన్న దేశంగా భారత్ నిలుస్తుందని ఆ తర్వాత 12 శాతం తగ్గుతుందని కూడా ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. దీనితో 2060 నాటికి భారత్‌ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. 2024 ప్రపంచ జనాభా తీరుతెన్నులు నివేదికను గత ఏడాదిజులైలో విడుదలచేసింది. ప్రపంచ జనాభా 50 నుంచి 60శాతంపెరుగుతుందని, సుమారు 10.3వందలకోట్లజనాభాకు చేరు తుందని, 2080 నాటికి 8.2 బిలియన్లమందికి చేరతారని వివరించింది. మరింత గరిష్టస్థాయికి చేరితే ప్రపంచ జనాభా క్రమేపీ తగ్గడం ఆరంభం అవుతుందని, ఈశతాబ్దం ముగిసేనాటికి 10.2 బిలియన్ల జనాభా ఉంటుందని వెల్లడించింది. ఇప్పటికేభారత్ చైనాను జనాభాపరంగా అధిగమించింది. గతేడాది లెక్కలప్రకారమే జనాభాలో చైనాను దాటేసింది. 2100వ సంవత్సరం >>2



# కొత్త సిఇసిగా జ్ఞానేష్ కుమార్

## మరొక కమిషనర్‌గా వివేక్‌జోషి

### గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** కేంద్ర ఎన్నికలసంఘం ప్రధాన కమిషనర్‌గా ప్రస్తుత కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ ఎంపికయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్, ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యులుగా ఉన్న కమిటీ ప్రస్తుతం కమిషనర్‌గా ఉన్న జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి ఆమోద ముద్ర వేసింది. జ్ఞానేశ్‌కుమార్ ఇప్పటివరకూ పనిచేసిన కమిషనర్ స్థానంలో వివేక్‌జోషిని నియమించారు. మరోసభ్యుడు ఉత్తరాఖండ్ కేడర్‌కుచెందిన సుఖ్‌బీర్‌సింగ్ సంధు కొనసాగుతున్నారు.ఎంపిక కమిటీకి ఉన్న ప్యానెల్‌లో సభ్యునిగా ఉన్న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ముందు అభ్యంతరం వ్యక్తంచేసారు. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా హడావిడిగా కమిషనర్‌పేరుప్రకటించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించి అభ్యంతరం వ్యక్తంచేయడంతో నియామకాల వాయిదాపడుతుందని భావించారు.అయితే రాత్రిపొద్దుపోయాక జ్ఞానేశ్‌కుమార్ నియామకాన్ని కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం కమిషనర్‌గా ఉనన జ్ఞానేష్ కుమార్ హోంమంత్రి అమిత్‌షాతో సన్నిహిత సంబంధాలున్న >>2

# ఉంటుందో! ఊడుతుందో?

## కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్

### ఐఎఎస్‌లు తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా?

### మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య చీలిక

### 3 ఎమ్మెల్సీ సీట్లు బిజెపివే..



కరీంనగర్‌లో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారసభలో కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరునుచూస్తుంటే ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్క తప్పు చేయాలని అంటే... ఐఏఎస్ లు మూడు తప్పులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. సీఎంగా ఉంటూ అవినీతిని, తప్పులను నిరోధించాల్సింది పోయి తప్పులు చేయాలని చెప్పడమేంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే అవినీతి, తప్పులు జరుగుతున్నాయని ఒప్పుకున్నట్లయిందన్నారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందన్నారు. కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15 శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల నిరుద్యోగ భ్రుతి, ప్రతి మహిళకు స్కూటీ, తులం బంగారం, ప్రతి ఉద్యోగికి పీఆర్సీ, 4 డీఏలు, రైతులకు రైతు భరోసా, బోనస్, రుణమాఫీ బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్ అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్‌ను బండకేసి బాదాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్‌లోని కొండా సత్య లక్ష్మీ గార్డెన్‌లో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని బీజేపీ మండలాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎంపీలు రఘునందన్ రావు, జి.నగేశ్, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల శంకర్, పాల్వాయి హరీష్ బాబు మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బొడిగె శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ...బీజేపీ కొత్త మండలాధ్యక్షులుగా నియమితులైన తరువాత తొలిసారిగా ఎదురవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో దమ్ము చూపించండన్నారు. పీపుల్స్ పల్స్ సహా అనేక సర్వే సంస్థలు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేస్తున్నాయన్నారు.కాంగ్రెస్‌కు అభ్యర్థులు దొరకక బయటనుండి అద్దెకు అభ్యర్థులను తెచ్చుకున్నాయన్నారు. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదన్నారు.ఈసారి3ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవడం తథ్యమన్నారు.ఎన్నికల ఫలితాల తరువాతనుండి మళ్లీ అధికారంలోకి వచ్చేదాకా రాష్ట్రంలోబీజేపీయే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించబోతోందన్నారు. >>2



# మళ్లీ కదిలిన 'ఫార్ములా'

## ఎసిబి విచారణకు లండన్ నుంచి వర్చువల్‌గా హాజరైన ఎఫ్ఇఒ సిఇఒ అల్బర్టో

### రెండు, మూడు రోజుల్లో మరికొందరు ముఖ్యులను ప్రశ్నించనున్న ఎసిబి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఎసిబి విచారణ మళ్లీ మొదలయ్యింది. ఈ కేసుకు సంబంధించి హెచ్ఎండిఎ నుంచి 55 కోట్ల రూపాయల నిధులను అందుకున్న ఫార్ములా ఈ ఆపరేషన్ (ఎఫ్ఈఓ) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఆల్బర్టో సోమవారం నాడు లండన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎసిబి విచారణకు హాజరయ్యారు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో ఈ విచారణను ఇక్కడి అధికారులు పాల్గొనగా లండన్‌లో తన కార్యాలయం నుంచి ఎఫ్ఈఓ సిఈఓ ఆల్బర్టో వర్చువల్‌గా హాజరయ్యారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మూడు గంటల కు విచారణ మొదలవగా లండన్ కాలమానం ప్రకారం ఉదయం పది గంటలకు ఇది ప్రారంభమయ్యింది. ఆల్బర్టో విచారణ ఐదు గంటలకు పైగా సాగింది. ఆల్బర్టో వెంట కంపెనీ న్యాయ సలహాదారులు పాల్గొనగా ఎసిబి అధికారులు అడిగిన ప్రశ్నలకు వారంతా సమాధానాలు ఇచ్చారు. గత జనవరి నెల 25వ తేదీన ఫార్ములా ఈ ఆపరేషన్ (ఎఫ్ఈఓ) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఆల్బర్టోకు ఎసిబినోటీసులు జారీ చేయడం తెలిసిందే. ఆ సమయంలో తనకు నాలుగు వారాల గడువు కావాలని ఆల్బర్టో కోరగా >>2

# కోడ్ లేని జిల్లాల్లో 'కార్డు'లు జారీ

## మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుదారుల రద్దీపై సిఎం రేవంత్ ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** తెలంగాణ ప్రజలకు రాష్ట్ర సర్కారు శుభవార్త అందించింది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని సర్కారు అదేశించింది. రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పౌరసరఫరాల శాఖపైసిఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో >>2



సిద్దిపేట జిల్లా పాములపర్తిలో సోమవారం ఓ వివాహ వేడుకలో పూలదండలు వేసుకొంటున్న కెసిఆర్ దంపతులు

# 71వ వసంతంలోకి కెసిఆర్

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మాజీ సిఎం జగన్

### తెలంగాణ భవన్‌లో కేక్‌కట్ చేసిన కెటిఆర్, హరీష్

### ఎర్రవల్లి యాగంలో పాల్గొన్న కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 వసంతంలోకి అడుగుట్టారు. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ ద్వారా కెసిఆర్‌కు బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. 71 కిలోల భారీ కేక్ ను మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు కట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ జాతికి మాజీ సీఎం కేసీఆర్ హీరో.తెలంగాణ కారణజన్ముడు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు. కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసేందుకు మనంకూడా అంతే గట్టిగాపనిచేద్దాం. రానున్న మూడున్నేరేళ్లు 60 లక్షల గులాబీ దండు. ఇదే లక్ష్యంతో ముందుకెళ్లాలి. అని కేటీఆర్ అన్నారు. నా ఒక్కడికే కాదు.. తెలంగాణాకే హీరో కావడం నా అదృష్టం అంటూ తండ్రి కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా కేటీఆర్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తెలంగాణ కోసం హద్దుల్లేని నిబద్ధతతో వచ్చారు, పనిచేశారు, తెలంగాణ అనే కలను ప్రేమించారు.. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా సాధించారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. మీ వారసుడిగా నా జీవితంలో ప్రతి క్షణాన్ని ఈ రాష్ట్రం కోసం జరిపే >>2



తిరుపతిలో సోమవారం అంతర్జాతీయ దేవాలయాల సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు, మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్ తదితరులు

# అన్ని రాష్ట్ర రాజధానుల్లో తిరుమలేశుని ఆలయం

## అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు

### హాజరైన మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్, గోవా సిఎం ప్రమోద్ సావంత్ తదితరులు

### దేశంలో ఆలయాల ఆర్థిక విలువ రూ. 6 లక్షల కోట్లు

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** భారతీయులు నివాసం ఉండే ప్రతి దేశంలోను బాలాజీ ఆలయాన్ని నిర్మించి, భారతీయులను ఆధ్యాత్మికత వైపు నడిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి వేదికగా మూడురోజుల అంతర్జాతీయ దేవాలయాల సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతర్జాతీయ సదస్సు లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆధునిక పాలనతో విశ్వాసాన్ని మిళితం చేస్తూ, స్వీయ నిరంతర, సాంకేతికతతో నడిచే ఆలయ పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు. ఆలయ వారసత్వం, సాంకేతిక ఏకీకరణ, ఆలయ పర్యావరణ వ్యవస్థలో ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలిపారు. ఆలయ ఆర్థిక వ్యవస్థ, గ్లోబల్ హెరిటేజ్‌ను బలోపేతం చేయడంతో పాటు భారతదేశంలోని ఆలయ సంబంధిత కార్యకలాపాల ఆర్థిక విలువ రూ.6లక్షల కోట్ల రుపాయాలని తెలియజేసారు. దేవాలయాలలో పచ్చదనం, పరిశుభ్రత ప్రాధాన్యతతో పాటు ఆలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సి.యం. చంద్రబాబునాయుడు తెలిపారు. 7నెలలు కాలంలో దేవాలయాలకు రూ.134కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆలయాల నిర్వాహణలో టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. దేశ అభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. యువత ఆధ్మాత్మికత వైపు అడుగులు వేయాలని సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో దృఢమైన పాలనతో పాటు ఆలయాల పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలు భారతదేశ ఆధ్యాతికత కొనియాడేలా దేశ ప్రజల్లో ఆధ్యాతిక భావం పెరగాలన్నారు. హిందువులు సిక్కులు, బౌద్దులు, జైనులను సామూహికంగా సాంస్కృతిక, ఆర్థిక ఉద్యమంలో ఏకం చేసే లక్ష్యంతో ఐటిసిఎక్స్ చొరవను అమోదించారు. అందరికి సుసంపన్నమైన భవిష్యత్‌ను నిర్మించేందుకు దేవాలయ వారసత్వాన్ని, ఆధ్యాత్మికతను, సాంకేతిక బలాన్ని వినియోగించుకోవాలన్నారు. బహుళ దేశాల్లోని 1581 దేవాలయాలు, 685 వర్చువల్‌గా హాజరు కాగా, 111 వక్తలు, 15 వర్క్‌షాపులు, 60స్టాల్స్ ఏర్పాటు చేసారు. గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందన్నారు. గోవులను పూజించాలని, గోవులను రక్షించాలని సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మన హిందూ ధర్మం సంస్కృతిని కాపాడటంలో ప్రముఖ >>2

## 20న ఢిల్లీ సిఎం ప్రమాణం

### రేపు జరగనున్న బిజెపిఎల్పీ సమావేశం

2



కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణభవన్‌లో సోమవారం కేక్ కట్ చేస్తున్న కెటిఆర్, హరీష్, తలసాని తదితరులు

# ఉంటుందో! ఊడుతుందో?

>> ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందన్నారు. నిరుద్యోగులు, టీచర్లు, ఉద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు పోయింది మేమే అని అన్నారు. 317 జీవోపై దీక్ష చేస్తే నా ఆఫీస్ గేటును గ్యాస్ కట్టర్లతో కట్ చేయించి టియర్ గ్యాస్ వదిలి అద్దాలు పగలకొట్టి లాఠీఛార్జ్ చేయించారన్నారు. ఉద్యోగుల పీఆర్సీ, టీఏ, డీఏల కోసం, ప్రతినెలా జీతాలివ్వాలని కొట్లాడి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ ను ఇందిరా పార్క్ కు గుంజుకొచ్చిన చరిత్ర బీజేపీదన్నారు. గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడింది బీజేపీయే అన్నారు. కాంగ్రెస్ ఎన్నడైనా కొట్లాడిందా? ఆ పార్టీ నాయకులు టీచర్లు, నిరుద్యోగుల కోసం ఎన్నడైనా జైలుకు వెళ్లారా? ఆనాడు తపస్ మినహా ఏ ఉపాధ్యాయ సంఘమైనా టీచర్లకు అండగా నిలిచాయా? ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన పోరాడినందుకు ఇయాళ బీజేపీలో ఒక్కో కార్యకర్తపై 10కిపైగా కేసులు నమోదయ్యాయన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్, ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల భ్రుతి బాకీ పడ్డరన్నారు. ప్రతి టీచర్, ఉద్యోగికి 4 డీఏలు, పీఆర్సీ బాకీ పడ్డరన్నారు.ప్రతి మహిళకు తులం బంగారం, స్కూటీ బాకీ పడ్డరన్నారు. రైతులకు రుణమాఫీ, బోనస్, రైతు భరోసా పైసలు బాకీ పడ్డరన్నారు. ప్రతి ఉద్యోగికి సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ పైసలు బాకీ,ఎటు చూసినా బాకీ...బాకీ...బాకీ... ఇది బాకీల ప్రభుత్వం ఈ బాకీల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండకేసి బాదదండన్నారు.

మోదీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు,10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఏ చిన్న పొరపాటు లేకుండా నయాపైసా అవినీతి లేకుండా ఇప్పటికే 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసి అపాయిట్ మెంట్ లెటర్లు ఇచ్చిన ఘనత బీజేపీదే అన్నారు. ఉద్యోగులందరికీ 12 లక్షల 75 వేల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిన ఘనత మోదీ సర్కార్ దే అని తెలిపారు.

సివిల్ సర్వెంట్ల పనితీరు బాగోలేదు,ఒక్క తప్పు చేయాలని చెబితే... 3 తప్పులు చేస్తున్నారని సిఎం అనడం బాధాకరమన్నారు.ఏసీ రూంలను వదిలి బయటకు రావడం లేద్దు అని సీఎం మాట్లాడుతున్నడు.... ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ మీరే ఒక్క తప్పు చేయాలని అంటే... వాళ్లు 3 తప్పులు చేయకుండా ఎట్లా ఉంటారు? ముఖ్యమంత్రే తప్పులు చేస్తున్నట్లు ఒప్పుకున్నడన్నరు.అసలు తప్పే జరగకుండా చూడాల్సిన మీరే తప్పు చేయాలని అంటే ఏ సందేశం పంపుతున్నట్లు? సీఎం వ్యాఖ్యలు చూస్తుంటే... ఈ ప్రభుత్వం ఎప్పుడుంటుందో, ఎప్పుడు ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు.ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందన్నారు. కొందరు మంత్రులైతే ప్రతి పనికి 15 శాతం కమీషన్ వసూలు చేస్తున్నారని అన్నారు.

కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ కొరివితో తలగొక్కోంటోందన్నారు. బిసి జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపితే కేంద్రం ఎట్లా ఆమోదిస్తుంది? మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీల్లో ఎట్లా కలుపుతారు అని ప్రశ్నించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తీసివేస్తే ఆ బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం లేకుంటే ఆమోదించే ప్రసక్తే లేదన్నారు. ముస్లింలను బీసీల్లో కలిపి అన్యాయం చేస్తున్నారన్నారు. కొందరు క్రైస్తవులు ఎస్సీ సర్టిఫికేట్లు తీసుకుంటూ ఎస్సీలకు నష్టం చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా బీసీ, ఎస్సీ సంఘాలేం చేస్తున్నాయి? ఎందుకు స్పందించడం లేదు? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే మీ పనా? అని ప్రశ్నించారు..ఒక వర్గానికి కొమ్ముకాయాలని హిందూ సమాజానికి తీరని నష్టం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మేధావులంతా గుణపాఠం చెప్పాలని కోరుతున్నానని అన్నారు.

## 71వ వసంతంలోకి కెసిఆర్

>> పోరాటానికి అర్పిస్తానని మాటిస్తున్నానని పోస్ట్ చేశారు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. కేసీఆర్ పుట్టినరోజును బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఒక్కొక్కరు ఒక్కోవిధంగా కేసీఆర్ బర్త్‌డేను సెలబ్రేట్ చేస్తూ తమ అధినేతపై అభిమానం చాటుకున్నారు. భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామంలో ఓ కార్యకర్త.. డ్రోన్ సహాయంతో కేసీఆర్ బర్త్‌డే పోస్టర్‌ను ఆవిష్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు.మాజీ సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లిలో గ్రామస్తులు యాగం నిర్వహించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి, యాగం నిర్వహించారు. ఈ యాగంలో కేసీఆర్ దంపతులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేసి కేకులు కట్ చేశారు. మిఠాయిలు పంచారు. కొంతమంది సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తన తండ్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ కవిత బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో గల వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన తండ్రి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు చేశారు. మాజీ సిఎం కెసిఆర్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విషెస్ తెలిపారు. "తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, నిరంతర శక్తితో మరెన్నో సంవత్సరాల పాటు ప్రజా సేవలలో గడపాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్వేగం, ఉద్రేకం, ప్రజాగళం, ఆత్మగౌరవ రణం కేసీఆర్. మీరు నా తల నిమిరే తల్లిప్రేమ, నాకు ఎనలేని మమకారం పంచిన మేనమామ. నాకు రాజకీయ చైతన్యాన్ని నేర్పించి, నాలో ప్రజా సేవా సంస్కారాన్ని రంగరించి, నన్ను ఉద్యమ కార్యాచరణలో నడిపించారు. తద్వారా నాలోని నాయకత్వ గుణాన్ని ప్రేరేపించారు. నాకు పరిపాలనా సామర్థ్యాన్ని కల్పించి నన్ను చరితార్థుణ్ణి చేసిన మీరు శత వసంతాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని హరీశ్ రావు తన ట్వీట్ పేర్కొన్నారు.

**కేసీఆర్ ఫ్లెక్సీలు తొలగించారంటూ బీఆర్ఎస్ ధర్నా**

కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిరసన చేపట్టాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్డుతో పాటు పలుచోట్ల ఏర్పాటు చేసిన పుట్టినరోజు శుభాకాంక్షలకు సంబంధించిన ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ధర్నా చేపట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## పెళ్లి వేడుకలో పూలదండలు మార్చుకున్న కెసిఆర్ దంపతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి. హైదరాబాద్,ఫిబ్రవరి17:** వివాహ విందుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అపురూప వేడుకను పెళ్లివారు కానుకగా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా పాములపర్తిలో ఓ వివాహ విందు వేడుక జరిగింది. సతీమణి శోభతో కలిసి కేసీఆర్ అతిథిగా వెళ్లి నవ వధూవరులను ఆశీర్వదించారు. కేసీఆర్ పుట్టినరోజు కావడంతో పరిణయ విందు వేదిక వద్దే అప్పటికప్పుడు వేడుకకు ఏర్పాట్లు చేశారు. అతిథుల శుభాకాంక్షల మధ్య కేసీఆర్ దంపతులు ఒకరికొకరు ఉంగరాలు, పూలదండలు మార్చుకున్నారు.

## కొత్త సిఇసిగా జ్ఞానేష్ కుమార్

>> అధికారిగాపేరుంది. ప్రస్తుత ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ పదవినుంచి దిగిపోవడంతో ఆయన స్థానాన్ని భర్తీచేయాల్సి ఉంది. జ్ఞానేష్‌కుమార్ సిఇసి అయితే ఆయన స్థానంలోమరొక కమిషనర్‌ను కూడా కేంద్రం భర్తీచేయాలి. ఆస్థానంలోనే ఇపుడు వివేక్‌జోషిని యామకంచేసింది. వచ్చే ఏడాదిజరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఆ తర్వాత ఎన్నికలకు వస్తున్న బెంగాల్, అస్సాం, తమిళనాడు ఎన్నికలు కూడా జ్ఞానేష్‌కుమార్ నేతృత్వంలోనే జరుగుతాయి. 1988 బ్యాచ్ ఐఎఎస్ కేరళ కేడర్ అధికారి అయిన జ్ఞానేష్‌కుమార్ ప్రస్తుతం ఉన్నఇద్దరుకమిషనర్లలో ఆయనే సీనియర్‌గా ఉన్నారు. సోమవారం ఉదయమే రాజీవ్‌కుమార్ పదవినుంచి దిగిపోయారు. ఆయనకు వీడ్కోలు సభకూడా ఘనంగా నిర్వహించారు. సంఘంలో మరో కమిషనర్ ఉత్తరాఖండ్‌కేడర్‌కు చెందిన సుఖ్‌బీర్‌సింగ్ సంధు కొనసాగుతున్నారు. లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ ఈ ఎంపిక కమిటీలో సభ్యుడు. హడావిడిగా సిఇసిని ప్రకటించాల్సిన అవసరం లేదని అభ్యంతరం చెప్పారు. సుప్రీంకోర్టులో ఈ వారంలోనే సిఇసి ఎంపికకు సంబంధించిన పిటిషన్ల విచారణచేస్తోందని ఈ తరుణంలో హడావిడి దేనికని ప్రశ్నించారు. మరోపక్క విమర్శకులు కూడా ఎన్నికలప్రక్రియ మొత్తం తన అధీనంలోకి తీసుకుంటున్నదని ఆరోపించారు. 61 ఏళ్ల జ్ఞానేష్‌కుమార్ కేంద్రహోంశాఖలోకూడా పనిచేసారు. 370వ అధికరణం రద్దులోను, జమ్ముకాశ్మీర్‌రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజనచేసే చట్టాలరూపకల్పనలో కీలకంగాపనిచేసారు. కాశ్మీర్ డివిజన్‌కు హోంశాఖలో జాయింట్ సెక్రటరీగాపనిచేసారు. ఆ తర్వాత హోంశాఖలోనే అదనపు కార్యదర్శిగా పదోన్నతిపొందారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరానికి సంబంధించినఅన్ని పత్రాలను రూపొందించడంలో కీలకంగా పనిచేసారు. హోంమంత్రి అమిత్‌షాకు అత్యంత సన్నిహితుడని, గత ఏడాది జనవరిలోనే సహకార శాఖ కార్యదర్శిగా పదవీవిరమణ చేసారు. ఈశాఖను కూడా హోంమంత్రి అమిత్‌షాయే పర్యవేక్షిస్తున్నారు.

## రాజధానుల్లో తిరుమలేశుని ఆలయం

>> పాత్ర పోషించారన్నారు. సనాత ధర్మాన్ని పరిరక్షణకు భారత ప్రధాని మోదీ ముందంజలో ఉన్నారన్నారు. హిందువులు ఒక్కటిగా ఉంటేనే భద్రత ఉంటుందన్నారు. సమాజంలో ధర్మం క్షీణించినప్పుడు భగవంతుడు ఆవిర్భవిస్తాడని తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ బృందానికి అభినందనలు తెలుపుతూ శ్రీవారి పాదాలు చెంతను ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దక్షిణ భారతదేశంలో అద్భుతమైన పురాతన ఆలయాలు ఉన్నాయని, అప్పటి శిల్పకల, ఆధ్యాత్మికత ఎంతో గొప్పదని తెలిపారు. దేశ సంస్కృతి సంప్రదాయాలు చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయని తెలిపారు. ప్రయాగ్ వంటి పవిత్రపుణ్య నదులు ఉన్నాయన్నారు. ప్రాచీన కాలంలో నుంచి ఇప్పటివరకు కొనసాగుతున్న భారతీయ జీవన విధానమే సనాతన ధర్మం అన్నారు. దక్షిణాదిలో చోళులు, పల్లవులు, శ్రీకృష్ణదేవరాయులు నిర్మించిన దేవాలయాలు ఎంతో అద్భుతమైన ఆలయాలని కొనియాడారు.

## వీర రాఘవ రెడ్డికి మూడు రోజుల పోలీసు కస్టడీ

### చిలుకూరు బాలాజి ఆలయ పూజారిపై దాడి కేసు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చిలుకూరు బాలాజి దేవాలయ ం పూజారి రంగరాజన్‌పై జరిగిన దాడి కేసులో ప్రధాన నిందితుడుగా వున్న వీర రాఘవ రెడ్డికి రాజేంద్రనగర్ మూడు రోజుల పోలీసు కస్టడీ ఇస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. రెండు వారాల క్రితం రంగరాజన్‌పై దాడి జరగడం తెలిసిందే.



రామరాజ్యం అనే సంస్థను ఏర్పాటు చేసిన తూర్పు గోదావరి జిల్లా అనపర్తికి చెందిన వీర రాఘవ రెడ్డి తన బృందంతో కలిసి ఈ దాడికి పా ల్పడడం విదితమే. కాగా ఈ దాడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపగా దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు దాడికి పాల్పడ్డ వీర రాఘవ రెడ్డి బృందాన్ని అరె స్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ కేసులో మరింత సమాచారం కోసం వీర రాఘవ రెడ్డిని వారం రోజుల పాటు కస్టడీకి ఇ వ్వాలని పోలీసులు రాజేంద్రనగ ర్ కోర్టును కోరగా దీనిని విచారించిన కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. మంగళవారం నాడు వీర రాఘవ రెడ్డిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించ నున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 18-02-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి పూర్తి
చిత్త ఉ.7.34
వర్జ్యం : మ.1.53-3.42
దు.ఉ.9.01-9.47 2) రా.10.56-11.42
శుభసమయం : ఉ.6.00-9.00
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** సన్నిహితుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. సోదరుల కలయిక.

**మిథునం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వస్తు, వస్త్రా కొనుగోలు.

**సింహం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యలు.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. స్వల్పధనలాభం.

**తుల :** ముఖ్యమైన పనులు కొన్ని పూర్తి చేస్తారు.సన్నిహితుల నుండి కీలక సమాచారం.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పొందుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. మానసిక ప్రశాంతత.

**మకరం:** మిత్రుల నుండి కొత్త విషయాలు తెలుసుకొంటారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు.

**మీనం :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమక్షంలో సిఇజిఐఎస్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** తెలంగాణలో డేటా ఆధారిత పాలనను బలోపేతం చేయడం, ప్రజా పాలన వ్యయాల పనితీరును మెరుగుపరచడంలో భాగంగా 2019-2024 మధ్య జరిగిన సహకారాన్ని కొనసాగిస్తూ సోమవారం రాష్ట్ర సచివాయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు, సిఈజిఐఎస్ ఫౌండేషన్‌తో రాబోయే ఐదు సంవత్సరాలకు గాను అవగాహన ఒప్పందాన్ని (ఎంఒయు) పునరుద్ధరించారు. ఈ సమావేశం సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కార్తీక్ మురళీధరన్, ప్రాజెక్టు డైరెక్టర్ హరినారాయన్, ప్లానింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్ లు అవగాహన ఒప్పందం (ఎంఒయూ) పై సంతకాలు చేశారు.సీజీఐఎస్ ప్రాథమికంగా రాష్ట్ర ఆదాయం పెంచడంలో విశ్లేషణాత్మక మద్దతు అందిస్తుంది. అంతేకాకుండా, సీజీఐఎస్ విద్యుత్ వినియోగ సమర్థతను విశ్లేషించడంలో కూడా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వనుంది, దీనిలో భాగంగా సరఫరా వ్యయాన్ని తగ్గించడం, పవర్ పర్చేస్ అగ్రిమెంట్ల సమర్థతను పెంచడం,చివరి వినియోగదారుల కోసం సమర్థవంతమైన విద్యుత్ వినియోగం అందించదానికి తోడ్పడనుంది. 2019 నుండి, సీఐజీఐఎస్ ఫౌండేషన్ తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్, ఆర్థిక విభాగాలతో పాటు విద్య, మహిళాభివృద్ధి శిశుసంక్షేమం, వ్యవసాయం తదితర విభాగాలతో కలిసి, పాలన పరిష్కారాలను రూపొందించి, సమర్థవంతమైన పాలనను బలోపేతం చేయడంలో సహకరించింది. సిజిఐఎస్ ఫౌండేషన్ ప్రస్తుతం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, అస్సాం ప్రభుత్వాలతో కొన్ని భారత ప్రభుత్వ సంస్థలతో సహకరించి పెద్దఎత్తున పాలన సంస్కరణలను తీసుకురావడంలో సహాయపడుతోంది. ఈ క్రమంలో రాబోయే ఐదు సంవత్సరాలు సంయుక్తంగా పనిచేయాలని ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారులు సీజిఐఎస్ బృందం సభ్యుల మధ్యన అవగాహన ఒప్పందం కుదిరింది.

## కమ్యూనిటీ భవనాలకు భూ కేటాయింపులు చేయడంపై సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. హైదరాబాద్ నగరంలో కమ్యూనిటీ భవనాలకు భూకేటాయింపులు జరపడంపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ భూముల్లో నిర్మాణాలు చేపట్టకూడదని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నగరంలో బలిజ,కాపు,వెలమ,కమ్మ సంఘాలకు భూ కేటాయింపులు జరపడం పట్ల హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కుల సంఘాలకు కట్టబెట్టడం సరికాదని, వెంటనే ఈ జీవోను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిటీషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన హైకోర్టు ఆయా భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సర్కార్‌కు నోటీసులు జారీ చేసింది. కాగా, ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వ న్యాయవాది కొంత సమయం కోరగా, తదుపరి విచారణను వచ్చే వారానికి హైకోర్టు వాయిదా వేసింది.



ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ త్రివేణి సంగమంలో సోమవారం పుణ్యస్నానాలు చేస్తున్న లక్షలాదిభక్తజనం

## నీటివాటాపై అప్రమత్తం

>> తీసుకోవాలని సూచించారు.రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.

## మళ్లీ కదిలిన 'ఫార్ములా'

>> అందుకు ఎసిబి అధికారులు సమ్మతించారు. ఫార్ములా ఈ కార్ రేసు తొమ్మిదవ అంచలో భాగంగా హెచ్ఎండిఎ నుంచి 55 కోట్ల రూపాయలను చట్ట వ్యతిరేకంగా, ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ఈఓ అందుకున్నట్లు ఎసిబి ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై సమాధానం ఇవ్వాలని ఎసిబి అధికారులు ఎఫ్ఈఓ సిఎఓకు పంపిన నోటీసులో కోరారు. ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణలో ఎఫ్ఈఓ సంస్థకు వున్న అనుభవం ఎంత...? ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని రే సులు నిర్వహించారు...? ఇందులో ఎన్ని విజయం సాధించాయి...? ఎన్నింటిని మధ్యలో వదిలేశారు...? అందుకు కారణాలు ఏమిటీ...? ఈ రేసుల నిర్వహణ వల్ల మీకు కలిగిన ప్రయోజనం ఏమిటీ...? నిర్వాహకులకు వచ్చిన లాభాలు, మేలు ఏమిటీ...? అనే అంశాలపై ఎసిబి అధికారులు ఎఫ్ఈఓ సిఈఓ ఆల్బర్టోను వరుసగా ప్ర శ్నించారు. ఎసిబి అధికారుల ప్రశ్నలకు ఆల్బర్టోతో పాటు ఆయన సలహాదారులు కొంత ఇబ్బంది పడినట్లు తెలిసింది. మొదటి దఫా విచారణ పూర్తవడంతో దీనిపై మ రో దఫాగా ఆల్బర్టోను విచారించేందుకు ఎసిబి సిద్ధమవుతుందని తెలిసింది. కాగా ఈ కేసులో ఎసిబి ఇప్పటికే మొదటి ముద్దాయిగా వున్న మాజీ మంత్రి కెటిఆర్, రెండ వ ముద్దాయిగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, మూడవ ముద్దాయిగా వున్న హెచ్ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డి, గ్రీన్ కో, ఎస్ నెక్స్ట్ జెన్ కంపెనీల ప్రతినిధుల నుంచి వాంగ్మూలం తీసుకోవడం తెలిసిందే. ఈ కేసులో నిధులు అందుకున్న ఎఫ్ఈఓ కంపెనీకి సిఎఓగా వున్న ఆల్బర్టో వాంగ్మూలం తాజా గా నమోదవడంతో దీనిపై ఎసిబి అధికారులు తదుపరి వ్యూహం ఏమిటనేది ఒకటి రెండు రోజుల్లో వెల్లడయ్యే వీలుంది.

## జనాభా 170 కోట్లు

>> నాటికి భారత్‌ప్రపంచంలోనే అగ్రశ్రేణిదేశంగా నిలుస్తుందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. 2060 తొలినాళ్లలో గరిష్టస్థాయికి వెళ్లినతర్వాత క్రమేపీ తగ్గుతుందని కూడా అంచనావేసింది. చివరకు 1.7 బిలియన్ జనాభాకు పరిమితం అవుతుందని ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల జనాభావిభాగం తెలిపింది. 2024లోభారత జనాభా 145కోట్లుగా ఉంది. 2054నాటికి 169 కోట్లకు చేరుతుంది. ఆ తర్వాత భారత్ జనాభా 2100 సంవత్సరం చివరికి 150 కోట్లకు నమోదవుతుందని అప్పటికి కూడా ప్రపంచంలోనే అత్యధికజనాభా ఉన్న దేశంగా నిలుస్తుందని సమితి అంచనావేసింది. సమితి ప్రతినిధి యుఎన్‌డెసా అధికారి క్లేర్ మెనోజ్జి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా ఉందని ఈశతాబ్దం కాలంలోనే 1.69 బిలియన్‌లకు చేరుతుందన్నారు. 2060 నాటికి భారత జనాభా 170 కోట్లకు పెరుగుతుందని ఆమె అంచనావేసారు. అదేసమయంలో ప్రస్తుతం చైనా జనాభా 141 కోట్లవరకూ ఉంది. 2054 నాటికి 121 కోట్లకు చేరుతుందని, తర్వాత 2100 సంవత్సరం నాటికి మరింతగా తగ్గుతుందని వెల్లడించింది. ఇక చైనాలో జననాల రేటు కూడా తగ్గుతున్నట్లు గుర్తించింది. ప్రస్తుత జనాభాలో సగటున 2.1మందికి చైనామహిళలు జన్మనిస్తున్నారని, సంతానోత్పత్తిరేటు 2శాతానికిపెరగాల్సి ఉంటుందని వెల్లడించారు.

## జిల్లాల్లో 'కార్డు'లు జారీ

>> ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు. సిఎం వద్ద జరిగిన సమీక్షలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 20న ఢిల్లీ సిఎం ప్రమాణం

### రేపు జరగనున్న బిజెపిఎల్పీ సమావేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఢిల్లీ కాబోయే ముఖ్యమంత్రి ఎవరన్నది 20వ తేదీ తేలిపోతుందని బిజెపినేతలు జోరుగా చర్చించుకుంటున్నారు. వాస్తవానికి సోమవారం ఢిల్లీలో ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలతోశాసనసభా పక్ష సమావేశం జరగాల్సి ఉంది. అయితే ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట, మృతులు, గాయాపాలయిన బాధితుల సంఘటన జరగడంతోసమావేశాన్ని 19వ తేదీకి వాయిదావేసింది. ఇదేరోజు సీఎం ఎంపికతోపాటు కేబినెట్‌కూర్పుపైనా ప్రకటనలుచేస్తారని చెపుతున్నారు. ఈలోపు మంగళవారం మరోసారి సీఎం అభ్యర్థి అంశంపైహైకమాండ్ కసరత్తులుచేస్తుంది. 19వ తేదీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన బిజెఎల్పీ సమావేశంజ రుగుతుంది. ఆ భేటీలోనే సీఎం అభ్యర్థి పేరుప్రకటిస్తారని చెపుతున్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు సరాసరి లెఫ్టినెంట్ గవర్నర్ దగ్గకు వెళతారు. బిజెపి ఎల్పీనేత, కేబినెట్‌పేర్లు ఉన్న వివరాలు అందచేసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని అభ్యర్థిస్తారు. సీఎం అభ్యర్థి ఎంపికపై బిజెపి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. అంతర్గతంగా పార్టీ చర్చలుజరిపింది. ఈలోపు ప్రధానిమోడీ విదేశీ పర్యటనకువెళ్లడంతో ఎంపిక ఆలస్యం కావడం, ఢిల్లీ రైల్వేస్టేషన్ విషాదంతో మరోసారి వాయిదాపడింది.19వ తేదీ సిఎల్పీసమావేశానికి ఎమ్మెల్యేలతోపాటు పార్టీ జాతీయ కార్యదర్శులు కూడా హాజరవుతారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో తరహాలోనే ఢిల్లీకి ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనను అధిష్టానం సీరియస్‌గాపరిశీలిస్తోంది. 20వ తేదీ రామ్‌లీలా మైదానంలోప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించాని భావిస్తోంది. ఎన్డీయే పాలితరాష్ట్రాలకు ఇప్పటికే ఆహ్వానాలువెళ్లాయి. గురువార సాయంత్రం 4.30 గంటలకు సీఎం ప్రమాణస్వీకారం ముహూర్తం ఖరారుచేసారు. మోడీ అమిత్‌షాజెపినడ్డా సహాబిజెపి అగ్రనేతల సమక్షంలో మంత్రివర్గంప్రమాణస్వీకారంచేస్తుంది.

## రూ.2583 కోట్లతో తెలంగాణ నూతన హైకోర్టు కొత్త భవనం నమూనా విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి17:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.2,583 కోట్ల వ్యయంతో తెలంగాణ రాష్ట్ర నూతన హైకోర్టు భవన సముదాయం నిర్మాణం కానుంది. 36.52 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం చేపట్టనున్నారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ నమూనాలో ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయనున్నారు. 8.4 లక్షల చదరపు అడుగుల్లో 6 అంతస్తుల్లో ప్రధాన కోర్టు భవనం నిర్మాణం చేసేందుకు సర్కార్ అడుగులు వేస్తోంది. ఒకేసారి 2,800 కార్లు నిలిపేలా పార్కింగ్ సదుపాయం చేయనున్నారని సమాచారం. ఇక రూ.2,583 కోట్ల వ్యయంతో తెలంగాణ రాష్ట్ర నూతన హైకోర్టు భవన సముదాయం నిర్మాణం కానున్న నమూనాను విడుదల చేశారు. ఈ తెలంగాణ రాష్ట్ర నూతన హైకోర్టు భవన సముదాయం నిర్మాణం నమూనా వైరల్‌గా మారింది.



సోమవారం జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్ర మాజీ సహాయమంత్రి అరుణ్‌సుభాష్ చంద్రయాదవ్

## కులగణనకు కేంద్ర మాజీమంత్రి అభినందన

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 17:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో కేంద్ర మాజీ సహాయమంత్రి అరుణ్‌సుభాష్ చంద్రయాదవ్ భేటీ అయ్యారు. సమగ్ర కుల సర్వే నిర్వహించి, ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డిని అభినందించడానికి సోమవారం జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కులగణన చారిత్రాత్మక నిర్ణయమని అఖిల భారత ఓబీసీల సంఘం, మధ్యప్రదేశ్ ఓబీసీ సంఘం, మధ్యప్రదేశ్ యాదవ సమాజం తరఫున సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా సిఎం రేవంత్‌రెడ్డి ఓబీసీ సాధికారతలో దేశం మొత్తానికి రోల్‌మోడల్‌గా నిలిచినందుకు అనేకమంది ప్రముఖ ఓబీసీ నాయకులు, సామాజిక కార్యకర్తలు అభినందిస్తున్నారని కొనియాడారు.

## రంజాన్‌కు ఉద్యోగులకు పనివేళల్లో వెసులుబాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం పని వేళ్లలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ముస్లిం ఉద్యోగులు తమ పని వేళల కంటే గంట ముందే ఇళ్లకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. తమ మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 2 నుంచి మార్చి 31 వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ ఇళ్లకు వెళ్లేలా అనుమతి కల్పించారు. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న ముస్లిం ఉద్యోగులు, టీచర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు అందరికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సీఎస్ పేర్కొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపండి

### అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 17:** ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇసుక రీచ్‌లను తనిఖీలు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను సీఎం మరోసారి ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణపై విజిలెన్స్ దాడులు చేయాలని స్పష్టం చేశారు. ఇసుక అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఇసుక అక్రమ రవాణపై ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు ఇచ్చారు.

సోమవారం కూడా మరోసారి సమీక్షించారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఇసుక అక్రమ రవాణకు అడ్డుకట్ట వేసే బాధ్యత జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలకు హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రాకు అప్పగించారు. ఇసుక రీచ్‌ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణ జోరుగా సాగుతున్నాయన్న ప్రచారంతో తాజాగా ముఖ్యమంత్రి సోమవారం మరోసారి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈనెల 10న గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన సీఎం అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు.

వాగు కనిపిస్తే చాలు.. తవ్వేస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడాలేకుండా.. యదేచ్ఛగా.. ఇసుక దందాకు తెగపడుతున్నారు. ఈ జిల్లా, ఆ..జిల్లా అన్న తేడా లేకుండా.. ఇసుక దొంగలు ఇసుక రీచ్‌లను మింగేస్తున్నారు. దీంతో.. సర్కార్ ఖజానాకు గండి కొడుతున్నారు. తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి.

వీటిలో ఇసుక తవ్వాలంటే... టిజీఎండీసీ అనుమతులు అవసరం. ఇసుక కొనుగోళ్ల ప్రక్రియ అంతా టిజీఎండీసీ అద్వర్యంలో అది కూడా ఆన్ లైన్ లో జరగాలి. అయితే... టిజిఎండీసీ వెబ్ సైట్‌లో ఓపెన్ కాకుండానే.. చాలా చోట్ల ఇసుక తరలిపోతుంది.

ఉమ్మడి కరీంనగర్ లోని తాడిచర్ల బ్లాక్ 1, తాడిచెర్ల బ్లాక్ 2, ఖమ్మపల్లి, ఉటూరు. సూర్యపేట్ జిల్లా వంగమర్తి, ములుగు ఇలా.. ప్రతి ఇసుక రీచ్‌ల నుంచి..ప్రతి రోజు వందల కొద్ది లారీలు..ఇసుకను తరలిస్తున్నారు. దోంగ బిల్లు, ఓవర్ లోడ్‌లతో... దోచేస్తున్నారు. ఇలా కోట్ల రూపాయల విలువపై ఇసుకను.. ఇసుక దొంగలు దోచుకుంటున్నారు. దీంతో.. ప్రభుత్వ ఖజానాకు రావల్సి ని ఆదాయానికి గండి కొడుతుండటంతో.. రేవంత్ సర్కార్ సీరియస్‌గా తీసుకుంది.

## వాణిజ్యం, ఇంధన భద్రతపైనే ఇరు దేశాధినేతల భేటీ

### భారత్‌కు వచ్చిన ఖతార్ రాజు షేక్ తమిమ్‌బిన్ హామద్ అల్‌థాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఖతార్ ప్రీమియర్ షేక్ తమిమ్ బిన్ హామద్ అల్ థాని ఈనెల రెండురోజుల భారత పర్యటనకు వచ్చారు. భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌తో హోటల్ లీలాప్యాలెస్‌లో చర్చలు జరుపుతారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయనకు సాదర స్వాగతం లభిస్తుంది. ఆతర్వాత హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్రమోడీతోచర్చలుజురుపుతారు. ఇరుదేశాల మద్య ఒప్పందాలపై సంతకాలుజరుగుతాయి. అనంతరం రాష్ట్రపతి ద్రౌపదిముర్మును మర్యాదపూర్వకంగా కలుస్తారు. మంగళవారం రాత్రి మళ్లీ ఖతార్‌కు తిరిగి వెళ్లిపోతారని విదేశాంగశాఖప్రకటించింది. ఖతార్ అమీర్ తన పర్యటనలో మొత్తం వాణిజ్యం, ఇంధన సహకారం వంటివి కీలకంగా ఉన్నాయి. రెంగుదేశాలమద్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచుకునే దిశగా ఈ చర్చలుంటాయి.

షేక్ తమిమ్ తనతోపాటు ఒక ప్రత్యేకప్రతినిధి బృందాన్ని కూడా తీసుకువచ్చారు. ప్రధానిమోడీతో మంగళవారం సుదీర్ఘభేటి అవుతుంది. దశాబ్దకాలం తర్వాత మొదటిసారి ఖతార్‌ప్రీమియర్ భారత్‌కు వచ్చారు. ప్రధానిమోడీ గత ఏడాది ఫిబ్రవరిలో దోహా పర్యటన తర్వాత ఖతార్‌రాజు మోడీ ఆహ్వానంతో భారత్‌లోపర్యటిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## మళ్లీ భూకంపం వచ్చే ప్రమాదం!

### ఢిల్లీ పరిసర ప్రాంత ప్రజలకు ప్రధాని మోడీ జాగ్రత్తలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దేశరాజధాని ఢిల్లీపరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటు చేసుకోవడంతో ప్రజలు భయాందోళనలకు లోనయ్యారు. ప్రధానిమోడీ వెంటనే స్పందించి ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు. మళ్లీ ప్రకంపనలు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదయింది. దౌలాకాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజి సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటివరకూ ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికా రులు తెలిపారు. ప్రధాని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఢిల్లీపరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ప్రజలంతా ఎంతో జాగ్రత్తగా ఉండాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు వస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలంటూ మోడీ పోస్టు పెట్టారు.

## రాష్ట్రంలో మరో 3 పురుగుమందుల టెస్టింగ్ సెంటర్లు: మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణలోని 3 ప్రాంతాల్లో కొత్తగా పురుగుమందుల పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రానున్న కాలంలో రైతులకు నాణ్యమైన పురుగుమందులు అందేలా చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. హైదరాబాద్‌లో



ఆగ్రో కెమికల్స్ అసోసియేషన్, న్యూఢిల్లీ ప్రతినిధులు సోమవారం మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందుకు గాను రాష్ట్రంలో ఎక్కువ నమూనాలను పరీక్షించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో కలుపు, పురుగు, తెగుళు మందుల విక్రయాల గురించి, నకిలీ మందుల సరఫరా నియంత్రణకు చర్యలను చేపట్టారన్నారు. రాష్ట్రంలో విక్రేతలకు లైసెన్స్‌ల విధానాన్ని ఆన్ లైన్ చేశామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతము 2 చోట్ల ఉన్న పురుగు మందుల పరీక్షా కేంద్రాల సామర్థ్యాన్ని సంవత్సరానికి 4000గా ఉందని వివరించారు.

ప్రతీ డీలరు నుండి నెలలో జరిపిన అన్ని పురుగు మందుల విక్రయ వివరాలు, కంపెనీల నుండి డీలర్లకు అందిన స్టాక్ వివరాలు తెలిపే విధంగా ఒక వెబ్ సైట్ రూపొందించాలని సూచించారు. అంతేగాక పురుగుమందుల విచ్చలవిడి వినియోగాన్ని నియంత్రించే విధంగా వ్యవసాయశాఖతో కలిసి ఆగ్రో కెమికల్స్ అసోషియేషన్ ప్రతినిధులను సంయుక్తంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా నకిలీ పురుగుమందుల విక్రేతలపై పిడియాక్ట్ విధించి కఠిన శిక్షలు పడేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్, డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O. A. No. 10 of 2024**

BETWEEN
M/s. HDFC Bank Limited ...Applicant
And
Mr. Surivi Ravi & Another ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
(D1)Mr. Surivi Ravi, S/o. Surivi Narasimha R/o. H. No. 7-3-234, P. No. 10, Sairam Nagar Colony, Hastinapuram, Hyderabad, Telangana-500079

Please take the summons in the above **O.A. No. 10 of 2024** filed by the Applicant for recovery of money of **Rs. 43,77,644.70 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha Telugu Daily"**, Asifabad District Edition Newspaper and posted the matter to **24-03-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **24.03.2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **02nd day of February 2025.**
(By order of the Tribunal)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 77 of 2024**

Between
HDFC Bank Ltd ... Applicant
and
Mr. Sawale Sanjeev Kumar ... Defendant/s

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Sawale Sanjeev Kumar,** S/o. Sawale Mohan Rao, P.No., 183 P, NJR KLR Nagar, Medchal, Hyderabad-500011, Mobile No. 6304064837.
2. **Priyanka S,** P. No. 183 P, NJR KLR Nagar, Medchal, Hyderabad - 500011, Mobile No. 6304064837.
3. **Dnyaneshwar,** Plot No. 4, Bhadurapally, Qutubullapur, Hyderabad - 500043, Mobile No. 9966778486. ... Defendant/s

Please take the summons in the above **O.A. No. 77/2024** filed by the Applicant for Recovery of money of **Rs. 30,55,842.17/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **18-03-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18-03-2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this Day **11th day of February, 2025.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**


## సింగరేణి ఉన్నతికి కృషి చేసేవారికే కంపెనీలో చోటు



### ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి

### లక్ష్యాల సాధనలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి

### ఏరియా జిఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో సిఎండి ఎన్.బలరామ్ స్పష్టీకరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు.

సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్‌లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పొరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు.

ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పొరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించు కోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.

ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్ద న్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈఅండ్‌ఎం), ఎల్వీ సూర్య నారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం (మార్కెటింగ్) శ్రీ డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## పక్కదారిన సంక్షేమ గురుకుల అడ్మిషన్లు

### ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు ట్యుటోరియల్స్, గుర్తింపులేని పేరెంట్ సంఘాలు బోగస్ సర్టిఫికెట్లను సృష్టించి గురుకుల అడ్మిషన్లను పక్కదారి పట్టిస్తున్నాయని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. ఈ ఏడాది అడ్మిషన్లు తగ్గాయని వస్తున్న విమర్శలపై సోమవారం ఆమె స్పందిస్తూ గురుకులాల్లో ప్రవేశాలకు కుల, ఆదాయ, బోనఫైడ్ సర్టిఫికెట్లు ప్రాథమిక ప్రామాణికమని స్పష్టం చేశారు. కొన్ని ట్యుటోరియల్స్, గుర్తింపు లేని పేరెంట్ సంఘాలు బోగస్ సర్టిఫికెట్లు సృష్టిస్తున్నాయన్నారు.

ఈ విధంగా గురుకులాల్లో సీటు ఇప్పిస్తామని 20 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు అక్రమాలకు పాల్పడ్డాయని పేర్కొన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకోవడంతో బోగస్ సర్టిఫికెట్లను జారీ చేస్తున్న పలు ట్యుటోరియల్స్ మూతబడ్డాయని వివరించారు.

అలాంటి వారే ఇప్పుడు దరఖాస్తులపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కానీ అది అవాస్తమని, ఈఏడాది దరఖాస్తులు పెరిగాయని వర్షిణి వెల్లడించారు.

## ముస్లిం పార్టీగా కాంగ్రెస్‌పై ముద్రవేయడం తగదు

### అద్వానీ ఇద్దరు అల్లుళ్లు, మురళీమనోహర్‌జోషి అల్లుడు ముస్లింలే

### తెలంగాణలో కులగణన దేశ రాజకీయాల్లో గేమ్‌చేంజర్

### జాతీయ కాంగ్రెస్ ఒబిసి డిపార్టుమెంట్ చైర్మన్ అజయ్‌సింగ్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ను ముస్లిం పార్టీగా ముద్రవేయడం తగదు, అన్ని కులాలు, మతాలను గౌరవించేది కాంగ్రెస్ పార్టీ అని జాతీయ కాంగ్రెస్ ఒబిసి డిపార్టుమెంట్ చైర్మన్ అజయ్‌సింగ్‌యాదవ్ అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో ఒబిసి రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు. అద్వానీ ఇద్దరు కూతుళ్లు ముస్లింలను పెళ్లి చేసు కొన్నారని, మురళిమనోహర్‌జోషి కూతురు కూడా ముస్లింను పెళ్లి చేసుకున్నారని, అద్వానీకి ఇద్దరు అల్లుళ్లు, మురళిమనోహర్‌జోషికి అల్లుడు ముస్లిం లేనని గుర్తు చేశారు. 50శాతం రిజర్వేషన్ సీలింగ్ నిబంధనను ఇడబ్ల్యుఎస్ 10 శాతంతో అతిక్రమిం చిందని అన్నారు. 40 శాతం సంపద ఒక్కరి వద్ద ఉందని ఆవేదన చెందారు.

క్రీమిలేయర్ నిబంధన ఎనిమిది లక్షల నుంచి 12 లక్షలకు పెంచాలని సూచించారు. 90 శాతం హైకోర్టు న్యాయవాదలు ఉన్నత కులాల వారే ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. ఏ రంగం లోనూ బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ఉన్నతస్థాయిలో లేరని ఆవేదన చెందారు. కుల గణన సమాజానికి సిటిస్కాన్ వంటిది అని ఆయన పేర్కొన్నారు. కులగణన చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కులగణన దేశానికి దిశను నిర్దేశించబోతున్నది. దేశానికి తెలంగాణ కులగణన గేమ్‌చేంజర్ అని అన్నారు.

75వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం కానీ ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నమ్మదు.. జాతీయజెండాను అవమానించారు. న్యాయ వ్యవ స్థల మీద దాడులు చేశారు. ఇడిని జార్ఖండ్ సిఎంపై ప్రయోగించి జైలుకు పంపారు. ఇడి, సిబిఐ ఐటిలను కేంద్రం ప్రతిపక్షాలపై ప్రయో గిస్తున్నదని ఆరోపించారు.

మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో పార్లమెంట్ ఎన్నికకు అసెంబ్లీ ఎన్నికలకు మధ్య ఓట్లు పెరిగాయని అన్నారు. బ్యాన్ ఇవిఎం.. బ్యాలట్ విధానం ముద్దు అనే నినాదంతో వెళ్లాలని ఆయన కోరారు. తెలంగాణలో ప్రభుత్వం కుల సర్వేలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య వివరాలు సేకరించిందని ఆయన అన్నారు.


वस्त्र मंत्रालय MINISTRY OF TEXTILES
राष्ट्रीय परीक्षा एजेंसी National Testing Agency Excellence in Assessment
राष्ट्रीय फैशन प्रौद्योगिकी संस्थान
निफ्ट अधिनियम 2006 द्वारा शासित एक सांविधिक संस्थान
NATIONAL INSTITUTE OF FASHION TECHNOLOGY
A Statutory Institute Governed by the NIFT Act 2006

**NIFT ప్రవేశాలు 2025**

డాక్టరల్ ప్రోగ్రామ్‌లు
అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్
B.DES. హస్త వృత్తి కళల కేటగిరీ క్రింద

రిజిస్ట్రేషన్ కొరకు చివరి తేది
**28వ ఫిబ్రవరి, 2025**

ఆన్‌లైన్ దరఖాస్తు పెట్టుకోండి
https://nift.ac.in
https://exams.nta.ac.in/NIFT/




CBC 21354/12/0006/2425



**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్**
రాజేంద్రనగర్, హైదరాబాద్-500030, తెలంగాణ, ఇండియా
టెలిఫోన్: 91 40-24015374, టెలి-ఫ్యాక్స్: 91 40-24015346
ఇ-మెయిల్: niphm@nic.in, http://niphm.gov.in
रा व स्वा प्र सं NIPHM

**ప్రకటన నం. 01/2025**

NIPHM, ఒక (1) **మెషీన్ మైండర్** యొక్క గ్రూప్ C పోస్ట్ కొరకు ప్రత్యక్ష / డిప్యుటేషన్ ప్రాతిపదిక క్రింద, 7వ CPC యొక్క పే లెవెల్ 4లో రిజర్వ్‌డు కాని కేటగిరీలో దరఖాస్తు కోరుతోంది. ఉద్యోగం యొక్క అర్హతా వివరాలు ఈ క్రింది విధంగా:-

**ఆవశ్యకమైన విద్యార్హతలు మరియు అనుభవం:**

3 సం॥ల పాలిటెక్నిక్ డిప్లొమా లేదా హైయర్ (గుర్తింపు పొందిన సంస్థ నుండి) మరియు కనీసం ఒక సర్టిఫికేషన్‌లు (CCNP/CCIE/CCNA)తో మరియు ఆడియో విజువల్ సెట్ అప్, వీడియో కాన్ఫరెన్స్ సెట్ అప్, నెట్‌వర్క్ మరియు సిస్టమ్ ట్రబుల్ షూటింగ్ మరియు పెర్ఫార్మెన్స్ ఆప్టిమైజేషన్ వంటి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్ ట్రబుల్ షూటింగ్ మరియు నిర్వహణలో కనీసం 5 సంవత్సరాల అనుభవంతోసహా.

లేదా

బాచిలర్స్ ఇన్ ఇంజనీరింగ్ / MCA లేదా హైయర్ (గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి) మరియు కనీసం ఒక సర్టిఫికేషన్‌లు (CCNP/CCIE/CCNA) ఆడియో విజువల్ సెట్ అప్, వీడియో కన్ఫరెన్స్ సెట్ అప్ నెట్‌వర్క్ మరియు సిస్టమ్ ట్రబుల్ షూటింగ్ మరియు పెర్మాఫార్మెన్స్ ఆప్టిమైజేషన్ వంటి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్ నిర్వహణ మరియు ట్రబుల్ షూటింగ్‌లో కనీసం 2 సంవత్సరాల అనుభవంతోసహా.

నిర్దేశిత నమూనాలో దరఖాస్తులు, సీల్డ్ కవర్‌పై "................ ఉద్యోగానికి దరఖాస్తు" అని వ్రాసి, హార్డ్ కాపీలో రిజిస్ట్రార్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500030 తెలంగాణకు అందేటట్టుగా పంపవలెను.

**దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ వార్తాపత్రికలో ప్రకటన ప్రచురణ యొక్క తేదీ నుండి 21 రోజులు.** సవివరమైన విద్యార్హతలు, అనుభవం, వయస్సు మరియు ఇతర యోగ్యతా ప్రమాణాలు, సిలబస్, ఉద్యోగాల విధులు వగైరా దరఖాస్తు నమూనాతోసహా వెబ్ **http://niphm.gov.in/Recruit.html** నుండి పొందవచ్చును.

సం/-
రిజిస్ట్రార్

CBC 01379/11/0004/2425

వార్త

> శారీరకంగా కాని, మానసికంగా కాని, నైతికంగా కాని, ఆధ్యాత్మికంగా కాని ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.
>
> -సోక్రటీస్

# అనుభవరాహిత్యమే!

మరో తొక్కిసలాట దుర్ఘటన మానవ హృదయాలను కలవరపరుస్తోంది. తొక్కిసలాటల పరంపరలో కుంభమేళాకు లేదా కొన్ని పర్వదినాలకు లేదా దేవాలయ సందర్శనల సందర్భంగా జరిగిన విషాద ఉదంతాల్లో నలిగిపోయిన వారు, మృతి చెందిన వారు సైతం భక్తులే. పుణ్యమొస్తుందనో, పాప ప్రక్షాళన జరుగుతుందనో ఆశపడతారు. విన్నదే తడవుగా పుణ్యక్షేత్రాలకు పయనమౌతారు. మొన్నా మధ్య ముక్కోటి ఏకాదశి నాడు శ్రీవారిని ఉత్తరద్వార దర్శనం చేసుకోవాలన్న ప్రయత్నంలో గందరగోళానికి గురైన ఘటనలో తొక్కిసలాటకు గురై ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. పరిమితిని మించి కిక్కిరిసిన జనంతో ఉండే ప్రతిచోటా రద్దీ వలన కలిగే పర్యవసానాలు కూడా ఇలాగే ఉంటాయి. ఇందుకు తగినజాగ్రత్తలు తీసుకోవడమే తక్షణ కర్తవ్యం. సరైన ఏర్పాట్లు మార్గదర్శనం లేకపోవడం వల్లనే వీటిని మానవ తప్పిదమనే అనాలి. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించారు. వారిలో 14 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. దుర్ఘటన జరిగిన సమయాల్లో ఏం జరిగింది? ఎలా జరిగింది? అన్న అంశాలను క్రోడీకరించుకుంటే 'మానవ తప్పిదం' వల్లనేనని అర్థమవుతుంది. ప్రయాగ్‌రాజ్‌కు కుంభమేళా త్రివేణి సంగమ స్నానాల కోసం వెళ్లే భక్తులు అతి తక్కువ సమయంలో రెండు సార్లు తొక్కిసలాటకు గురయ్యారు. ఈసారి కుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసింది. 12వ ప్లాట్‌ఫారంమీదకు రైలు వస్తోందంటే వారంతాఅదే ప్లాట్‌ఫారం మీద బండి కోసం వేచిఉన్నారు. కాస్సేపట్లో బండి స్టేషన్‌లోకి వస్తుందనగా ఆ ఎక్స్‌ప్రెస్ రైలు 16వ ప్లాట్‌ఫారం మీదకు వస్తోందని రైలు స్టేషన్‌లో ఎనౌన్స్‌మెంట్ రాగానే ఈ ప్లాట్‌ఫారం మీద ఉన్నవారు మరో ప్లాట్‌ఫారం మీదకు తమ లగేజితో పరుగులు తీశారు. అక్కడే ఉన్న ఎస్కలేటర్‌ల మీదకు ఎక్కే సమయంలో తోపులాట జరిగింది. పరిమితికిమించి ఎక్కిన జనానికి అవిచాలక చాలా మంది భక్తులు కింద పడి పోయారు. మిగిలిన వారంతా వారి మీద పడిపోయారు. ఏ ట్రైన్ ఏ ప్లాట్‌ఫారం మీదకు వస్తుందో ముందే ప్రకటించి మళ్లీ 'తూచ్' అని మరో ప్లాట్‌ఫారం నంబరు ప్రకటిస్తే జరిగేదిదే. 'తొక్కిసలాట' జరిగిన ప్రతి ఉదంతమూ ఓ గుణపాఠంగా నేర్చుకోవలసిన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మృతులకు పరిహారాలు ప్రకటించి చేతులుదులు పుకోవడం సాధారణమైపోయింది. కుంభ మేళాస్నానాలకు వెళ్తుండగా చీకట్లో సాటి ప్రయాణికులను చూడకపోవడంతో జరిగిన తొక్కిసలాటలో కనీసం 8 మంది చనిపోయారన్న విషయం తెలిసిందే. అదోరకం అనుభవం, ఫలానా సంగం రేవులో స్నానం చేస్తేనే పుణ్యఫలం అని తప్పుడు అర్థం వచ్చే ప్రవచనాలను విన్న ఎంతో మంది భక్తులు అక్కడికే వెళ్లారు. అదే తొక్కిసలాటకు కారణమైంది. ఇప్పుడు న్యూఢిల్లీ స్టేషన్‌లో జరిగిన దుర్ఘటన లాంటిదే. ఇదే రైల్వే స్టేషన్‌లో 2004 నవంబరు 13న జరిగిన ప్రమాదంలో నలుగురు చనిపోయారు. కారణం కూడా ఒకటే. ఛాత్‌పూజ్ కోసం బీహార్ వెళ్లే రైలు కోసం ప్లాట్‌ఫారమ్ మీద ఎదురు చూస్తుండగా ఆ రైలు మరో ప్లాట్‌ఫారం మీదకు రానున్నట్లు తెలిసి ఒకేసారిగా ఎక్కువ మంది ప్రయాణీకులు ప్లాట్‌ఫారం మారే సమయంలో జీవర్ బ్రిడ్జిమీద తొక్కిసలాట జరిగి అసువులు బాసారు. తాజాగా న్యూఢిల్లీలో రైల్వేస్టేషన్ దుర్ఘటనలో సమయానికి ఆలస్యంగా నడుస్తున్న స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎక్కాల్సిన ప్రయాణికులు కూడా ప్లాట్‌ఫారమ్‌పై పడిగాపులు పడికూర్చున్నారు. రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటల ఘటనలో ఇదే మొదటిసారి కాదు. కానీ అధికారులు ప్రయాణికుల రద్దీ ఎక్కువైనప్పుడు తీసుకునే జాగ్రత్తల విషయంలో గత అనుభవాలను పరిగణనలోకి తీసుకోకపోవడమే. గతంలోనూ రైలు ప్రయాణికులెందరో తొక్కిసలాటల కారణంగా మృతిచెందిన వైనాలు ఎక్కువే. అంబులెన్సులు, అగ్ని మాపకదళాలు రంగంలోకి దిగినా ప్రయాణీకులను సజీవంగా రక్షించలేకపోయారు. 2017 సెప్టెంబరు 29న మహారాష్ట్ర ముంబయిలోని ఎల్ఫిన్‌స్టోన్ స్టేషన్‌లో జరిగిన ప్రమాదంలో 22 మంది మృతిచెందారు. ఫుట్‌ఓవర్ బ్రిడ్జిమిద తొక్కిసలాట జరిగింది. 2013 కుంభమేళా సందర్భంగా అలహాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 36మంది మృతిచెందారు. అది కూడా మౌని అమావాస్య రోజున స్నానాలుచేసి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. ఒకేసారి ఎక్కువమంది రైల్వే స్టేషన్ కు చేరుకోవడం ఆలస్యమైన రైళ్లు కూడా వివిధ ప్లాట్‌ఫారమ్‌ల మిద నిలిచిఉండడం లేదా ఆలస్యంగా రావడంవంటి సమస్యవలన ప్రయాణికుల రద్దీ ఎక్కువ కావడమే కారణమే. 2007 అక్టోబరు 3న మొగల్ సరాయ్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కి సలాటలో 14 మంది మహిళలు మృతి చెందారు. పై ఉదహరించిన 8 రైలు ప్రమాదాలూ ఒకే కోవకు చెందినవి. అన్నీ ఉత్తర ప్రదేశ్‌లోని రైల్వేస్టేషన్‌లలో పర్వదినాలకు వచ్చి వెళ్లే ప్రయాణికుల తొక్కిసలాటల్లో విషాదాలే. కాగా ఆయా తొక్కిసలాటలలో తెలుసుకున్న అనుభవాలేమీ రైల్వేశాఖ వంటబట్టించుకున్నట్లులేదు. మళ్లీమళ్లీ తొక్కిసలాట ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్య లేవీ కానరావడంలేదు. ఇకనైనా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, రైల్వే ఉన్నతాధికారుల మీద ఉంది. అంతిమంగా ఇలాంటి ప్రమాదాలకు బాధ్యత వహించాల్సింది రైల్వేశాఖయే!

> మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



మహాత్మాగాంధీ

> మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

# ప్రజావాక్కు



### ర్యాగింగ్‌ని పూర్తిగా అరికట్టాలి

2001వ సంవత్సరంలో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ని నిషేధించింది. కానీ ఈమధ్యనే కేరళ రాష్ట్రం కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్‌కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులపై సీనియర్ విద్యార్థులుర్యాగింగ్ చేశారు. హాస్టల్ గదుల్లో వివస్త్రలను చేసి, ప్రైవేటు భాగాలపై గాయాలు కలిగించడానికి డంబెల్స్ ఉపయోగించి తీవ్రమైన శారీరక వేధింపులకు గురిచేసి క్రూరంగా హింసించారు. ఈ విషయం విన్న ప్రజలందరూ ఒక్కసారిగా తుల్లిపడ్డారు. క్యాంపస్లలో ర్యాగింగ్‌కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యు.జి.సి ఉన్నత విద్యాసంస్థల్లో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి కొన్ని నిబంధనలను 2009వ సంవత్సరంలో తీసుకువచ్చింది. ర్యాగింగ్లకు పాల్పడే వ్యక్తులపై వెనువెంటనే చర్యలు తీసుకొని అలాగే ర్యాగింగ్లలను అరికట్టడంలో విఫలమైన విద్యాసంస్థలపై సాధ్యమయ్యే చర్యలను ఆయా రాష్ట్రప్రభుత్వాలుతీసుకొనే విధంగా, కేంద్రప్రభుత్వం దిశానిర్దేశంచేస్తేముందు ముందు ఇటువంటి ర్యాగింగ్‌లను పూర్తిగా అరికట్టవచ్చును.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి

ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు మానసిక వత్తిడికి లోనవుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 350(ఎ) ప్రకారం మాతృభాషలోనే విద్యాబోధన చేయాలి. ఓపెన్ బుక్ పరీక్షలు నిర్వహించాలి. పుస్తకాల బరువుతగ్గించాలి. ఫీజులను నియంత్రించాలి. శారీరక శిక్షలు నిషేధించాలి. విద్యార్థులకు ఆసక్తి ఉన్న అంశంలోనే విద్యాబోధన చేయాలి. ఆట పాటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

- పుట్టూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### సౌర పార్కులు ఏర్పాటు చేయాలి

పెరుగుతున్న ఉప ధృవాలు, సుడిగుండాలు వాతావరణ మార్పులు జనజీవనంపైన చాలా ప్రభావాన్ని చూపుతున్నాయి. మరొకవైపు ప్రపంచఉష్ణోగ్రతలుతగ్గించడం కోసం ఒప్పందాలు జరుగుతున్నాయి. సౌర పవన విద్యుత్ ఉత్పత్తి ద్వారా జార్ఖండ్ తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లాంటి బొగ్గు ఉత్పత్తి చేసే రాష్ట్రాలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆ రాష్ట్రాలలో పీపీపీ మోడ్‌లో సౌర పార్కులు, సౌర విద్యుత్ ఉత్పత్తి క్లస్టర్లు ఫామ్ చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### సమావేశాల నిర్వహణలో లోపాలు సరిచేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి నెలమూడవ శనివారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ఉదయం ఉపాధ్యాయులందరూ తమ తమ పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్నం వరకు తమ పాఠశాలలో విధులు నిర్వహించి, తర్వాత వారికి కేటాయించిన క్లస్టర్ పాఠశాలలకు ఒంటి గంటకు హాజరుకావడం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్లస్టర్‌పాఠశాల సమావేశాల పనివేళలు అర్థ రోజు కాకుండా ఒకరోజు పూర్తిగా వుండాలి. అలా వీలుకానీ పక్షంలో పాత పద్ధతినే కొనసాగించాలి. ఇటీవలజరిగిన సమావేశాలు సాయంత్రం ఐదు గంటలవరకు జరిగాయి. సాయంత్రం ఐదుగంటల తర్వాత దాదాపు 5:45వరకు ఉపాధ్యాయులు వేచి ఉండి అటెండెన్స్ యాప్‌లో తమ హాజరును నమోదు చేసుకోవడం కొరకు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫేషియల్ అటెండెన్స్ యాప్ పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గురయ్యారు.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### రాష్ట్రపతి పాలన విధించాలి

భారతీయ జనతా పార్టీ దేశంలో పగ్గాలు చేపట్టిన తరువాత ఏరాష్ట్రంలోనూ రాష్ట్రపతి పాలన విధించిన దాఖలాలులేవు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించడం కేవలం బి.జె.పి. స్వయంకృతాపరాధమే. ఇది కాదన లేదనే పరమసత్యం. గత రెండు సంవత్సరాలుగా ఆ రాష్ట్రంలో మైతీ, కుకీ తెగల మధ్య రిజర్వేషన్ల వివాదం సృష్టించిన మారణ హోమాలు ఎడతెరపి లేకుండా జరుగుతున్నా ప్రధానమంత్రి వీటిని చల్లార్చే ప్రయత్నం చేయకపోగా ఒక్కసారి కూడా తన ఏలుబడిలో నున్న రాష్ట్రానికి వెళ్ళకపోవడం అగ్నిలో ఆజ్యం పోసినట్టయింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వయోపరిమితి పెంచాలి

ఏడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ కూడా విడుదల చేయకపోవడంతో ఎంతో మంది అభ్యర్థులు నిర్ణీత వయసుమీరి డిఎస్సి రాసేందుకు దూరమవుతున్నారు. కొత్తప్రభుత్వం ప్రకటించనున్న డిఎస్సిలో అభ్యర్థులందరికీ న్యాయంజరిగేలా జనరల్ అభ్యర్థులకుగరిష్ట వయోపరిమితిని యాభై యేళ్లకు, మిగతా వెనుకబడిన కులాల వారికి యాభై ఐదేళ్ల వరకు పొడిగించాలి. వయోపరిమితి సడలింపు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ర్యాగింగ్ నియంత్రణకు చర్యలేవి?

*విద్యాలయాల్లో యాంటీ ర్యాగింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయాలి. సీనియర్లు, జూనియర్లకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. సున్నితమైన ప్రదేశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి. కళాశాలలో చేరినప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్‌కు సంబంధించిన అఫడవిట్ తీసుకోవాలి. ర్యాగింగ్‌ను సమర్థవంతంగా అరికట్టే ప్రత్యక్ష చర్యను కళాశాలల్లో తీసుకోవాలి. హాస్టల్‌లో విద్యార్థుల కార్యకలాపాలపై వార్డెన్‌లు నిఘా ఉంచాలి. యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలి. విద్యార్థులు కూడా యాంటీర్యాగింగ్ సెల్స్, హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సెంటర్లు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలి. ర్యాగింగ్ నియంత్రణకు విద్యార్థులు, విద్యాసంస్థల అధికారులు, తల్లిదండ్రులు, మనస్తత్వవేత్తలు, పౌర సమాజం, న్యాయనిపుణులు, స్థానిక అధికారులు, రాజకీయ ప్రతినిధులు, సామాజిక సంస్థలు, మీడియా సమిష్టికృషితో ర్యాగింగ్‌ను నిరోధించవచ్చు.*

**డి జె మోహనరావు**

కేరళలోని కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులపై సీనియర్లు ర్యాగింగ్ చేసారు. హాస్టల్ గదుల్లో వివస్త్రలను చేసి, ప్రైవేట్ భాగాలపై గాయాలు కలిగించడానికి డంబెల్స్ ఉపయోగించి తీవ్రమైన శారీరక వేధింపులకు గురిచేసి క్రూరంగా హింసించారు. ఈ విషయం విన్న ప్రజలందరూ ఒక్కసారి తుల్లిపడ్డారు. కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థులతో స్నేహాన్ని బలపరుచుకునే విధానాన్ని మరచి సాటి విద్యార్థులను హింసకు గురిచేసి వాటిని చూసి పాశవిక ఆనందాన్ని పొందుతూ ఒక్కోసారి సాటి విద్యార్థులను చావు దాకా తీసుకెళుతున్నారు అక్కడి సీనియర్లు. ర్యాగింగ్ వందలాదిమంది అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది. వేలాది మంది తెలివైన విద్యార్థుల కెరీర్‌ను నాశనం చేసింది. విద్యా సంస్థల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను మానసికంగా, శారీరకంగా వేధించడం లేదా అణచివేయడాన్ని ర్యాగింగ్ అంటారు. మాట్లాడడం లేదా వ్రాయడం ద్వారా ఇతర విద్యార్థులను ఆటపట్టించేలా ప్రవర్తించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం. క్రమశిక్షణారాహిత్యంతో కూడిన ఏదైనా క్రమరహిత ప్రవర్తన అని 1999లో విశ్వజాగృతి కేసువిషయంలోసుప్రీం కోర్టు ర్యాగింగ్‌ను నిర్వచించింది. ఇది మానవ హక్కుల దుర్వినియోగానికి పరాకాష్ట. ర్యాగింగ్ అనేది శారీరక, మానసిక, లైంగిక వేధింపులతో సహా అనేక రూపాలలో ఉంటుంది. ర్యాగింగ్ కూడా ఒక రకమైన వివక్షే ! రంగు, జాతి, మతం, కులం, లింగం, లైంగిక ధోరణి, భాషా గుర్తింపు, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం, ప్రాంతీయత ఆధారంగా మరొక విద్యార్థిపై చూపే వివక్ష ! దీనికి ఎక్కువ శాతంలో సామాన్యులు మాత్రమే అధికంగా బలవుతున్నారు. సామాజికంగా, ఆర్థికంగా హోదాలో ఉన్నవారి జోలికి ర్యాగింగ్ దరిచేరదు. ఎందుకంటే వాళ్లంటే భయం. డెబ్బైవ దశకం చివరిలో ఒక ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత కేంద్ర ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మద్రాస్ విశ్వవిద్యాలయం అప్పటి వైస్ ఛాన్సలర్ కుమారుడు నవరసుపై అదే కళాశాలలో సీనియర్ విద్యార్థి జాన్ డేవిడ్ దాడి చేయడమే కాకుండా తన పాదరక్షలను విప్పి నాకమని బలవంతం చేశారు. అతను అలా చేయడానికి నిరాకరించడంతో అతన్ని హింసాత్మకంగా కొట్టి చంపారు. ఈ కేసు ఆధారంగా 1997లో తమిళనాడు రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని ఆమోదించింది. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వజాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ని కోరింది. ప్రొఫెసర్ కెపియస్ ఉన్ని ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ర్యాగింగ్‌పై చట్టాలు తీసుకురావాలని, అడ్మిషన్ రద్దు నుంచి లక్షరూపాయల వరకు జరిమానాతోపాటు శిక్షలువిధించాలని పేర్కొన్నారు. వసతి గృహాల్లో వార్డెన్‌లు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను మూసేయ్యాలని కూడా సూచించారు. 2001లో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ను నిషేధించింది. ర్యాగింగ్ సమస్యలను పర్యవేక్షించడానికి, పరిష్కరించడానికి విద్యాసంస్థలలో ప్రొక్టోరల్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తీవ్రమైన సంఘటనలు జరిగితే పోలీసులకు నివేదించాలని సిఫార్సు చేసింది.



2006లో సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సిబిఐ డైరెక్టర్‌డాక్టర్ రాఘవన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటుచేసింది. 2007 ఆర్.కె. రాఘవన్ కమిటీ నివేదిక ర్యాగింగ్‌ను మానసిక వ్యాధిగా అభివర్ణించింది. దాని నిషేధం, నివారణ చర్యల అమలు రెండింటినీ సిఫార్సు చేసింది. ర్యాగింగ్‌కు పాల్పడే వ్యక్తులపై తీసుకోగల చర్యలను, దీనిని అరికట్టడంలో విఫలమైన సంస్థలపై సాధ్యమయ్యే చర్యలను సూచించడం మొదలైన పలు కీలకఅంశాలను స్పృశిస్తూ ర్యాగింగ్‌కుమానసిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సహా అనేక అంశాలున్నాయని, ఇది ఉన్నత విద్యాప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పాఠశాల దశ నుంచే మానవీయ విలువలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుందని పేర్కొంది. క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యుజిసి ఉన్నత విద్యాసంస్థల్లో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి కొన్ని నిబంధనలను 2009లో తీసుకువచ్చింది. ఈ నిబంధనలను అన్ని ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. ర్యాగింగ్ చేసిన వారు దోషులుగా తేలితే వారిపై తీసుకోవలసిన చర్యలను సూచించింది. అవి తరగతులకు హాజరు కాకుండాసస్పెన్షన్లు చేయొచ్చని, స్కాలర్‌షిప్ లేదా ఫెలోషిప్, ఇతర ప్రయోజనాలను ఉపసంహరించుకోవచ్చని, పరీక్షలకుహాజరు కాకుండా డిబార్ చేయొచ్చని, పరీక్షల ఫలితాలను నిలిపేయొచ్చని, సంస్థ నుండి బహిష్కరణ తత్ఫలితంగా నిర్ణీత వ్యవధిలో ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయడం వంటివి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టింది. విద్యాసంస్థలు, కళాశాలలు, విద్యను బోధించే ఏ సంస్థఅయినా, విద్యార్థి వసతిగృహం, ట్యుటోరియల్ కాలేజీ, రోడ్లు, బస్సులు ఆగేప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాలవంటి ప్రదేశాలన్నింటిలోనూ ర్యాగింగ్ జరపటం నేరంగా పేర్కొంది. ర్యాగింగ్ సందర్భంలో మరణించటం జరిగిన లేదా ఆ విద్యార్థి ఆత్మహత్యకు లోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 50,000 రూపాయలవరకు జరిమానా విధింపబడతాయని తెలిపింది. చట్టాలు ప్రధానంగా ర్యాగింగ్ మూల కారణాలు, ప్రవర్తనలను పరిష్కరించడం కంటే దానిని నిషేధించడంపై దృష్టి పెడుతున్నాయి. ఫలితంగా ర్యాగింగ్ సంఘటనలను నిరోధించడంలో విఫలమవుతున్నాయి. విద్యాసంస్థలు తమ ర్యాగింగ్ నిరోధక ప్రయత్నాలను ర్యాగింగ్ నిరోధక నోటీసులను ప్రదర్శించడం, అండర్ టేకింగ్‌లను పొందడం వంటి లాంఛనాలకే పరిమితం చేస్తున్నాయి. ఇవి ర్యాగింగ్‌ను సమర్థవంతంగా నిరోధించలేకపోతున్నాయి. యుజిసి 2009 నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ అధికారులు కఠినంగా అమలు చేయకపోవడం వల్ల క్యాంపస్ వాతావరణాలు అసురక్షితంగా మారుతున్నాయి. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ర్యాగింగ్ గురించి అవగాహన కలిగించాలి. విద్యాలయాల్లో యాంటీ ర్యాగింగ్ టీమ్‌లను ఏర్పాటుచేయాలి. సీనియర్లు, జూనియర్లకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. సున్నితమైన ప్రదేశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటుచేయాలి. కళాశాలలో చేరినప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్‌కు సంబంధించిన అఫడవిట్ తీసుకోవాలి. ర్యాగింగ్‌ను సమర్థవంతంగా అరికట్టే ప్రత్యక్ష చర్యను కళాశాలల్లో తీసుకోవాలి. హాస్టల్‌లో విద్యార్థుల కార్యకలాపాలపై వార్డెన్‌లు నిఘా ఉంచాలి. యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలి. విద్యార్థులు కూడా యాంటీర్యాగింగ్ సెల్స్, హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సెంటర్లు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలి. ర్యాగింగ్ నియంత్రణకు విద్యార్థులు, విద్యాసంస్థల అధికారులు, తల్లిదండ్రులు, మనస్తత్వవేత్తలు, పౌరసమాజం, న్యాయనిపుణులు, స్థానిక అధికారులు, రాజకీయ ప్రతినిధులు, సామాజిక సంస్థలు, మీడియా సమిష్టికృషితో ర్యాగింగ్‌ను నిరోధించవచ్చు. దీన్ని అరికట్టడానికి చట్టాలు, విద్యాసంస్థల భాగస్వామ్యం, సమాజంలో నైతిక బాధ్యత అవసరం. ప్రతివిద్యార్థి సురక్షితమైన వాతావరణంలో చదువుకునే హక్కును కాపాడటం అందరి కర్తవ్యం. ర్యాగింగ్ రక్కసిని పక్కకు తోసేయాలి. ●

# ప్రజాస్వామ్యానికి సరైన చిరునామా భారత్

**కనుమ ఎల్లారెడ్డి**

ప్రపంచంలోని అన్ని దేశాలలో కంటే భారత్‌లోనే ప్రజాస్వామ్యం బలంగా ఉంది. భారత్‌లో ప్రజాస్వామ్యం చూసి ఎన్నో దేశాలు నేర్వవలసి ఉంది. నియంతలుఎక్కువ కాలం నిలదొక్కుకోలేరు. అందుకు ఫాసిజం, నాజిజమే ఉదాహరణ. అసలు నియంతలు భారత్‌లో ఉండరు. ఉన్నా ఎక్కువ కాలం మనజాలలేరు. నేడు విశ్వమంతా భారత్ వైపే దృష్టి సారిస్తోంది. భారత్ వంటి అతి పెద్ద దేశాలలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే మాటలు కాదు. అందుకు నేతలు కూడా శ్రమించాలి. మరీ ముఖ్యంగా ప్రజలు నీతి వర్తనులుగా ఉండాలి. అబ్రహాం లింకన్ ప్రజాస్వామ్యంపై చెప్పిన నిర్వచనం నూటికి నూరు పాళ్లు భారత్‌కు అతికినట్లు సరిపోతుంది. ఆయన మాటలలో "ప్రజలకొసం, ప్రజల వలన, ప్రజల చేత ఎన్నుకోబడినదే అసలు సిసలు ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రజలకే అధికారం ఇవ్వబడింది. తనకున్న ఓటు హక్కు ద్వారా ప్రజానీకం ప్రభుత్వాలను మార్చి వేయగలరు. భారత్‌లో ఓటు హక్కు నిర్ణీత వయోపరిమితి అంటే 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునకు ఎటువంటి వివక్ష లేకుండా ఇవ్వబడింది. ఇక్కడ చదువు కొలమానం కానేకాదు. ఓటర్‌కు వయసే ముఖ్యం. అంటే నిర్ణీత వయసు వచ్చిన తరువాత అతనికి లేక ఆమెకు ఆలోచించే గుణం ఉంటుంది అనేది ఇక్కడముఖ్యం. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలు నిశితంగా గమనిస్తారు. అభివృద్ధి, సంక్షేమం గమనిస్తారు. రెండు సమపాళ్లలో ఉంటే అటు వంటి ప్రభుత్వంను ఎన్నుకుంటారు. ఇటీవల ఎన్నికలలో కూడా అదే రుజువైంది. అందుకనే భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా భారత్‌లో ప్రజాస్వామ్యం ఎప్పుడు విజయ వంతం అవుతుంది. ప్రజాస్వామ్యానికి అసలు చిరునామా భారతే అని చెప్పడం గమనార్హం. మన పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యం విఫలంకావటం, ఆర్థిక సంక్షోభం, అస్థిరత చోటు చేసుకోవడం, సాక్షాత్తు ఒక ప్రధానిపై తిరుగుబాటు చేయడం, ప్రధాని నివాసంలోకి చొరబడటం, చివరికి ప్రధాని పలయానం చేయడం చూస్తున్నదే. అటు వంటి అమానుష చర్యలు భారత్‌లో మచ్చుకైనా కనిపించవు. కారణం ప్రభుత్వం నిబద్ధతతో, కార్యశీలతతో ప్రజారంజకంగా పనిచేయటమే. ఒక ప్రధానిని పదవీ విచ్యుతుని చేయడంఅంటే దానికి కొన్ని పద్ధతులున్నాయి. అంతేకాని ప్రధాని నివాసంలోకి జొరబడటం, చివరకు ప్రధాని పారిపోవటం, దాడి చేయటం హేయమైన చర్య. ప్రజాస్వామ్యం బలంగా లేకపోతే, పాలన సరిగ్గాలేకపోతే ఇటువంటి చర్యలు ఉంటాయి. భారత్‌లో ప్రజాస్వామ్యం ఎప్పుడు బలంగానే వుంటుంది. ప్రజలకు అవసరమైన చర్యలు చేపడుతుంది. దానికి ఉదాహరనే 80కోట్ల మందికి రేషన్ ఉచితంగా ఇవ్వటం. ప్రజలు ఓటింగ్‌లో పాలుపొందడం. మ్యూనిచ్‌లో ఇదే విషయాన్ని మన విదేశాంగా మంత్రి చెప్పడం సరైనదే. దాదాపు 70కోట్ల మంది ఓటింగ్‌లో స్వేచ్ఛగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని నిలబడింది. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలు చూపిన క్రమశిక్షణ ఎన్నదగినది. అంటే ప్రభుత్వానికి, ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నట్లే లెక్క. ప్రజలకు లోబడి ప్రభుత్వం, ప్రభుత్వానికి లోబడి ప్రజలు ఉండటం భారత్ చేసుకున్న అదృష్టం. నాటికీ, నేటికీ విశ్వంలో భారతే అసలు, సిసలు ప్రజాస్వామ్యం. అది దేశ ప్రజలందరికి గర్వకారణం. ●

# గిరిజన హక్కులను కాలరాస్తున్న చట్టాలు!

**బొల్లిముంతసాంబశివరావు**

అడవి, అటవీభూముల, సంపదలపై తరతరాలుగా వస్తున్న ఆదివాసీ గిరిజనుల హక్కులను హరించటానికి వలస పాలకుల నుంచి దేశీయ పాలకుల వరకు అనేక గిరిజన వ్యతిరేక చట్టాలు చేశారు. 1855లో భారత గవర్నర్ జనరల్‌లాగా బ్రిటిష్ ప్రభుత్వం పంపిన డల్హౌసీతొలి గిరిజన వ్యతిరేక అటవీ విధానాన్ని ప్రకటించి, అటవీ సంపదలన్నీ ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించాడు. 1864లో అటవీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నియామకంతో అడవిపై బ్రిటిష్ ప్రభుత్వ పెత్తనం ప్రారంభమైంది. 1865లో మరోచట్టం ద్వారా పూర్తిగా అడవులను తనఅధీనంలోకి తెచ్చుకునేందుకు బ్రిటిష్ ప్రభుత్వం హక్కు పొందింది. అధికార మార్పిడి తర్వాత దేశీయ పాలకులు, వలస పాలకుల విధానాలనే కొనసాగించారు. ఈ విధానం ద్వారా కేంద్రప్రభుత్వం రిజర్వు, రక్షిత, గ్రామ అడవులుగా, అటవీ ప్రాంతాన్ని విభజించింది. ఫలితంగా అడవి పై గిరిజనుల హక్కు పరిమితమైంది. 1973లో 'టైగర్ ప్రాజెక్టు' పేరుతోగిరిజనులను అడవి నుండి వెల్లగొట్టేందుకు పూనుకుంది. 1980లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన గిరిజన వ్యతిరేక చట్టం అడవి నుండి గిరిజనులను ఖాళీ చేయించే చర్యలు తీసుకుంది. 2023లో మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల సవరణ చట్టద్వారా అటవీ భూములను బడా పారి శ్రామికవేత్తలకు కట్టబెట్టే విధానాలు చేపట్టింది. అడవిపై తమకు తరతరాలుగా ఉన్నహక్కును హరిస్తుండడం వలన పాలకులు, దేశీయ పాలకులు చేసిన చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనులు అనేక పోరాటాలుచేశారు. 1802-03లో తిరుగుబాటు, 1830లో బీహార్, బెంగాల్లలో కోలి తిరుగుబాటు, 1855-56లో సంతాల గిరిజనుల తిరుగుబాటు, 1967లో నక్సల్స్‌బరి గిరిజన రైతాంగ తిరుగుబాటు, 1968-70 వరకుసాగిన శ్రీకాకుళ గిరిజన మిలిటెంట్ ఉద్యమం ముఖ్య మైన గిరిజన పోరాటాలు. షెడ్యూల్డ్ ఏరియా భూ బదలా యింపు నిబంధనల 1959 చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 4,1959లో అమల్లోకి వచ్చింది. ఈచట్టం వచ్చి66 సంవత్సరాలైనా, అమలు మాత్రం జరగలేదు. ఈచట్టంలోనూ గిరిజనులకు నష్టం కలిగించే అంశాలు ఉన్నాయి. ఈ చట్టం గిరిజనుల భూములను, 1963కంటేముందు నుంచి స్థానికంగా ఉండి భూమి హక్కులు కలిగిన గిరిజనేతరుల భూములను కూడా కాపాడుతుంది. దీనిఫలితంగా గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనేతరుల పరమోతాయి. ఇది గిరిజన హక్కులను కాలరాయటమే. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 244 (1)ప్రకారం 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించిన వాటిల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతోపాటుతెలంగాణ ప్రాంతంలో ఉమ్మడి అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలుకూడా ఉన్నాయి. వీటిల్లో ఐదవ షెడ్యూల్డ్ అమల్లో కూడా ఉంది. తెలంగాణ ప్రాంతంలో ఈచట్టం 1963లో అమల్లోకివచ్చింది. ఈచట్టం నియమాలను 1969లో రూపొందించారు. దీనికి కీలకసవరణలు 1970 జరిగాయి కనుక ఈచట్టం 1/70గా ప్రాచుర్యంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం గిరిజన ఉద్యమం, ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల భూమి సమస్యను ముందుకు తెచ్చింది. గిరిజన



పోరాటాలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా చూసేందుకు ప్రభుత్వమే గిరిజనులకు భూములు ఇచ్చివారి హక్కులకు రక్షణ కల్పిస్తుందనే భ్రమలు కల్పించటానికి ఆనాటి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ 1970లో1/70 చట్టాన్ని చేసింది. ఈచట్ట ప్రకారం గిరిజన ప్రాంతాల్లో భూమిపై పూర్తిహక్కు గ్రామసభలకు, పంచాయితీలకు, గిరిజన సలహామండలికి ఉంటుంది. గిరిజన ప్రాంతాల్లో సెంటు భూమి సేకరించాలన్నా గ్రామసభ, పంచాయితీ తీర్మానం అవసరం. ఈతీర్మానం గిరిజన సలహా మండలిపంపుతారు. 1/70సెక్షన్ 3 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని అన్ని అటవీ సంపదలు, భూములు కేవలం గిరిజనులకు గాని లేక గిరిజనులు మెంబర్లుగా ఉన్న సొసైటీకి మాత్రమే చెందుతాయి. అందుకు విరుద్ధంగా గిరిజనేతరులు భూములు పొందితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి. ఒక గిరిజనేతరుడి నుంచి గిరిజనుడు లేదా గిరిజనులతో కూడిన సొసైటీ బదలాయింపు చేసుకోవచ్చు. ఏజన్సీ ప్రాంతంలో ఒక గిరిజనేతరుడికి భూమిపై హక్కుఉంటే, తమ వారసులకు మాత్రమే భూబదలాయింపు చేయాలి. 5వషెడ్యూల్లో ఉన్న అటవీ భూములను ప్రైవేట్ మైనింగ్ కంపెనీలకు లీజుకి ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమతాస్వచ్ఛంద సంస్థ 1993లో హైకోర్టులో కేసు వేయగాదాన్ని హైకోర్టుకొట్టివేస్తే, తిరిగి సమతాసంస్థ సుప్రీమ్ కోర్టులో స్పెషల్లీ విపిటిషన్ దాఖలు చేసింది. 1997 జూలైలో సుప్రీమ్కోర్టు త్రిసభ్య ధర్మాసనం తనతీర్పులో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రైవేట్మైనింగ్కంపెనీలకు ప్రభుత్వలేదా దానిసంస్థలు లీజుకిఇచ్చిన భూములు చెల్లవని తీర్పుఇచ్చింది. ఇదిసుప్రీమ్ కోర్టు సమతా తీర్పుగా ప్రాచుర్యంపొందింది. పీసాచట్టంకూడాప్రతిఆదివాసీ సమూహానికి, తమ గ్రామపరిధిలోని సహజవనరులపై హక్కు గ్రామ సభలకు మాత్రమే ఉందని స్పష్టంచేసింది. చట్టాలు చేయటం, వాటిని నిర్వీర్యం చేయటం పాలకుల విధానంగా మారింది. ఏచట్టం సక్రమంగా అమలుజరపలేదు. 1/70 చట్టం అందుకు మినహాయింపుకాదు. చట్టంలోకూడా గిరిజనేతర భూకామందులకు అనుకూలంగా అనేక అంశాలున్నాయి. గిరిజనులకు చెందాల్సిన వేలాది ఎకరాల భూములు గిరిజనేతరుల ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు డివిజన్లో 29,554.16 హెక్టార్లు, ఖమ్మం ఏజన్సీలో 4,07,368 ఎకరాలు, వరంగల్ జిల్లా ములుగు మండలంలో 1200 ఎకరాల భూములను గిరిజనేతరులు కబ్జాచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లామనుగోపాల ప్రాంతంలో వేలాది ఎకరాల గిరిజన భూములను భూస్వాములు దౌర్జన్యంగా కాజేశారు. గిరిజనులకు చెందాల్సిన అటవీ భూములను, బహుళజాతి సంస్థలకు, గిరిజనేతరులకు కట్టపెట్టేందుకు 1996-2001 మధ్యతెలుగుదేశం ప్రభుత్వపాలనలో1/70 చట్టసవరణకు నాటి ముఖ్యమంత్రి దగ్గర నుండి శాసనసభ కమిటీల నివేదికలదాకా అనేక ప్రయత్నాలు జరిగాయి. గత చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగానే 1/70 చట్టం గురించి స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడటం జరి గింది. చట్టంరద్దు అయితే భూములను, అటవీ సంపదలను గిరిజనులు కోల్పోతారు. ఈప్రమాదాన్ని గ్రహించిన స్పీకర్కి, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజన ప్రజలు ఉద్య మించారు. ప్రభుత్వం వెడల గిరిజనుల్లో ఏర్పడిన వ్యతిరేక తను గమనించి, ఆఉద్యమాన్ని విరమించేలా చేయటాని కి1/70 చట్టాన్నిరద్దుచేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటనచేయాల్సి వచ్చింది. గిరిజనులు అప్రమత్తత కలిగి ఉండాలి. ●

# ప్రార్థనామందిరాల చట్టంపై అదనపు పిటిషన్లకు నో!

## 1991 చట్టాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## మందిర్, మసీదు పిటిషన్ల విచారణలో సుప్రీం చీఫ్ జస్టిస్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ప్రార్థనామందిరాల చట్టం ప్రయోగించి మసీదుల్లో హిందూ ప్రార్థనా మందిరాలను గుర్తించాలంటూ దాఖలవుతున్న పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేసారు. 1991లో వచ్చిన ప్రార్థానామందిరాల చట్టం అనేది ఒక ప్రార్థనా మందిరం తమ మతానికి చెందినదని లేదా ప్రార్థనలు చేసుకునేందుకు కానీ, లేదా వాటి స్వభావాన్ని మార్చుకునేందుకు కాను ఈ చట్టం ప్రయోగించేందుకు వీలుండేది. అయిందేదో అయిపోయింది. ఇక చాలు ఇప్పటికయినా ఒక ముగింపు ఉండాలి అంటూ సుప్రీం చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలుచేసారు. ఇప్పటికే లెక్కకు మించిన సంఖ్యలో దాఖలయిన పిటిషన్లు పేరుకుపోయాయని ఇకపై ఈకేసుకు సంబంధించి కొత్తగా తమను పార్టీలనుచేయాలంటూ దాఖలయిన పిటిషన్లను అనుమతించేది లేదని సుప్రీం చీఫ్ జస్టిస్ సంజీవ్‌ఖన్నా స్పష్టంచేసారు.

అయితే కొన్ని వాదనలు విన్న తర్వాత ఒక ఇందులో తమను భాగస్వాములను చేయాలన్న పిటిషన్‌ను అనుమతించింది. అయితే ఈ పిటిషన్లపై నోటీసులు జారీచేసేందుకు మాత్రం నిరాకరించింది. సుప్రీం కోర్టులో ప్రార్థనా మంది రాల చట్టం చెల్లుబాటును సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారణచేస్తున్న సంగతి తెలిసిందే. హిందూ దేవాలయాలను ధ్వంసం చేసారని వాటిని తిరిగి స్వాధీనం చేసుకునే విధంగా చేపట్టిన కార్యాచరణలకు సంబంధించి దాఖలయిన పిటిషన్లను ఆయన విచారణ చేస్తున్నారు. 1991లో ఈ చట్టం ప్రవేశపెట్టారు. మతపరమైన ప్రార్థనా స్థలం ఆరాధనా స్థలాల స్వభావస్వరూపాన్ని మార్చడానికి వీలులేదని ఈ చట్టంలో పొందుపరిచారు. 1947 ఆగస్టు 15నుంచి అమలులో ఉన్న చట్టం స్థానంలో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు. అయితే అయోధ్య రామజన్మభూమి వివాదం ఈచట్టం పరిధిలోకి రాదని అప్పట్లో తేల్చారు. వాస్తవ పిటిషన్‌ను సుప్రీం న్యాయవాది అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ దాఖలుచేసారు. గత ఏడాది ఇందుకు సంబంధించే హిందూ పార్టీలు 18 వ్యాజ్యాలు దాఖలు చేసాయి. దేశంలో ఉన్న పది మసీదులు కూడా హిందూ దేవాలయాలను కూల్చివేసి నిర్మించారని ఆ స్థలాలను స్వాధీనంచేయాలంటూ ఈ పిటిషన్లు ఖలయ్యాయి.

వీటిలో షాహి ఈద్గా కృష్ణ జన్మభూమి, కాశి విశ్వనాథ్ గ్యానవాపి మసీదు, సంభాల్ మసీదు వంటివికూడా ఉన్నాయి. అన్ని పిటిషన్లు కూడా మందిర్‌మసీదుకు సంబంధించినవే కావడం విశేషం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడే ఈ చట్టం ఆమోదించింది. ఇపుడు కాంగ్రెస్ పార్టీతోపాటు అసదుద్దీన్ ఒవైసీ మజ్లిస్‌పార్టీకూడా పిటిషనర్‌గా చేరింది.

ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయాలని వారు కోరారు. అయితే మరొక పిటిషనర్ తరపున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ ఈ చట్టాన్ని ఖచ్చితంగా అమలుచేయాల్సిన అవసరం ఉందని కోరారు. విచారణలో చీఫ్‌జస్టిస్ గత వాయిదాలో కొత్త పిటిషన్లను అనుమతించారు. అయితే ఇలాంటి పిటిషన్ల దాఖలుకు కొంత పరిమితి అంటూ ఉంటుందని ఎలాంటి ఆధారాలు లేని పిటిషన్లను అనుమతించబోమని పిటిషన్ దాఖలుచేసేముందు క్షేత్రస్థాయి ఆధారాలు ఉండాలని సంజీవ్‌ఖన్నా అన్నారు. సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ పిటిషనర్ల తరపున వాదిస్తున్నారు. కేంద్రంనుంచి వచ్చే స్పందనను గమనించాలని కోరారు. తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసారు.



# ఢిల్లీలో స్వల్పస్థాయిలో భూప్రకంపనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దేశరాజధాని ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్‌ప్రాంతాల్లో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై దీని తీవ్రత 4.0గా నమోదయింది. ధౌలాకాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో ఐదు కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో కొన్ని సెకన్లపాటు పెద్దశబ్దం వినిపించింది. అసలు ఆ శబ్దానికి గల కారణాలను నిపుణులు వెల్లడించారు. తక్కువ లోతున ఉండే భూకంప కేంద్రం ఏర్పడినప్పుడు ఇలాంటి శబ్దాలు వస్తాయని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. స్వల్పకాలం వచ్చిన భూమి ప్రకంపనలు గాలిలో కలిసి ధ్వని తరంగాలుగా ఏర్పడతాయని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అధిక ఫ్రీక్వెన్సీ ప్రకంపనల కారణంగా బూమ్ శబ్దం వస్తుందని తెలిపింది. కొన్నిసార్లు ప్రకంపనలు రాకపోయినప్పటికీ ఈ భారీ శబ్దాలు వెలువడేందుకు అవకాశం ఉందిన భూమి ఉపరితలం 70 కిలోమీటర్ల లోతులో ఉంటే శ్వాలోఫోకస్ ఎర్త్ క్వేక్స్‌గా పరిగణిస్తారు. సోమవారం ఢిల్లీ, బీహార్‌లలో వచ్చిన ప్రకంపనల్లో భూకంప కేంద్రాలు ఐదునుంచి పది కిలోమీటర్ల లోతులోనే ఉన్నాయి. ఢిల్లీ సీస్మిక్‌జోన్ నాలుగులో ఉంది. దేశాన్ని నాలుగు భూకంప జోన్లుగా వర్గీకరించారు. మండలం-2 అనేది 4.9కన్నా తక్కువ తీవ్రతఉండే ప్రాంతం. దేశ భూభాగంలో 40.93శాతంగా ఉంది. కర్ణాటక పీఠభూమి, ద్వీపకల్ప ప్రాంతాలు వీటిలో ఉన్నాయి. మూడో మండలం 5-5.9తీవ్రతతో ఉంటుంది. దేశ విస్తీర్ణంలో 30.79శాతం, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలతోపాటు కేరళ, గోవా లక్షద్వీప్ దీవులు ఇందులో ఉన్నాయి.

ఇక మండలం -ఇలో అత్యధిక తీవ్రత కలిగిన భూకంపాలు ఉంటాయి. 6-6.9శాతంవరకూ ఉంటాయి. భారత్‌లో 17.49శాతం భూభాగం ఉంది. జమ్ముకాశ్మీర్, హిమాచల్, ఢిల్లీ, సిక్కిం, యూపిలోని ఉత్తర ప్రాంతాలు, బీహార్, బెంగాల్, మహారాష్ట్ర పశ్చిమతీరం, రాజస్థాన్‌లున్నాయి. మండలం-5లో ఏడుకంటే ఎక్కువ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తాయి. 10.79 శాతం భూభాగంలో ఇలాంటివిచోటుచేసుకునే ప్రమాదం ఉంది. ఈపరిధిలో ఉత్తర బీహార్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్‌లోని రాన్ ఆఫ్ కచ్ అండమాన్ నికోబార్ దీవులున్నాయి.



# మహాకుంభ్‌లో అగ్నిప్రమాదం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 17:** మహాకుంభ్ మేళాలో సోమవారం మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్8లో ఈప్రమాదం జరిగినట్లు అదికారులు వెల్లడించారు. వెంటనే ఆ ప్రాంతానికి అగ్నిమాపక సిబ్బందిని తరలించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఎలాంట ప్రాణహాని లేదని ప్రకటించారు. శ్రీ కపిమానస్ మండల్‌శిబిరంలోని రెండు షామియానాల్లో మంటలు చెలరేగాయి.

మరో ప్రమాదం కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ శిబిరంలో చోటుచేసుకుంది. వెనువెంటనే అగ్నిమాపక సిబ్బంది ఆప్రాంతానికి వెళ్లి మంటలను అదుపుచేసారు. అంతకుముందు సెక్టార్ 19లో ఒకసారి కల్పసవాసీలు ఉన్న షామియానాల్లో ప్రమాదంజరిగింది. తక్షణమే అప్రమత్తం కావడంతోప్రాణహాని తప్పింది. ఈనెల ఏడవ తేదీ మరోసారి హరిహరానంద్ క్యాంప్‌లో ప్రమాదంజరిగింది. వెంటనే సిబ్బంది మంటలను ఆర్పివేసారు. మరో సందర్భంలో సెక్టార్ 18లో శంకరాచార్య మార్గ్‌లో కూడా మంటలు లేచాయి. ఈ అన్ని ప్రమాదాల్లోను ఎలాంటి ప్రాణహాని కానీ, గాయాలపాలయిన సందర్భాలు కూడా నమోదుకాలేదని తక్షణమే అదుపుచేసినట్లుయూపి అగ్నిమాపక అధికారులు వెల్లడించారు.

# కలర్‌కోడ్స్, కేంద్రీకృత వార్‌రూమ్‌లతో రైల్వేట్రాఫిక్ క్రమబద్ధీకరణ



## 26వరకూ కుంభమేళాకు ప్రత్యేక ఏర్పాట్లు

## దేశవ్యాప్తంగా రైల్వేశాఖ మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగినతొక్కిసలాట 18మంది మృతిచెంది డజన్ల కొద్దీ గాయపడిన సంఘటనను పురస్కరించుకుని రైల్వేశాఖ పటిష్టమైన పర్యవేక్షణ చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా రైల్వేలకు ఖచ్చితమైన మార్గదర్శకాలను జారీచేస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. ఒకేసారి ప్లాట్‌ఫామ్‌పై మూడు రైళ్లు రావడం వాటిలో ఒకటి ప్రయాగరాజ్ స్పెషల్‌అనిరాసిఉండటం ప్రయాగరాజ్ ఎక్స్‌ప్రెస్ కోసం వచ్చినవారు అదే తమ రైలు అనుకుని తోసుకుని రావడంతో తొక్కిసలాట జరిగింది. దీనికితోడు రైల్వేశాఖ కూడా ఏకకాలంలో 1500 జనరల్ టికెట్లను విక్రయించింది. వీటివల్ల 13,14 ప్లాట్‌ఫారాల్లో అత్యంత రద్దీ ఏర్పడింది. ఈనెల 26వ తేదీ మహాకుంభ్‌మేళా చివరిరోజు కావడంతో ఇకరోజురోజుకూ భక్తులు మరింతగా వస్తారని త్రివేణి సంగమంలో పవిత్రస్నానం ఆచరించేందుకు వారంతా ఎక్కువ భక్తిభావాలతో వస్తున్నందున అందుకు తగిన ఏర్పాట్లుచేసేందుకు నిర్ణయించింది. కుంభ్ తరహా ట్రాజెడీ మరోసారి జరక్కుండా రైల్వేశాఖ కలర్‌కోడ్ ఎన్ క్లోజర్లు, అధునాతన టెక్నాలజీని వినియోగిస్తోంది. అంతేకాకుండా సమస్యలు ఎదురయినపుడు రిస్క్‌మేనేజ్‌మెంట్ శిక్షణ కూడా అందిస్తోంది. ప్రయాణీకుల భద్రతకోసం దేశవ్యాప్తంగా ఉన్న రైల్వేస్టేషన్లతోపాటు ప్రధానంగా ఢిల్లీ రైల్వే స్టేషన్లలో వచ్చే ఆరునెలల్లో ఈ మార్పులు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేక జోన్లు కలర్ కోడ్స్ సెక్షన్లు, రద్దీ పర్యవేక్షణ వంటివి మొత్తం 60 స్టేషన్లలో అమలుచేస్తోంది.

ముందుగా మహాకుంభ్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు అత్యవసరంగా వీటిని ఏర్పాటుచేసింది. ఈ 60 రైల్వేస్టేషన్లను హైట్రాఫిక్ రైల్వేస్టేషన్లుగా వర్గీకరించారు. ఈ 60 అత్యంత రద్దీస్టేషన్లలో 35 స్టేషన్లు నేరుగాప్రయాగరాజ్‌కే కనెక్ట్ అవుతున్నాయి. కేంద్రీకృత వార్‌రూమ్ ఏర్పాటుచేసి ముందు ఈ సమస్యాత్మక రైల్వేస్టేషన్లలో ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తారు. మొత్తం 35స్టేషన్లలో ఢిల్లీలో ఉన్న స్టేషన్లను ప్రత్యేకించి పర్యవేక్షించాలని నిర్ణయించారు. ఢిల్లీ రైల్వేస్టేషన్లలో 200 కొత్త సిసిటివి కేమేరాలను ఏర్పాటుచేసారు. శాంతిభద్రతల రూపేణా ఢిల్లీపోలీసులు ఆరు గురు ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ అధికారులను నియమించారు. ఎన్డీఎల్ఎస్ హబ్‌లోనే వీరంతా ట్రాఫిక్ చూస్తారు. అలాగే రైల్వేపోలీస్‌ఫోర్స్ కూడా అధికంగా నియమించారు. అలాగే ముందు సాయంత్రం నాలుగు గంటలనుంచి ఏడుగంటలపాటు ప్లాట్‌ఫామ్ టికెట్ల విక్రయాలను నిలిపివేసారు. స్టేషన్‌లోకి ఇలా ప్లాట్‌ఫామ్ టికెట్‌తో వచ్చేవారిని అనుమతించడంలేదు. అయితే సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఈనిబంధన వర్తించదని నార్తరన్ రైల్వేస్ సిపిఆర్ఓ హిమాంశు శేఖర్ ఉపాధ్యాయ్ అన్నారు.

న్యూఢిల్లీ స్టేషన్‌లో తొక్కిసలాటజరిగే సమయంలో పాట్నాకువెళ్లే మగధ్‌ఎక్స్‌ప్రెస్ 14వ ప్లాట్‌ఫామ్‌లో ఉంటే న్యూఢిల్లీ జమ్ము ఉత్తర్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ 15వ నంబరు ప్లాట్‌ఫామ్‌పై ఉందని చెప్పారు. 14,15 ప్లాట్ ఫారాలకు ఫుట్‌బ్రిడ్జిపై వచ్చేవారు కొందరు జారిపడి ఇతరులపై పడ్డారని, అక్కడే తొక్కిసలాట ప్రారంభం అయిందన్నారు. ఇప్పటివరకూ ఏ ఒక్క రైలును కూడా రద్దుచేయలేదని, ప్లాట్‌ఫామ్‌ను కూడా మార్చడం జరగలేదని సిపిఆర్ఓ స్పష్టంచేసారు.

# రాంచి స్టేషన్‌లో తొక్కిసలాట

## స్పృహతప్పిపడిపోయిన ఐదుగురు మహిళలు

**రాంచి, ఫిబ్రవరి 17:** న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటసంఘటన మరువకముందే రాంచీ రైల్వేస్టేషన్‌లో కూడా ఆదివారం ఇలాంటి సంఘటనే చోటుచేసుకంది. రైల్వేస్టేషన్‌కు భారీ సంఖ్యలో యాత్రీకులు రావడంతో అత్యంత రద్దీ ఏర్పడింది. యుపి, ఢిల్లీకి వెళ్లే రైళ్లు ఎక్కేందుకు ప్రయాణీకులు తోపులాటలో ఎంతోమందికి గాయాలయ్యాయి. 12817 జార్ఖండ్ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ రాంచి స్టేషన్‌కు రాగానే ఈ భారీ తొక్కిసలాటజరిగింది. అప్పటికే రైలు మొత్తం ప్యాసింజర్లతో కిక్కిరిసి పోయింది. టికెట్‌లేని ప్రయాణీకులుకూడా రైలులో ఉన్నారు. అంతేకాకుండా లోపలినుంచి తలుపులు కూడా మూసివేసారు. టికెట్లతో ఉన్న ప్రయాణీకులు తలుపులు తెరవాలని మొరపెట్టుకున్నా లోపలి ప్రయాణీకులు స్పందించలేదు. ఆర్పీఎఫ్ జవాన్లు బోగీల్లోకి ప్రవేశించేందుకు యత్నించి విఫలం అయ్యారు. కొందరు టికెట్లతో ఉన్న ప్రయాణీకులు కొన్ని బోగీల్లోకి ప్రవేశించగలిగారు. సుమారు 60 మందికిపైగా రైలును అందుకోలేకపోయారు. మొత్తం 18 మంది మహిళలు తొక్కిసలాటలో ఊపిరాడకపోవడంతో ఎక్స్‌ప్రెస్‌రైలును పట్టుకోలేకపోయారు. ఈ సంఘటనలో ఒత్తిడికి గురయి ఐదుగురు మహిళలు స్పృహతప్పిపడిపోయారు. వారిని ట్రాఫిక్ నుంచి తప్పించి సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లారు. సీనియర్‌రైల్వే అధికారుల వివరాల ప్రకారం ఆర్పీఎఫ్ సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారని వాణిజ్యవిభాగాలకు కూడా రైళ్ల కెపాసిటీకి అనుగుణంగా మాత్రమే టికెట్లు జారీచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆదివారంసెలవు కావడంతో రాంచి రైల్వేస్టేషన్‌కు అనేకమంది ప్రయాణీకులు వచ్చారన్నారు. రాంచీ డిఆర్ఎం జస్మిత్‌సింగ్ బింద్రా మాట్లాడుతూ కుంభ్‌మేళా కారణంగానే భారీ రద్దీ ఏర్పడిందన్నారు. స్వర్ణజయంతి రైలుకు భారీ రద్దీ రావడంతో కొందరు ప్రయాణీకులు రైళ్లను అందుకోలేకపోయారు. వారి టికెట్‌సొమ్ము రిఫండ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆగ్నేయరైల్వే అదికారులకు కుంభ్ స్పెషల్‌ట్రైన్ నడిపేందుకు అనుమతులు తీసుకున్నామని, 19వ తేదీ కట్టుదిట్టంగా భద్రత ఏర్పాటుచేయాలని ఆర్పీఎఫ్ కమాండెంట్‌ను కోరామన్నారు. ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండాచూడాలని కూడా ఆదేశాలు జారీచేసామన్నారు. మరో వారం రోజులపాటు రాష్ట్రంలోని అన్ని రైల్వేస్టేషన్ల నుంచి ప్రయాణీకులు మహాకుంభ్‌మేళాకు వెళ్లే అవకాశం ఉన్నందున సమస్యలు ఉత్పన్నం కాకుండా ఇప్పటినుంచేచర్యలు తీసుకోవాలని కోరినట్లు డిజిపి తెలిపారు.

# బెంగాల్ బడ్జెట్ సమావేశాల్లో బిజెపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 17:** బెంగాల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో బిజెపి సభ్యులు అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై స్పీకర్ సమావేశాలు పూర్తయ్యేంతవరకూ ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేలను సస్పెండ్‌చేసారు. వీరిలో బిజెపి సభాపక్షనేత సువేందు అధికారి మరో ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేలు సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించారని చెపుతూ సభలో తీర్మానంప్రవేశపెట్టడంతో వారిని బడ్జెట్ సమావేశాలు ముగిసేంతవరకూ వారిని సస్పెండ్ చేస్తున్నట్లుప్రకటించారు ఈమేరకు స్పీకర్ బిమన్ బెనర్జీ అగ్నిమిత్రపాల్, బంకింగ్‌ఘోష్, బిశ్వనాథ్‌కారక్‌లతోపాటు బిజెపి నేత సువేందు అదికారిని కూడా సస్పెండ్‌చేసారు. వీరు సభజరుగుతున్న సమయంలో వెల్‌లోకి దూసుకువచ్చి సభా బిజినెస్ పత్రాలను చించివేసి సభలో ఎగురవేసినట్లు స్పీకర్ పేర్కొన్నారు. పాల్‌ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై చర్చకు స్పీకర్ తిరస్కరించడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఈనెలలో సరస్వతిపూజ నిర్వహణ సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో టిఎంసి కేడర్ బిజెపి నేతలు కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసారని వీటిపై చర్చించాలని పట్టుబట్టారు. చర్చకు అనుమతించని స్పీకర్ ఒక బిజెపి ఎమ్మెల్యే ఈ తీర్మానంచదవడానికి అనుమతించారు. పాల్ తీర్మానం చదివిన వెంటనే బిజెపి ఎమ్మెల్యేలు నిరసన ప్రారంభించారు. టిఎంసి చీఫ్ విప్ నిర్మల్‌ఘోష్ ఇందుకు సంబంధించి బిజెపి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన తెచ్చారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని తీర్మానంప్రవేశపెట్టడంతో బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేంతవరకూ వారిని సస్పెండ్‌చేస్తున్నట్లు తెలిపారు.



# 'మహా'కూటముల్లో బయటపడుతున్న లుకలుకలు!

**ముంబయి, ఫిబ్రవరి 17:** మహారాష్ట్రలో రాజకీయ పార్టీల్లో అంతర్గత అసమ్మతి రాజుకుంటున్నది. మహా పేరుతో ఉన్న కూటములన్నింటిలోను ఈ అనిశ్చితిపెరిగిపోతోంది. ఉపముఖ్యమంత్రి శివసేన అధినేత ఏక్‌నాథ్‌షిండేను ఎన్సీపీ ఎస్పీ అధినేత శరద్‌పవార్ ప్రశంసించడం, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో శివసేన ఉద్ధవ్‌వర్గం భేటీకావడంతో మహాయుతి, మహావికాస్ అఘాడి కూటముల్లో అసలు ఏంజరుగుతుందో తెలియనిపరిస్థితులు అలుముకున్నాయి. మూడు నెలల కిందటే అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి, మహావికాస్ అఘాడి కూటములు హోరాహోరీ పోటీకి దిగాయి. బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ఘనవిజయం సాధించింది. సిఎం అభ్యర్థి పరంగా అధికార కూటమిలో ఓటమిపై ప్రతిపక్ష కూటమిలోనువిభేదాలు పొడసూపాయి. చివరికి అన్నీ సర్దుకున్నా మళ్లీ రాజకీయ ప్రత్యర్థులతో భేటీలు ఉత్కంఠను పెంచుతున్నాయి. గడచిన రెండున్నర నెలల్లో సిఎం ఫడ్నవిస్‌తో ఉద్ధవ్ శిసేన నేతలు మూడుసార్లు సమావేశం అయ్యారు. ఆపార్టీ కీలకనేత ఆదిత్యఠాక్రే రెండుసార్లుభేటీ అయ్యారు. శివసేనలో చీలికకు ఫడ్నవిస్ కారణమని గతంలో తీవ్రంగా ఆరోపించిన ఉద్ధవ్ వర్గనేతలు ఇలా భేటీకావడం ఆశ్చర్యం కలిగించింది. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రేతోకూడా ఫడ్నవిస్ భేటీ అయ్యారు. రెండుపార్టీలతో అవగాహన ఉంటుందని జోరుగా చర్చలుజరిగాయి. రెండుకూటముల్లోని పార్టీలుప్రత్యర్థి పార్టీలతో అంటకాగుతున్నాయని విశ్లేషకులు చెపుతున్నారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఈభేటీలు ఇపుడు కీలకం అయ్యాయి. వేరే మార్గాలున్నాయని భాగస్వాములకు హెచ్చరికలు పంపడానికే ఈ సమావేశాలు జరుగుతున్నాయన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక తాజాగా ఇన్‌ఛార్జిమంత్రుల నియామకంతో అధికార కూటమిలో విభేదాలు పెరిగాయి. బిజెపి గిరీశ్‌మహాజన్‌ను నాసిక్‌కు, ఎన్సీపీకి చెందిన అదితి తత్కారేను రాయ్‌గఢ్‌కు ఇన్‌ఛార్జిలుగా నియమించడంతో శివసేన అగ్రహంతో ఉంది. తమ మంత్రులు దాదాజీ భూసే, భరత్ గొడావలేలను జాబితాలోకి చేర్చకపోవడంపై పార్టీ ఆగ్రహంతో ఉంది.

# తైవాన్ విషయంలో చైనాకు అమెరికా షాక్!



**బీజింగ్, ఫిబ్రవరి 17:** తైవాన్‌కు సంబంధించిన వైఖరిపై అమెరికా తీసుకొన్న ఓ నిర్ణయం చైనాకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. దీంతో బీజింగ్ విదేశాంగ శాఖ అగ్రరాజ్యంపై మండిపడింది. 'తైవాన్ స్వాతంత్ర్యానికి మేము మద్దతు ఇవ్వం' అని అమెరికా విదేశాంగ శాఖ వెబ్‌సైట్‌లో ఉన్న స్టేట్‌మెంట్‌ను తాజాగా తొలగించారు. ఈవిషయం డ్రాగన్ ఆగ్రహానికి కారణమైంది. దీనిపై తాజాగా చైనా విదేశాంగ శాఖ స్పందిస్తూ.. 'ఇది తైవాన్ వేర్పాటు వాదానికి మద్దతిచ్చే వారికి తప్పుడు సంకేతాలు పంపుతుంది. దీనిని సరిచేసుకోవాలి' అని చైనా విదేశాంగ శాఖ పేర్కొంది.

అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్‌లోని తైవాన్- అమెరికా సంబంధాల ఫ్యాక్ట్‌షీట్‌లో గతంలో 'మేము తైవాన్ స్వాతంత్ర్యాన్ని సమర్థించము' అని ఉండేది. ఈ వాక్యాన్ని గత వారం తొలగించారు. రొటీన్ అప్‌డేట్‌గా దీనిని అమెరికా అభివర్ణించింది. తాము వన్ చైనా పాలసీకి కట్టుబడి ఉన్నామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు తైవాన్ దిశగా చైనా భారీ స్థాయిలో యుద్ధనౌకలు, విమానాలను పంపింది. మొత్తం 41 విమానాలు, 9 నౌకలను పంపింది. ఈ విషయాన్ని తైవాన్ రక్షణ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. మరోవైపు కెనడాకు చెందిన ఓ యుద్ధ నౌక తైవాన్ జలసంధి నుంచి ప్రయాణించడం బీజింగ్‌కు ఆగ్రహం తెప్పించింది. హెచ్ఎంసిఎస్ ఒట్టావా శనివారం దక్షిణంనుంచి ఉత్తరప్రాంతానికి ప్రయాణించింది.

# శాంతి చర్చల కోసం పశ్చిమాసియాకు జెలెన్‌స్కీ



## త్వరలో రష్యా అధినేతతో భేటీ: ట్రంప్

**కీవ్, ఫిబ్రవరి 17:** ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ముగించడం కోసం ట్రంప్ చేస్తున్న యత్నాలు జోరందుకొన్నాయి. సౌదీ అరేబియాలో శాంతి చర్చలు జరగనున్నట్లు ఆయన ప్రకటించారు. తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి అధికారిక పర్యటన నిమిత్తం యుఎఇ చేరుకొన్నారు. భారీ మానవీయ సహాయ కార్యక్రమం నిమిత్తం తాను ఇక్కడికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు కొన్ని రోజుల్లో అమెరికా-రష్యా మధ్య సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌పై శాంతి చర్చలు జరగనున్నాయి. ఇందుకోసం అమెరిక విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్‌కోఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ కూడా సౌదీకి ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా రియాద్‌లోని కొందరు అధికారులు మాట్లాడుతూ ఈ చర్చలకు వేదిక కావడంతో పాటు.. మధ్యవర్తిత్వంలోను తమ దేశం కీలక పాత్ర పోషించనుందన్నారు.

ఇక ఉక్రెయిన్ లేకుండానే ఈ చర్చలు చేపడుతున్నారంటూ అమెరికా మిత్రదేశాల నుంచి అసంతృప్తులపై ట్రంప్ స్పందించారు. యుద్ధాన్ని ముగించే ఏ చర్చల్లోనైనా జెలెన్‌స్కీ భాగస్వామి అవుతారని ట్రంప్ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. చాలా తొందరలో రష్యా అధినేతతో తాను భేటీకానున్నట్లు చెప్పారు. ఆయన ఫ్లోరిడాలోని డెటోనా రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'కచ్చితమైన సమయం అనుకోలేదు.. కానీ, తొందర్లోనే జరుగుతుంది' అని విలేకర్లతో పేర్కొన్నారు.

మరోవైపు అమెరికా-రష్యా చర్చలకు దూరంగా జరిగిన బ్రిటన్ మాత్రం భిన్నమైన ప్రకటన చేసింది. ఆ దేశ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ అవసరమైతే ఉక్రెయిన్‌లో తమ సేనలు బరిలోకి దిగుతాయని అన్నారు. ఐరోపా దేశాల అత్యవసర సమావేశానికి ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇది ఉక్రెయిన్ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న మాత్రమే కాదు.. ఐరోపా ఉనికికి కీలకమైంది. సుదీర్ఘకాలం పాటు ఉక్రెయిన్‌లో శాంతి, సురక్షితనుకాపాడటం చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు.

మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే శాంతి చర్చల దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగడం ఐరోపా దేశాల్లో కలవరం రేకెత్తిస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇప్పటికే ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్‌కు అమెరికా సాయం నిలిచిపోవడం వల్ల తలెత్తే పరిణామాలపై ఇప్పుడు ఇయు దేశాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. యుద్ధ విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత తమ భద్రతకు ముప్పు తలెత్తవచ్చన్న ఆందోళన ఐరోపా దేశాల్లో ఉంది. రష్యా కన్ను తమపై పడే అవకాశం ఉందని అవి భావిస్తున్నాయి. చర్చలపై ట్రంప్ దృష్టిసారించగా ఇయు దేశాలు సోమవారం పారిస్‌లో అత్యవసరంగా సమావేశం కాబోతున్నాయి.

# యుఎస్‌లో కట్ట తెగిన కెంటకీ

## మెరుపు వరదలకు 8 మంది జలసమాధి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 17:** అమెరికాలోని కెంటకీలో వచ్చిన మెరుపు వరదల్లో మృతుల సంఖ్య పెరిగి 8కి చేరింది. అక్కడి ఒబియాన్ నదికి సంరక్షణగా నిర్మించిన కట్ట తెగిపోవడంతో ఒక్కసారిగా సమీప ప్రాంతాలు జలమయం అయ్యాయని ఒబియాన్ కౌంటీ మేయర్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో విపత్తు సంభవించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతోపాటు ఫెడరల్ సహాయాన్ని కూడా ఆయన కేటాయించారు. ఆదివారం వచ్చిన వరద నుంచి వందల మందిని రక్షించినట్లు రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ వెల్లడించారు. ఈ సంఖ్య 1,000 వరకు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో చాలాచోట్ల రోడ్లు మునిగిపోయాయి. కెంటకీలోని రివర్ మెడికల్ సెంటర్ ప్రాంతానికి కూడా వరద నీరు చొచ్చుకురావడంతో చాలామంది పేషెంట్లను ఇతర ప్రాంతాలు తరలించారు. 39,000 ఇళ్లల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బలమైన గాలులు వీస్తుండటంతో మరిన్ని ప్రాంతాల్లో కరెంటు నిలిచిపోవచ్చని భావిస్తున్నారు.

ఇక అమెరికా ఉత్తర ప్రాంతంలో ప్రాణాలు తోడేసేంత చలి ఉంది. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ అయ్యాయి. అట్లాంటాలో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో ఒక వ్యక్తి మరణించారు. ఆర్కిటెక్ నుంచి వీస్తున్న చలిగాలుల కారణంగా నార్త్, సౌత్ డకోటా, మిన్నెసోటలోని కొన్నిచోట్ల -45.6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది.

# తెలంగాణ 'పెద్దలసభ'లో యువగళం

## కాంగ్రెస్ సంస్థాగత బలోపేతంగా మండలి అభ్యర్థుల ఎంపిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ 'పెద్దలసభ'లో యువగళం వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. శాసనమండలిలో ఖాళీ అవుతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో శాసనసభ, లోక్‌సభకు పోటీచేసి ఓటమిపాలైన నాయకులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా లేదు. పార్టీ సంస్థాగత అభివృద్ధికి కోసం కష్టపడిన యువతను ప్రోత్సహించాలని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరాఖండిగా నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కూడా రాబోయే 20 యేళ్లలో పార్టీ సంస్థాగత అభివృద్ధికి యువతకు పదవులు కట్టబెట్టాలని ఇటీవల జరిగిన పిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు దొడ్డిదారిన మండలిలో ప్రవేశించి మంత్రిమండలిలో చోటు సంపాదించాలని ఇన్నాళ్లు ఆశపడిన వారికి కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం నిరాశే కలిగిస్తున్నది. మార్చి 29న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, శేరి శుభాష్‌రెడ్డి, యెగ్గె మల్లేశం, ఎంఐఎంకు చెందిన వారి పదవీకాలం ముగియబోతున్నది. ఈ ఐదు ఎమ్మెల్సీలలో కాంగ్రెస్ కూటమికి నాలుగు ఎమ్మెల్సీలు ప్రస్తుత బలాబలాలను పరిగణనలోకి తీసుకొంటే దక్కే అవకాశం ఉంది. బిఆర్ఎస్ ఒకటి పొందే అవకాశం ఉంది. 2023 నవంబరులో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సమయంలో సిపిఐ డిమాండ్ చేసిన హుస్నాబాద్‌తో సహ మరో మూడు నియోజకవర్గాలు ఇవ్వకుండా రెండు ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని హామీ ఇచ్చి సిపిఐతో ఒప్పందం చేసుకొంది. కూనంనేని సాంబశివరావుకు మాత్రమే ఒకేఒక్క సీటు ఇచ్చింది. రెండింటిలో ప్రస్తుతం ఒక్కటి సిపిఐకి మిత్రధర్మంగా కేటాయించాలని అవకాశం ఉంది. కాంగ్రెస్ నాలుగింటికి పోటీ చేయాలని భావించినా సిపిఐ కనీసం ఒక్కటైనా ఈసారి కేటాయించాలని గట్టిగా కోరుతున్నది. సిపిఐ నుంచి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడవెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డిలలో ఎవరో ఒకరికి ఈ దఫా పోటీ చేసేందుకు కాంగ్రెస్ ఒక సీటు ఇచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 27న మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికలు, కౌంటింగ్ పూర్తికాగానే ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగే అవకాశం ఉంది. దీనితో ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కాంగ్రెస్ మూడు సీట్లు మూడు ప్రధాన సామాజిక వర్గాల నేతలకు ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి, బిసి వర్గానికి రెండో సీటు, ఎస్సీ, ఎస్టీలలో ఎవరోఒకరికి మూడో సీటు ఇచ్చే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇతమిద్దంగా తన విధానం తెలపకపోవడంతో సీట్లు కేటాయింపు విషయంలో ఆశావహులకే కాదు రాజకీయ పరిశీలకులకు కూడా ఉత్కంఠత నెలకొంది. యువతరానికి అవకాశాలు ఇవ్వాలని పార్టీ విధానం ప్రకటించడంతో కార్పోరేషన్ చైర్మన్ పొందిన వారు కూడా ఎమ్మెల్సీ కోసం మైహూనా అంటూ ముందుకు వస్తుండటంతో పోటీ పెరుగుతున్నది. రెడ్డి వర్గానికి ఒక సీటు ఇచ్చే అవకాశం ఉందని సంకేతాలు వెలువడటంతో కేబినెట్ ర్యాంకు కలిగిన నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న నాయకులు కూడా పెద్దల సభకు పోతామని మనస్సులో మాట చెప్పి ఢిల్లీ స్థాయిలో పైరవీలతో ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సీ వర్గం నుంచి అద్దంకి దయాకర్, సిద్దేశ్వర్, దొమ్మాటి సాంబయ్య ఎస్టీ వర్గం నుంచి రాములునాయక్ వంటి వారు ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నారు. గవర్నర్ కోటాలో ముస్లింలకు అవకాశం ఇవ్వడంతో ఈ దఫా ముస్లిం నాయకులకు పెద్దల సభకు పంపే అవకాశంలేదు. యువతకు పార్టీలో అవకాశాలు కల్పించాలని ఇప్పటికే ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్‌కు రాజ్యసభ ఎంపీగా అనిల్ కుమార్‌యాదవ్‌కు అవకాశం ఇచ్చారు. ఆదేవిధంగా యువతకు పెద్దపీట వేసుకొంటూ పోతే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళన, అసంతృప్తితో ఎమ్మెల్యే, ఎంపీగా ఓటమిపాలైన వారు రగులుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా యువతకు మాత్రమే అవకాశాలు ఉంటాయని ప్రస్తావించడంతో వృద్ధులు, ఓటమిపాలైన నేతలు నిర్వేదంగా ఉన్నారు.



విజేతలకు బహుమతి అందిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులు సిద్దిపేట నుంచి తయారవ్వాలి

### మహిళ క్రికెటర్ త్రిష అందరికీ స్ఫూర్తి కావాలి

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట మట్టి నుంచి జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులు తయారుకావాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో సోమవారం కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ విజేతలకు నగదుతోపాటు జ్ఞాపికలను అందించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. బిఆర్ఎస్ ఓటమి రాబోయే రోజుల్లో 3 సార్ల గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. మహిళ క్రికెటర్ త్రిష అందరికీ స్ఫూర్తి కావాలన్నారు. రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదు రైతు భరోసా రావడం లేదన్నారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తే సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం రాష్ట్ర గ్రాఫ్ పడిపోయేటట్లు పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ అవసరమైతే 20-20 అడుతాడని సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం తొండి గండి..కలెక్షన్‌లో 20-20 మ్యాచ్‌లు ఆడుతున్నాడని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలు అన్ని తొండి గ్యారెంటీలన్ని గండి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేట అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నాలుగు కోట్ల ప్రజల అకాంక్షను నెరవేర్చి 10 యేండ్లు సిఎంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.

## వన్ మ్యాన్ ఆఫీస్‌ను ఆవిష్కరించిన ఎల్ఐసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** వినియోగదారులకు 24 గంటలు మరింత మెరైన సేవలు అందించేందుకు ఎల్ఐసి వన్ మ్యాన్ ఆఫీస్ (ఓఎంఓ) సేవలను సోమవారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఎల్ఐసి సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ మహంతి మాట్లాడుతూ...2047 నాటికి అందరికీ బీమా లక్ష్యంగా ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ఓఎంఓ ద్వారా ఎప్పుడైనా ఎక్కడైనా ఎల్ఐసీ సేవలను అత్యంత వేగవంతంగా అందించవచ్చని తెలిపారు. డిజిటల్ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా తాము ఈ సేవలను వినియోగదారుల సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వన్ మ్యాన్ ఆఫీస్ సేవతో ఏజెంట్లకు డిజిటల్ పాలసీల అమ్మకంలో సహాయం చేయడం, వివిధ రకాల సేవల కోసం కస్టమర్లకు పాలసీలకు సంబంధించిన కొత్త వివరాలను అందించడం, వారి సేవలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని వారికి అందించడం జరుగు తుంద న్నారు. మొబైల్‌లో ఈ యాపును డౌన్‌లోడ్ చేసుకోవడంతో ఎల్ఐసికి సంబం ధించిన ప్రతి సమాచారాన్ని పూర్తి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. వినియోగ దారుల ప్రీమియం చెల్లింపు, చిరునామా మార్పు, లోన్ దరఖాస్తుల స్వీకరణ, పాలసీ పునరుద్ధరణ తదితర సేవలను సులభంగా పొందవచ్చని వివ రించారు. మారుతున్న కాలాన మాన పరిస్థితులకు అనుగుణంగా ఓఎంఓ మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆళ్ల రామకృష్ణ

## తొలగించిన 26 బిసి కులాలను మళ్లీ బిసి జాబితాలో చేర్చాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఆళ్ల రామకృష్ణ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గత కెసిఆర్ ప్రభుత్వంచే అక్ర మంగా, దారుణంగా తొలగించబడిన 26 బిసి కులాలను వెంటనే రాష్ట్ర ప్రభు త్వం బిసి జాబితాలో చేర్చాలని ఆ 26 బిసి కులాల పోరాట సమితి అధ్య క్షుడు, ఒబిసి మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలగించబడిన 26 కులాలకు కెసిఆర్ జన్మదినాన్ని దుర్దినంగా ప్రకటించారని ఆరోపించారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌లను 34 శాతం నుంచి 20 శాతానికి తగ్గించిన ఘనుడు కెసిఆర్ అని, 26 బిసి కులాలను తెలం గాణ లోని బిసి జాబితా నుంచి తొలగించి లక్ష లాది మందిని రోడ్డుపాలు చేశారని ఆయన ఆరోపించారు. సమావేశంలో సమితి నాయ కులు చిత్తూరు వేణు, చొల్లంగి ప్రసాద్, కంద్రింగుల కృష్ణప్రసాద్, బొందరి రమణమూర్తి, మల్లుల చంద్రశేఖర్, ఉమాపతి, భాస్కర్ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మళ్లించే యత్నం

### మోడీపై సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారంటూ మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మండి పడ్డారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైడ్రా, హెచ్ఎండిఏ, ట్రిపుల్ ఆర్, కుల గణన, రాజకీయ గణన వంటి అంశాలతో ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మోడీని కన్వర్టెడ్ బిసి అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు. సిఎం హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా, బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు.



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

మోడీ ఎప్పుడూ తాను బిసి అని చెప్ప లేదని, ఆయన 'మోడీ కా పరివార్' అని, దేశమంతా తన కుటుంబమేనని చెబుతారన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని ప్రధాన మంత్రిగా చేసిన ఘనత బిజెపిదే అన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరుతో భవిష్యత్తులో మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ కులాలను ప్రస్తావించే దుర్భాగ్యమైన పరిస్థితి భారతదేశానికి రాకూడదని, రాజకీయ విమర్శలు వేరు, వ్యక్తిగతంగా అవహేళన చేయడం వేరన్నారు. మోడీ గురించి అవహేళనగా మాట్లాడిన వారు చివరకు ఏమయ్యారో తెలుసుకోవాలన్నారు. ఈ విషయం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాన్నారు. మోడీ కులం 'తెలి'. తెలంగాణలో గాండ్ల కులంగా పేర్కొంటారు. బిసి రిజర్వేషన్లు అమలైనప్పుడు గాండ్ల కులం బిసి జాబితాలోనే ఉందన్నారు.

# బిసి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నుంచే సాధ్యం



సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ఒబిసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

### కేబినెట్ విస్తరణలో ఆ వర్గాల వారికి ప్రాధాన్యత

### రిజర్వేషన్ పెంపు విషయంలో మోడీని ఒప్పించే దమ్ము బండికి ఉందా?

### ఒబిసి కార్యవర్గ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభావార్త:** తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రమే కాగలడని పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఒబిసి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నూతి శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన జరగగా అందులో జాతీయ ఒబిసి సెల్ చైర్మన్ అజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ మోడీకి ఉందా అని అన్నారు. బిసిలలో ఐక్యత లోపించిందని బిసిలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారం రావాలని 42 శాతం రిజ్వేషన్ చట్టబద్ధత కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి పంపుతామని, ఆ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో ప్రధానిని ఒప్పించి చేర్పించే దమ్ము కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ఉందా అని పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ సవాల్ చేశారు. బిజెపి, బిఆర్ఎస్ బిసి నాయ కుడిని సిఎంగా చేయగలవా అని ప్రశ్నిం చారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే సత్తా రాహుల్‌గాంధీ ఆశయం మేరకు కులగణన సర్వే నిర్వహిం చామని తెలిపారు. బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్షపదవి నుంచి తొలగిస్తే పార్టీలకు అతీతంగా స్పందించామని గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు సామాజిక మాధ్యమాలపై కూడా దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల వ్యతిరేక ప్రచారం తిప్పికొట్టాలని కోరారు. క్యాబినెట్ విస్తరణలో వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. తెలంగాణలో బిసి తప్పకుండా సిఎం అవుతారని, ఐతే ఈ ఐదేళ్లు మాత్రం రేవంత్‌రెడ్డి సిఎంగా కొనసాగుతారని అన్నారు.

## రాజస్థాన్‌లో వాటర్ విజన్ 2047 సదస్సులో నేడు పాల్గొననున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క మంగళవారం రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరగనున్న వాటర్ విజన్ 2047 సదస్సులో పాల్గొనున్నారు. రెండు రోజులుపాటు జరనున్న ఈ సదస్సులో తెలంగాణలో అమలవుతున్న గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ అనే అంశంపై ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన చర్యలను కేంద్రం, ఇతర రాష్ట్రాలకు వివరించనున్నారు. అదే విధంగా తాగు నీటి వ్యవస్థ స్థిరత్వం కోసం తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఈ సందర్భంగా వివరించనున్నారు. ఇంటింటికి రక్షిత మంచి నీటిని అందిం చేందుకు కేంద్రం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం కోరనున్నారు.

# శాంతిభద్రతలు ఎల్బీనగర్ డిసిపికి పార్ట్‌టైమ్ జాబ్‌గా మారింది!

### ఇప్పటికైనా ఆయన తీరు మార్చుకుంటే మంచిదని హితవు

### కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ తీవ్రఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ లోని ఎల్బీనగర్ డీసీపీ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటీ చైర్మన్, సీనియర్ నేత మధు యాష్కీ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విష యాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని ఆయన తెలిపారు. ఎల్బీనగర్ డీసీపీ పూర్తి సమయం ల్యాండ్ సెటిల్‌మెంట్లు చేయడంలో నిమగ్నమయ్యారని విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మాత్రం పార్ట్ టైమ్‌గా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎల్బీ నగర్ డీసీపీ ఇప్పటికైనా తన ప్రవర్తనను మార్చు కోవాలని మధుయాష్కీ సూచించారు. ఒకవేళ డీసీపీ తన తీరును మార్చుకోకపోతే ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని ఆయన హెచ్చరించారు. గాంధీభవన్‌లో సోమవారం చిట్‌చాట్ చేస్తూ ఓ ల్యాండ్ వివాదంలో తలదూర్చి డాక్యుమెంట్స్ తీసుకురమ్మని సెటిల్ చేస్తానని ఒత్తిడి చేశారని ఆరోపించారు. ల్యాండ్ వివాదంలో జోక్యం చేసుకోవడానికి పోలీసులకు ఏం పని, సీఎం దృష్టికి తీసుకువెళ్లాని ఆయన అన్నారు. డిసిపి మారితే మంచిది, లేదంటే చర్యలు ముఖ్యమంత్రి చర్యలు తీసుకొంటారు. అధికారుల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పింది నిజమని మధుయాష్కీ మద్దతు పలికారు. బండి సంజయ్ గాడి తప్పిన బండి లాగ ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం పోటీ నడుస్తుందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తున్నవని ఆపాదించారు. జైపూర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ తన కులం ఏమిటో చెప్పారని ఆయన తెలిపారు. జాతీయ జెండా నా మతం అన్నారన్నారు. కులగణనపైన తమ వైఖరి చెప్ప కుండా తప్పించుకోవడానికి రాహుల్ గాంధీ కులం ఏమిటి అంటున్నారు.

రాజకీయ లబ్ధి కోసం కులం, మతాన్ని వాడుకోవడం ప్రధానమంత్రికి తగదని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారని, కేటీఆర్, కవిత బిసిల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వళ్ళించినట్లుందని ఆయన అన్నారు. కేసీఆర్ ఇప్పటికైన దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని కొడుకును, కూతుర్ని, అల్లున్ని తీసుకెళ్లి ప్రమాణం చేసి ప్రజలకు నిజమైన వాగ్దానం చేయాలని కోరారు. మిగిలిన సర్వేలో మీ సంఘాలు పాల్గొనే విధంగా ప్రచారం చేయాలని బీసీ సంఘాలు మేధావులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌కు పుట్టిన రోజు సందర్భంగా గులాబీ పువ్వు ఇచ్చి సర్వేలో పాల్గొనే విధంగా చేయాలి. అగ్ర కులాల ఆగ్రహాన్ని లెక్క చేయకుండా బడుగు బలహీన వర్గాలకోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపర్చాలి. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం కోసమ్బ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రం ఏర్పడ్డాక కూడా దొరల పాలన ఏర్పడింది. ఢిల్లీ ఎన్నికల్లో 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ తో పొత్తు పొత్తుకున్నప్పుడే కాంగ్రెస్ బలహీన పడింది. ఆమ్ ఆద్మీ పార్టీని పెంచి పోషించేది బీజేపీ పార్టీయే అని ఆయన సూత్రీకరణ చేశారు.



తెలంగాణ సమగర (మోచి) కుల సంఘం సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సిహెచ్ రాజమౌళి

## లిడ్‌క్యాప్‌ను అభివృద్ధి చేసి ఉపాధి కల్పించాలి

### వర్గీకరణ చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** లిడ్‌క్యాప్ సంస్థను భారీ స్థాయిలో అబి వృద్ధి చేసి రాష్ట్రంలోని లక్షలాది మంది చర్మకారులకు ప్రభుత్వం ఉపాధి కల్పిం చాలని తెలంగాణ సమగర (మోచి) కుల సంఘం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సి. హెచ్. రాజమౌళి విజ్ఞప్తి చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ జాబితాలోని మాదిగ, ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్‌లు కల్పించినందుకు, మోచి కులాన్ని వర్గీకరణలోని 'బి' కేటగరిలో చేర్చినందుకు సిఎంకు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజ నర్సింహా, జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్‌కు, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు ధన్యవాదాలు తెలిపారు. మోచి అరాధ్యదైవమైన సంత్ రవిదాస్ మహారాజ్ ధామంను హైదరాబాద్ నగరంలో నెలకోల్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్. దశరథ్, వైస్-చైర్మన్ వాగ్మరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు హెచ్. రవీందర్, అధ్యక్షుడు ఎం. భాస్కర్, ప్రధాన కార్యదర్శి డి. నోమురాజు తదితరులు పాల్గొన్నారు.


# కుల, మతాలతో రాజకీయం చేస్తున్న బిజెపి

### ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** కులం, మతం పేరుతో దేశంలో రాజ కీయాలు నడిపే రాక్షస ప్రవృత్తి గలవారు బిజెపి నాయకులని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆరోపించారు. సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ రాహుల్‌గాంధీ ఇల్లీగల్లీ కన్వర్టెడ్ గాంధీ అని బూర నర్సయ్య దిగజారి వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగదని అన్నారు. రాహుల్‌గాంధీ కులంపైన బిజెపి నాయకులు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారు, రాహుల్‌గాంధీది త్యాగాల కుటుంబమని అన్నారు. దేశం కోసం నెహ్రూ జైలుకు వెళ్లారని, దేశసమగ్రత కోసం రాహుల్‌గాంధీ నానమ్మ ప్రాణం త్యాగం చేశారని, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన అన్నారు. కేంద్ర మంత్రులమనే ఇంగితం కూడా కిషన్‌రెడ్డికి, బండి సంజయ్‌కు లేదని, ఎంత సేపు కులం, మతం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ దేశాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకొందని అన్నారు. గాంధీ కుటుంబంపై బిజెపి నాయకులు విమర్శలు చేయడం దేశ ప్రజలు సమర్థించరని ఆయన అన్నారు.

**బిజెపి కుల, మత రాజకీయాలను తిప్పకొట్టాలి : మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్**

బిజెపి నాయకుల కుల, మత నీచరాజకీయాలను తిప్పికొట్టాలని మహ బూబాబాద్ ఎంపి బలరామ్ నాయక్ పిలుపు నిచ్చారు. బూర నర్సయ్య నిజమైన బిసి అయితే రాహుల్‌గాంధీ కులగణన సమర్థించాలని కోరారు. కులగణనను బిజెపి బిసి నాయకులు విమర్శిస్తూ మాట్లడటం తగదని హితవు చెప్పారు. మహిళలకు రాజకీయంగా రిజర్వేషన్ చట్టసభల్లో కల్పించాలని రాజీవ్‌గాంధీ భావించారు.



తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాల వయసు దాటిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, వీఆర్ఏ వారసుల జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు నాయకత్వంలో వేలాదిమందితో పెద్దఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 సెప్టెంబరు 9న అసెంబ్లీలో వీఆర్ఏలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. హామీలను అమలు చేయాలని వీఆర్ఏలు 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె చేసిన ఫలితంగా గత ముఖ్యమంత్రి వీఆర్ఏ జేఏసీతో చర్చలు జరిపి జీవో నెంబర్ 81, 85లను విడుదల చేసి, 20,555 మంది వీఆర్ఓల్లో 16,758 మంది వీఆర్ఏలను వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులల్లో సర్దుబాటు చేసి, 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబర్ 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయని 15 నెలల నుండి ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇచ్చి, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలనలో నరకం చూస్తున్న ప్రజలు



ఎర్రవల్లిలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

### మతాల పేరుతో డ్రామాలాడుతున్న కాంగ్రెస్, బిజెపి

### ఎర్రవల్లిలో నిర్వహించిన యాగంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**మర్కుక్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మతాల పేరుతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని, ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైన 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు నరకం చూస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. సోమ వారం మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా కెసిఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లిలో పిఏసిఎస్ వైస్‌చైర్మన్ కమ్మరి బాలరాజు, గ్రామ విడిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుదర్శన యాగం, ఆయుష్ హోమం కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవితతోపాటు మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ ఎస్ ముఖ్య నేతలు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. అంతకుముందు వర్ధ రాజ్‌పూర్‌లోని వరద రాజస్వామి దేవాల యం లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి ఎర్రవల్లికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కులమతాలకతీతంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు ప్రజలందరూ జరుపు కున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని, మతాల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపిం చారు. నరేంద్ర మోడీ ఏ కులమైతే మాకేంది, రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేం సంబంధమని, కులమతాల పేరుతో ప్రజలను మోసం చేస్తు న్నారని ఆరోపించారు. కెసిఆర్ జన్మదినాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్నిమతాల ప్రజలు జరుపుకున్నారని, కెసిఆర్ ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థ నలు, పూజలు చేశారని తెలిపారు.

ఈ కార్య క్రమంలో గజ్వేల్ మాజీ ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, బిఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, మాజీ కౌన్సిలర్లు గుంటుకు రాజు, కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, గీసు మల్లేశం, నవీన్, స్వామి, చంద్రం, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# చైనాను శత్రువులా చూడొద్దు.. శ్యామ్‌పిట్రోడా

### అవి ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలు మాత్రమే: కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధి శ్యామ్‌పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలతో సొంతపార్టీ కాంగ్రెస్‌ను తరచూ ఇరుకున పెడుతుంటారు. భారత దేశం చైనాను శతృవులా చూడవద్దని శామ్‌పిట్రోడాఅన్నారు.చైనానుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందన్నారు. ఆ దేశాన్ని గుర్తించి గౌరవించాల్సిన సమయం ఇదేనని ఇకనైనా భారత్ తనవైఖరి మార్చుకుని చైనానుశతృవులా చూడటం మానుకోవాలనిసూచించారు. తొలినుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాలమధ్య శత్రత్వాన్ని




పెంచుతుందని శామ్ పిట్రోడా అన్నారు. చైనాపట్ల మనదేశం తొలినుంచి ఘర్షణాత్మకంగానే ఉంది. మనం అవలంభిస్తున్న విదానం దేశానికి కొత్త శతృవులను తెచ్చిపెడుతోంది. భారత్‌కు సరైన మద్దతు దక్కడంలేదు. ఇప్పటికైనా భారత్ తన వైఖరిని మార్చుకోవాలి. ఇదికేవలం చైనా విషయంలోనే కాదు. ఇతర దేశాలకు కూడావర్తిస్తుంది. అయినా చైనా నుంచి ఏం ముప్పుందో నాకు అర్థంకాలేదు. అమెరికా చైనాను తరచూ శతృవుగా పేర్కొంటూ భారత్‌కు కూడా అదే అలవాటుచేస్తోందని వ్యాఖ్యలుచేసారు.

అభివృద్ధిచెందిన దేశాల్లో వృద్ధిరేటు నెమ్మదిస్తోందని, వృద్ధుల జనాభా పెరుగుతోందని, అభివృద్ధిచెందుతున్నదేశాల్లోయువతరం ఎక్కువ ఉంటున్నారని వీటన్నింటిని పరిశీలించి మనం వ్యవహరించాలని పిట్రోడా అన్నారు. పిట్రోడా వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది.చైనా విషయంలో పిట్రోడా తన వ్యక్తిగత హోదాలో మాత్రమే వ్యాఖ్యలుచేసారని, పార్టీకి ఎలాంటి సంబంధం ఉండదని వెల్లడించింది. విదేశాంగ విధానం, భద్రత ఆర్థికపరంగాచైనా ఇప్పటికీ భారత్‌కు సవాలుగానే ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ వివరించారు.

# ఆధ్యాత్మిక వారసత్వానికి పేరుగాంచిన పెద్దగట్టు

### చారిత్రక సంప్రదాయాల పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం

### సమ్మక్క సారక్క అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర

### సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం

### దూరాజపల్లి జాతరలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సమ్మక్క సారక్క తరువాత దూరాజపలి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు. చరిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలం పెద్దగట్టు మీద జరుగుతున్న లింగమంతుల జాతరను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆలయప్రాంగణంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ నరసయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ16 వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్క ృతి,సంప్రదాయాలను ప్రతిబింబింప చేస్తుందన్నారు.అటువంటి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జరిగేలా రెండేళ్ళకు ఒక మారు జరుగుతు న్నఈ జాతరకు భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతరను పురస్కరించుకుని ఐదు కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి 30 లక్షల పై చిలుకు భక్తులు ఈ పూజలలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగినట్లుగానే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు.ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తుల రాకపోకలతో పాటు వారి అవసరాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టడంతో పాటు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, వైద్య శిబిరాలు, క్యూ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా



అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. "లక్షలాది భక్తులు జాతరకు వచ్చారు, వారికికట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం కలుగ కుండా ఉండేందుకు గానుహైదరాబాదువిజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేశారన్నారు. అదనపు పోలీస్ సిబ్బందితో పాటు పర్యవేక్షణనిమిత్తం సి సి కెమెరాలు ఏర్పాటుచేశారన్నారు .భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. విజయవాడ వెళ్ళే వాహనాలను నర్కట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ మార్గం ద్వారా మళ్లించారు, అలాగే విజయవాడ నుండి హైదరాబాదుకు వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ మార్గం ద్వారా మళ్లించారన్నారు. భారీ వాహనాలను జాతర ప్రాంగణానికి సమీపంలో నిలిపివేయకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్సల నిమిత్తం ప్రత్యేక వైద్య బృందాలతో పాటు అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు మరియు శుభ్రత కోసం ప్రత్యేకించి పారిశుధ్య కార్మికులను నియమించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# అబద్ధాలతో అభివృద్ధిని కనుమరుగు చేయలేరు

### కాంగ్రెస్ సర్కార్‌పై కెసిఆర్ విసుర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 17:** తెలంగాణ పురోగతి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సమయంలో నీళ్లు, నిధులు, నియా మకాలపై తీసుకున్న స్పష్టమైన ప్రణాళికలతోనే అద్భుత ఫలితాలను సాధించామని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఆర్‌బిఐ వంటి సంస్థలు కూడా తెలంగాణ అభివృద్ధిని ప్రశంసిస్తూ ప్రస్తావిస్తున్నాయని ఆయన చెప్పారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఉన్నప్పటికీ అతి తక్కువ సమయంలోనే అన్ని రంగాల్లో ప్రగతి సాధించినట్లు, ఆర్‌బిఐ నివేదికలో స్పష్టంగా పేర్కొనబడిందని కేసీఆర్ వెల్లడించారు.

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో సోమవారం జరిగిన కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా, జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువడిన 'వందేళ్ళ ముందుచూపు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, కేసీఆర్ మాట్లాడుతూ, తెలంగాణను తిరిగి సస్యశ్యామలం చేసి, ఎగువ భూములకు సాగునీరు అందించామన్నారు. పూడిపోయిన చెరువులను తవ్వి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించామన్నారు.ప్రతి గ్రామానికి తాగునీరు అందించటం, ప్రజలకు హామీలు ఇచ్చినంత మాత్రాన కాకుండా, అంతకుమించి సేవలను అందించే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమే అని కేసీఆర్ అన్నారు. చీకట్లో మగ్గిన తెలంగాణకు 24 గంటల విద్యుత్ సరఫరా సాధ్యం చేసి, దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. రైతుబంధు పథకం దేశానికే ఆదర్శమని, తెలంగాణను ధాన్యాగారంగా మార్చినట్లు అన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ప్రతీకగా తెలంగాణ అభివృద్ధిని చూపిస్తున్నామని, 10 ఏళ్లలోనే దేశానికి మోడల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని, ఆర్‌బిఐ నివేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించినట్లు చెప్పారు.

# తలసరి ఆదాయంలో మూడోస్థానం

### తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



సోమవారం సచివాలయంలో తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్) పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:** రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్) పుస్తకాన్ని సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ప్లానింగ్ డైరెక్టర్ షేక్ మీరా తదితరులు ఉన్నారు. ఈ పుస్తకంలో అన్ని శాఖలకు సంబంధించి సమగ్రమైన సమాచారాన్ని పొందుపర్చారు. కీలక రంగాల్లో గణనీయమైన మార్పుల నమోదు, ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో తీసుకున్న నిర్ణయాలతో ఆయా శాఖల్లో గణనీయమైన పురోగతిని సాధించాయి. తెలంగాణలో 2014-15 నుంచి 2023-24 వరకు యావరేజ్ యాన్యువల్ గ్రోత్ రేట్(ఏఏజీఆర్) చూస్తే 14శాతంతో జాతీయ తలసరి ఆదాయంతో పోల్చినప్పుడు 8.7శాతం వృద్ధి రేటును సాధించింది.

ప్రస్తుతం 12.4శాతంతో జాతీయ తలసరి ఆదాయంలో 9శాతం వృద్ధి రేటును సాధించి పర్ క్యాపిటాలో మూడో స్థానంలో కొనసాగుతుంది. 2023-24 జీఎస్ జిడిపిలో 7వ స్థానంలో కొనసాగుతుంది.

**వ్యవసాయ రంగంలో గణనీయమైన పెరుగుదల**

వ్యవసాయ రంగం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుంది. మన రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాలతో కలిపి కీలకంగా 4 ఉపరంగాలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా పంటలు,పశువులు, అటవీ లాగింగ్, ఫిషింగ్, అక్వాకల్చర్ రంగాలు ప్రధానమైనవి. దాదాపు 55శాతం మందికి ఇదే ప్రధాన ఉపాధి వనరుగా ఉంది.

రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల నిష్పత్తిని చూస్తే ప్రస్తుత ధరలు స్థిరంగా మెరుగుపడ్డాయి. కాగా, 2014-15లో 16.3శాతం నుంచి 2022-23లో 18.7శాతం స్థూల విలువలో 155.7శాతం పెరుగుదల నమోదైంది. 2023-24లో వరి ఉత్పత్తి 260.88లక్షల టన్నులకు చేరుకుంది. మిను ములు, పప్పుధాన్యాలు వరుసగా 30.33 లక్షల టన్నులు, 3.61లక్షల లన్నులకు అందించాయి. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 207.93 లక్షల టన్నులుగా ఉంది. రూ.11.581.60 కోట్ల మాఫీతో పంట రుణాల మాఫీ పథకం ద్వారా 16,76,418 మంది రైతులు లబ్దిపొందారు.

# వ్యవసాయ శాఖలో నకిలీ సర్టిఫికెట్లు

### ఇప్పటికే ఏడుగురు ఎక్స్‌టెన్షన్ అధికారుల గుర్తింపు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖలో నకిలీ సర్టిఫికేట్ల దందా నడుస్తోంది. నకిలీ సర్టిఫికెట్లతో పలువురు వ్యవసాయ శాఖలోని వివిధ విభాగాల్లో ఉద్యోగాలు సంపాదించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నకిలీ సర్టిఫికెట్లుతో వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఉన్నతాధికరులు దృష్టిసారించడం సంచలనం కలిగిస్తోంది. ఈ నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంలో ఇప్పటివరకు ఏడుగురు ఉద్యోగుల నకిలీ డిగ్రీలపై అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని గద్వాల జిల్లాలో ఫేక్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొందిన కొందరు అసిస్టెంట్ ఎక్టన్షన్ ఆఫీసర్ల గుట్టు బయటపడింది. వీరు ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయ విద్యను అభ్యసించినట్లు దొంగ డిగ్రీలు సృష్టించుకుని ఉద్యోగాల్లో చేరినట్లు గుర్తించారు. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంపై అధికారికంగా విచారణ జరుగుతోంది. ఇప్పటివరకు ఏడుగురు ఉద్యోగుల నకిలీ డిగ్రీలపై అధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టారు. ఉద్యోగ నియామక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరిగాయన్న కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ భారీ నకిలీ డిగ్రీల స్కామ్ వెనుక ఉన్న ముఠా నాయకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడవుతోంది. నల్గొండ జిల్లా మిర్యాలగూడ కేంద్రంగా ఈ ఫేక్ సర్టిఫికేట్ దందా నడుస్తున్నట్లు గుర్తించారు. వివిధ యూనివర్సిటీల పేరుతో నకిలీ డిగ్రీలు తయారు చేసి, నిరుద్యోగులకు అమ్మే దందా జరుగుతోందని తెలుస్తోంది. పోలీసులు ఇప్పటికే అనేక నకిలీ సర్టిఫికేట్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయ శాఖలో మాత్రమే కాకుండా, ఇతర ప్రభుత్వ శాఖల్లోనూ ఇలాంటి నకిలీ డిగ్రీలు దారితీసే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. త్వరలోనే ఈ కేసులో మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు అంటున్నాయి.

# ఇసుక వాహనాలపై పర్యవేక్షణ పెంచాం..

# అక్రమాలపై వాట్సప్‌లో ఫిర్యాదు చేయొచ్చు

### గనుల శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:** నగరానికి వచ్చే అన్ని మార్గాల్లో ఇసుక వాహనాలపై పర్యవేక్షణ పెంచామని తెలంగాణ గనుల శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్ తెలిపారు, ఫిబ్రవరి 10 నుంచి 1529 వాహనాలను తనిఖీ చేసి 129 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. 131 వాహనాలు సీజ్ చేసి, రూ.26లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణాపై ఇసుక రీచ్‌ల్లో సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామని, ఇసుక అక్రమ రవాణా కట్టడికి జిల్లాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, జిల్లాల్లోని అన్ని రీచ్‌ల్లో కలెక్టర్లు,ఎస్పీలు,ఆర్డీవోల పర్యవేక్షణ ఉంటుంది.గతంలో స్లాట విధానంలో రోజులో 2-3 గంటలే ఇసుక విక్రయాలు ఉండగా, సిఎం ఆదేశాలతో 24 గంటలపాటు ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయం జరుపుతున్నామన్నారు. 25 ఇసుక రీచ్‌ల్లో సీసీ కెమెరాల ద్వారా 24 గంటల పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. రీచ్‌ల్లో పరిస్థితిపై కమాండ్ కంట్రోల్ కేంద్రం, కలెక్టర్ల పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రతి రీచ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, వేబ్రిడ్జి ఉండేలా చూస్తున్నామని, ప్రతి వాహనానికి జిపిఎస్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇసుక అక్రమాలపై వాట్సప్,ఫోన్,వీడియోల ద్వారా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు 98480 94373,70939 14343 అని శ్రీధర్ సూచించారు.

### ట్రేసింగ్ శాతం 91 శాతం పైమాటే

### మహిళా భద్రతా విభాగం చొరవతో తప్పిపోయిన వారిని కనిపెడుతున్న పోలీసులు

# మిస్సింగ్ కేసుల ఛేదనలో పోలీసు రికార్డు


**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** టెక్నాలజిని వాడడంలో దేశంలోనే అగ్రగామిగా వున్న తెలంగాణ పోలీసు విభాగం మిస్సింగ్ కేసుల ఛేదనలో దేశంలోనే కొత్త రికార్డును అందుకుంది. ఒకప్పుడు 20 నుంచి 30 శాతం మిస్సింగ్ కేసుల పరిష్కారం అయితే గొప్పగా చెప్పుకోగా టెక్నాలజి సహాయంతో తెలంగాణ పోలీసులు 91 శాతం పైగా ఫలితాలు సాధించడం ద్వారా ఇతర రాష్ట్రాల పోలీసులకు మార్గదర్శకంగా మారారు. సాంకేతికతను వాడడంతతో పాటు పోలీసుల సమిష్టి కృషి వల్ల ఈ ఘనతను అందుకుందని సిఐడి డిజి శిఖా గోయల్ తెలిపారు. ఈ విషయంలో పోలీసు శాఖకు మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు)తో పాటు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ (ఏహెచ్‌యు) యూనిట్ విభాగాలు సహకరిస్తున్నాయని ఆమె తెలిపారు. మిస్సింగ్ కేసుల ఛేదనలో 2022లో 96.64 శాతం, 2023లో 94.83 శాతం ఫలితాలను అందుకోగా 2024లో 91.12 శాతం ఫలితాలు సాధించింది. దేశ వ్యాప్తంగా వున్న పోలీసు విభాగాలతో పోలిస్తే టి. పోలీసు విభాగానికి అనేక అంశాలలో ప్రత్యేక శైలి వుండడం తెలిసిందే. 2014 వరకు ఉమ్మడి ఎపిలో వున్న టి.పోలీసు విభాగం ప్రత్యేక రాష్ట్రం తరువాత మరింత పురోగమించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో మంచి మార్కులు సాధించడంతో పాటు టెక్నాలజిని వాడడంలో టి. పోలీసులు దేశానికే రోల్‌మాడల్‌గా నిలిచి శహభాష్ అనిపించుకుంటూ ఇప్పుడు మిస్సింగ్ కేసుల ఛేదనలో మె రుగైన ఫలితాలను సాధిస్తోంది. ఒకప్పుడు మిస్సింగ్ కేసుల ఛేధన 50 శాతం లోపేనంటే అతిశయోక్తి కాదు. కొన్ని జిల్లాలలో ఇది 30 శాతం లోపే వుండేది. కానీ గడచిన ఐదారేళ్లుగా మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణిస్తున్న సిఐడి విభాగం, ఈ విభాగానికి తోడుగా వున్న డబ్ల్యుఎస్‌డబ్ల్యు, ఈ విభాగంలో కీలకంగా వున్న ఎహెచ్‌యు సహకారంతో కనిపించకుండా పోయిన వారిని స్వల్ప వ్యవధిలోనే పట్టుకుని అయిన వారికి అప్పగిస్తోంది. దీనికి తోడుగా చిన్న వయస్సులో తప్పిపోయిన వారి ని పదేళ్లు, 15 ఏళ్ల తరువాత వారి ముఖ కవళికలు ఎలా మారివుంటాయనే దానిని నిర్ధారించే కంప్యూటర్ విభాగం సహకారంతో నాలుగైదేళ్ల వయస్సులో కనిపించ కుండా పోయిన వారిని 17 ఏళ్ల నుంచి 20 ఏళ్ల వయస్సులో ఎక్కడో సుదూర ప్రాంతంలో వుండగా గుర్తించి వెతికి పట్టుకుని డిఎన్ఎ పరీక్షలు చేసి మరీ అయిన వా రికి అప్పగిస్తున్న ఉదంతాలు వున్నాయి. వీటికి తోడుగా డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఏడాదిలో రెండు సార్లు వీధి బాలలను గుర్తించేందుకు సాగుతున్న ఆపరేషన్ ముస్కాన్ ఇళ్ల ను ంచి తప్పిపోయిన, పారిపోయిన బాలలను గుర్తించే సాధనంగా మారింది. ఆపరేషన్ ముస్కాన్‌తో ప్రతీయేటా రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు వేల మంది బాలలను గుర్తిస్తు న్న పోలీసులు అందులో ఆచూకీ తెలిసిన వారిని వారి కుటుంబీకులకు అప్పగిస్తుండగా మిగతా వారు దారితప్పకుండా విద్యాబుద్దులు నేర్పించి, ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పనిచేసే హోంలలో చేరుస్తున్నారు. ఇలా హోంలలో చేరుతున్న బాలల బాగోగులను డబ్ల్యుఎస్‌డబ్ల్యు నేరుగా పర్య వేక్షిస్తుండడం గమనార్హం. మిస్సింగ్ కేసుల ఛేధనలో పోలీసులకు ఉపకరిస్తున్న మరో అంశం సిసి కెమెరాలు. గతంలో సిసి కెమెరాలు అందుబాటులో వుండేవి కావు. కానీ నేడు సిసి కెమెరాలతో పాటు సెల్‌ఫోన్లు అందుబాటులో వచ్చాక మిస్సింగ్ కేసుల ఛేధన పోలీసులకు మరింత సులువైందని సిఐడి అధికారులు చెబుతున్నారు. ఇ టీవల కాలంలో సంచలనం రేపిన మిస్సింగ్ కేసుల్లో నిజామాబాద్ జిల్లాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న నలుగురు బాలికల అదృశ్యం. సిసి కెమెరాల ఆధారంగా , బాలికల్లో ఇద్దరి వద్ద వున్న సెల్‌ఫోన్ల ఆధారంగా 24 గంటల్లో వారు ఎక్కడ వున్నారన్నది పోలీసులు తెలుసుకోగలిగారు. ఇదే విధంగా హైదరాబాద్‌లో కనిపించకుం డా పోయిన ఇద్దరు బాలురు యుపిలోని ఓ రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డారు. వీరిని సిసి కెమెరాల ఆధారంగా పట్టుకున్నారు. 2014 ఆగస్టు నెలలో హైదరాబాద్‌లోని పా తబస్తీలో కనిపించకుండా పోయిన 12 ఏళ్ల బాలుడిని పదేళ్ల తరువాత యుపిలోని ప్రయోగరాజ్‌లో ఒక విశ్రాంత ఉపాధ్యాయుడి వద్ద పెరుగుతున్నట్లు గుర్తించి తల్లిద ండ్రులకు అప్పగించారు. దీంతో పాటు 2017 జూలై నెలలో 10, ఎనిమిదేళ్ల వయస్సు కలిగిన ఇద్దరు బాలికలు పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట వద్ద గల తమ ఇంటి పరిసరాలలో ఆడుకుంటూ అదృశ్యం కాగా బెంగళూరులో ఒకరి ఇంట్లో పెరుగుతుండగా ఏడేళ్ల తరువాత గుర్తించారు. మొత్తం మీద తెలంగాణలో మిస్సింగ్ కేసుల ఛేధ న గడచిన కొన్నేళ్ల ఫలితాలను బేరీజు వేశాక 84.09 శాతంగా వుండగా గత ఏడాది ఇది రికార్డు స్థాయిలో 91.12 శాతానికి పెరిగింది. ఈ విషయంలో జాతీయ స గటు 51.1 శాతంగా వుంది.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు తెరదించాలి

### ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

### ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ కుమ్మకు రాజకీయాలు చేస్తున్నారని దీనిలో భాగంగానే గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తన అభ్యర్థిని పోటీలో పెట్టకుండా బీజేపీ అభ్యర్థికి మద్దతు తెలుపుతుందని ఆ రెండు



పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని పట్టణంలోని ఎస్ఎల్ బి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల పరిధిలో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి పట్ట బద్రులందరూవేటు చేయాలన్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండే సాధించింది ఏమీలేదని. ప్రజా పాలన ప్రారంభమైన నాటినుండి రాష్ట్ర ప్రజలకు అనేక రకాలుగా ఫలాలను అందిచిదన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ప్రభుత్వంపై తప్పుడువిమర్శలు చేసిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన విధంగా ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థికి కూడా అధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను నిరుద్యోగ యువత కోసం అండగా ఉంటానని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అండగా ఉంటానాని అన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా ఉంటారని ఆయన అన్నారు.

సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అధ్యక్షత వహించగా ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచె, వైనాల రాజు, ఎరుకల ప్రవీణ్, ఐలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# ఈ వేసవిలో తప్పని నీటి ఎద్దడి!

### పలు జిల్లాల్లో దారుణ పరిస్థితులు

### పడిపోతున్న నీటి మట్టాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో వేసవి కాలం ప్రారంభం కాకుండా భూగర్భ జలాలకు ముప్ప వాటిల్లుతోంది. ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతుండటంతో ఇదే సమయంలో కరెంట్, నీటి వాడకం కూడా ఎక్కువైంది. అయితే ఈసారి రాష్ట్రంలో నీటి ఎద్దడి తప్పేలా లేదు. తెలంగాణలో భూగర్భ జలాలు భారీగా పడిపోతు న్నాయి. కొన్ని జిల్లాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రాష్ట్రంలో భూగర్భ జలాలు గత కొన్ని నెలలుగా గణనీయంగా తగ్గుముఖం పట్టాయని భూగర్భ జల శాఖ తాజా నివేదిక ద్వారా వెల్లడైంది. కొన్ని జిల్లాల్లో భూగర్భ జలాలు రెండు మీటర్లు అంతకంటే ఎక్కువగా పడిపోయాయి.

ఏడాది క్రితం వరకు రాష్ట్రంలో భూగర్భ జలాలు పైపైనే ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో భూగర్భజల మట్టాలు 2.88 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బీసీఎం) మేర తగ్గినట్లు తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా తాగు నీరు, సాగునీరు, పారిశ్రామిక ప్రయోజనాల కోసం నీటికి డిమాండ్ పెరగటంతో భూగర్భ జల లభ్యతలో తగ్గుదల పెరిగిందని చెబుతున్నారు. దీనికి తోడు సరిపడా వర్షపాతం లేదు.

కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినా, మరి కొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భూగర్భ జల వనరులు తగ్గినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోపక్క నీటి ఎద్దడి కారణంగా ఇప్పటికే రైతులు బోర్ బావులను తవ్వడానికి సిద్ధపడుతున్నారు. కొత్తగా వేసిన బోర్ బావుల సంఖ్య ఇప్పటికే ఉన్న బోర్ బావుల సంఖ్యకు రెండు శాతం పెరగవచ్చునని అధికారుల అంచనా. ఇక రాష్ట్రంలోనే భువనగిరి జిల్లాలో అత్యధికంగా 2.71 మీటర్లు నీటి మట్టం తగ్గిందని అధికారులు చెప్పారు. మల్కాజిగిరి జిల్లాలో 1.97 మీటర్లు, రంగారెడ్డి జిల్లాలో 1.47 మీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 0.72 మీటర్లు నీటి మట్టం తగ్గిందని చెప్పారు. కాగా, హైదరాబాద్లోనూ దాదాపు చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. నగరంలో భూగర్భ జలాలు తగ్గాయని నివేదికల ద్వారా వెల్లడింది. దీంతో నగరవాసుల్లో టెన్షన్ మెదలైంది.

ఇప్పటికే వేసవి ప్రారంభం కావటం, ఎండలు ముదురుతుండటంతో భవిష్యత్తు ఎలా ఉంటుందోనన్న ఆందోళన నగరవాసుల్లో మెదలైంది. ఈ నేపథ్యంలో నీటి వాడకం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరం మేరకే నీటిని పొదుపుగా వాడుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

# నాగచైతన్యకు 'తండేల్' బిగ్గెస్ట్ హిట్

యువ సామ్రాట్ నాగ చైతన్య లేటెస్ట్ సెన్సేషన్ తండేల్ బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. 100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరైన అతని మొదటి చిత్రంగా నిలిచింది. చందూమొండేటి దర్శకత్వం వహించి, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన తండేల్ నాగ చైతన్యకు బిగ్గెస్ట్ హిట్.

ఫిబ్రవరిలో ఆఫ్ సీజన్ విడుదలైనప్పటికీ, ఆదివారాలు తప్ప, పెద్ద సెలవులు లేనప్పటికీ, ఈ చిత్రం ఫుట్ ఫాల్స్ అద్భుతంగా వున్నాయి. అలాగే ఈ చిత్రం హెచ్‌డి వెర్షన్ విడుదలైన మొదటి రోజే లీక్ అయినప్పుడు పైరసీ ఆందోళనలు పెద్ద ఎత్తున తలెత్తాయి. అయితే అలాంటి అవాంతరాలని కూడా దాటుకొని వందకోట్ల క్లబ్ లో చేరడం మామూలు విషయం కాదు. తండేల్ ఇప్పుడు బిగ్ మైల్ స్టోన్‌ని దాటింది, సెకండ్ వీక్ ముగియకముందే, ఓవర్సిసిస్ ఎర్నింగ్‌లో ఒక మిలియన్ డాలర్లు దాటింది. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా వసూలు సాధించింది. ఈ చిత్రం డొమస్టిక్ మార్కెట్లో అద్భుతంగా రాణించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌కు లాభ దాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్‌ఈవెన్ అయి లాభాలు తెచ్చిపెట్టింది. నాగ చైతన్య ఈ ప్రాజెక్ట్ కోసం అహర్నిశలు కష్ట పడ్డారు. పాత్ర కోసం కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. తండేల్ విజయం అక్కినేని అభిమానులకు గొప్ప ఆనందాన్ని తెచ్చిపెట్టింది. తమ అభిమాన హీరో ఈ అద్భుతమైన విజయాన్ని సాధించడం చూసి వారు సంతోషిస్తున్నారు. నిర్మాత బన్నీవాసు ఈ సినిమా వందకోట్ల క్లబ్ లో చేరుందని ముందే నమ్మకంగా చెప్పారు. చెప్పినట్లే సినిమా వందకోట్ల క్లబ్‌లో చేరింది. మూవీ ప్రజెంటర్ అల్లు అరవింద్ మొదటి నుంచి ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ అవుతుందని చెప్పారు. ఆ మాటని ఆడియన్స్ కూడా ప్రూవ్ చేశారు. గీతా ఆర్ట్స్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది తండేల్. ఆదివారం అదిరిపోయే బుకింగ్స్‌తో బుక్‌మైషోలో ట్రెండింగ్‌లో వుంది తండేల్.



# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ప్రి రిలీజ్ ఈవెంట్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబోలో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఓరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు డైరెక్టర్ హరీష్ శంకర్, సాయి రాజేష్, కిషోర్ తిరుమల వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ, 'తెలుగులో ప్రదీప్ రంగనాథన్ అద్భుతంగా మాట్లాడారు. ఒకసారి హీరోని మనం సొంతం చేసుకుంటే.. ఆ హీరో ఏం చేసినా మనకు చాలా నచ్చేస్తుంది. ఇప్పుడు ప్రదీప్ అలాంటి ఇమేజ్‌ను ఇక్కడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రదీప్‌ని సినిమా సినిమాకి గ్యాప్ ఇవ్వొద్దని కోరుకుంటున్నాను. అశ్వత్ మారిముత్తు అద్భుతమైన దర్శకుడు. ట్రైలర్ కట్ చూస్తేనే ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందనిపిస్తోంది. తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ఓ బ్రాండ్. టాలెంట్ హంట్‌లో మైత్రి రవి గారు చాలా ముందుంటారు. తెలుగులో మైత్రి ఎలానో.. తమిళంలో ఏజీఎస్ అలా ఉంటుంది. ఎప్పుడూ కొత్త కంటెంట్, కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తుంటారు. ఎస్ కే ఎన్ మాట్లాడిన తరువాత మనం మాట్లాడటానికి ఏం ఉండదు. ఈ సినిమాకు తెలుగు డైలాగ్స్ బాగా రాశారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రాన్ని నేను ఫస్ట్ డే ఫస్ట్ షో చూస్తాను. ఈ మూవీని అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ, 'లవ్ టుడే టైంలో ఇక్కడకు వచ్చినప్పుడు అందరికీ మాట ఇచ్చా. నెక్స్ట్ టైం ఇక్కడకు వచ్చినప్పుడు తెలుగులోనే మాట్లాడతా అని చెప్పా. అందుకే ఇప్పుడు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నాను. మాటిస్తే చేస్తామా? లేదా? అన్న దానికంటే.. అసలు ప్రయత్నించామా? లేదా? అన్నదే ముఖ్యం. అదే మా డ్రాగన్ చిత్రం. ఓ మామూలు అబ్బాయి.. జీవితంలో ముందుకు వెళ్లాలని చేసే ప్రయత్నమే మా డ్రాగన్ అన్నారు. చిత్ర దర్శకుడు అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ.. 'తెలుగు ఆడియెన్స్ నిన్ను ఎక్కువగా ప్రేమిస్తారు.. నువ్వు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నించు అని ప్రదీప్‌కు చెప్పాను. ఈరోజు ఆయన ఈవెంట్‌లో అద్భుతంగా మాట్లాడారు. అలాంటి డెడికేషన్ ఉంది కాబట్టే ప్రదీప్ ఈ స్థాయికి వచ్చాడు. ఏజీఎస్ అనేది నాకు హోం బ్యానర్. నెక్స్ట్ చిత్రాన్ని వాళ్ల బ్యానర్‌లోనే చేస్తున్నాను.



# 'మదరాసి' టైటిల్ గ్లింప్స్ విడుదల

శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మదరాసి. శివకార్తికేయన్ అమరన్‌తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది. శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా, ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్‌ప్యాక్డ్ గ్లింప్స్‌తో ఈ చిత్రం టైటిల్ మదరాసిని రివిల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్‌ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హైక్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి, రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు. తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్‌తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్సయిటింగ్ యాక్షన్‌ప్యాక్డ్ కథను చూపించబోతున్నారని గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది. హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్‌ప్రాజెక్ట్, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు. టైటిల్ రివీల్, గ్లింప్స్ ఈ హైప్రొఫైల్ ప్రాజెక్ట్ కోసం ఎక్సయిట్మెంట్ పెంచాయి.



# 'హరిహర వీరమల్లు' ఫస్ట్ లుక్ పోస్టర్

పి పి ఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్ అండ్ యూత్ ఫుల్ ఎంటర్టైనర్ కాల గమనం. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ, ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితులు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లాడుతూ, లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి ఎండింగ్‌లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం. అలాగే మా ఈ కార్యక్రమంలో సహకరించిన మోహన్ గౌడ్‌కి, దయాల కెనడి బోస్, దొడ్ల చిన్నారావు, పిల్లెం రామారావుకి, కాప శ్రీనివాస రావుకి, మూల్పూరి లక్ష్మణ స్వామికి, నత్తా నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. హీరో రాజా మాట్లాడుతూ, ఏయం రత్నం లాంటిగొప్ప నిర్మాత చేతుల మీదుగా మా చిత్రం ఫస్ట్ లుక్ ఆవిష్కరించడం సంతోషంగా ఉంది. నాలాంటి అప్ కమింగ్ యాక్టర్స్‌కి ఆయన ఒక ఇన్స్పిరేషన్.



# 'ఇట్స్ ఓకే గురు' నుంచి లిరికల్ సాంగ్

చరణ్ సాయి, ఉషశ్రీ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న సినిమా "ఇట్స్ ఓకే గురు". ఈ చిత్రాన్ని వండర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మణికంఠ ఎం రూపొందిస్తున్నారు. త్వరలో ఇట్స్ ఓకే గురు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి నిలవదే నిలవదే.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నిలవదే నిలవదే.. పాటను సంగీత దర్శకుడు మోహిత్ రెహ్మానియక్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, లక్ష్మీ ప్రియాంక ఫీల్ గుడ్ లిరిక్స్ రాశారు. సిద్ధార్థ్ మీనన్ ఆకట్టుకునేలా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే నిలవదే నిలవదే.. ఎదురుగా నా మది..తపన తెరచాటులో..తగని ఆరాటమే, రెండై ఉన్న ప్రాణాలే ఒకటయ్యాయిలా, నీతో ఉన్న కాలాలే మధురమే.. అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగుతుందీ పాట. నటీనటులు: చరణ్ సాయి, ఉష శ్రీ, సుధాకర్ కోమాకుల తదితరులు. టెక్నికల్ టీమ్: డీవోపీ, ఎడిటర్ సన్నీ.డి, మ్యూజిక్ మోహిత్ రెహ్మానియక్, బీజీఎం ఎ.జె. ప్రియన్ డైలాగ్స్: కడలి సత్య నారాయణ, చైతన్య, లిరిక్స్: లక్ష్మీ ప్రియాంక, రాహుల్ రెడిన్ఫినిటీ, ప్రణవ్ చాగంటి, బ్యానర్: వండర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ పీఆర్ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), నిర్మాతలు: సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్, దర్శకత్వం మణికంఠ.ఎం.



# మార్చి 14న 'దిల్ రూబా' రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా" మార్చి 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తు న్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్‌కు రావాల్సిన "దిల్ రూబా" సినిమా బెటర్ ఔట్ పుట్ కోసం పోస్ట్ పోన్ అయ్యింది. మార్చి 14న ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రమోషనల్ కంటెంట్‌తో "దిల్ రూబా" మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. "క" మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత కిరణ్ అబ్బ వరం మంచి ఫామ్ లోకి వచ్చారు. ఈ నేపథ్యంలో "దిల్ రూబా" సినిమాపై అన్ని వర్గాల ప్రేక్షకుల్లో హై ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. నటీనటులు: కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్, తదితరులు. టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) అండ్ దుడ్డి శ్రీను. ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, ఎడిటర్: ప్రవీణ్.కేఎల్ సినిమాటోగ్రఫీ:డానియేల్ విశ్వాస్.





శ్రీలీల నయా లుక్

# ముగ్గురు సూపర్ స్టార్స్‌తో రష్మిక మందన్న



నేషనల్ క్రష్ రష్మిక మందన్న పాన్ ఇండియా స్థాయిలో సాధిస్తున్న విజయాలు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ఈ విజయాలతో బాలీవుడ్ హీరోయిన్స్‌ను మించిన క్రేజ్ సొంతం చేసుకుంటోంది రష్మిక. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకుంటూ హీరోయిన్‌గా నెంబర్ వన్ పొజిషన్‌కు వెళ్లింది. ఆమె రీసెంట్‌గా మూడు బిగ్గెస్ట్ హిట్స్ దక్కించుకుంది. రణ్ బీర్ కపూర్ సరసన నటించిన యానిమల్, అల్లు అర్జున్‌కు జోడీగా చేసిన పుష్ప 2, వికీ కౌశల్‌తో కలిసి నటించిన ఛావా ఘన విజయాలు సాధించాయి. ఈ మూడు చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకుంది రష్మిక మందన్న. ముగ్గురు స్టార్ హీరోలతో మూడు బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన రష్మికకు సోషల్ మీడియాలో అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. ఈ సక్సెస్‌లు కొనసాగిస్తూ ప్రస్తుతం తన క్రేజీ లైనప్ కంటిన్యూ చేస్తోంది రష్మిక. సల్మాన్ ఖాన్ సరసన సికిందర్, నాగార్జున, ధనుష్ హీరోలుగా దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలతోతో పాటు ది గర్ల్ ఫ్రెండ్ మూవీలో నటిస్తోంది.

# 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' మీట్ ది ప్రెస్

పా పాండి, రాయన్ వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకుఅంతా కోపమా' అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి విడుదల చేస్తోంది. ఈక్రమంలో చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. జాన్వీ నారంగ్ మాట్లాడుతూ, 'మేం ఓ కొత్త లవ్ స్టోరీతో రాబోతున్నాము. 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' ఫిబ్రవరి 21న అందరి ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేసే అవకాశాన్ని ఇచ్చిన ధనుష్‌కి థాంక్స్. ఈ చిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను' అని అన్నారు. అనికా సురేంద్రన్ మాట్లాడుతూ, 'మా చిత్రం ఫిబ్రవరి 21న రాబోతోంది. అందరూ మా సినిమాను చూసి సపోర్ట్ చేయండి. మా చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్న ఏషియన్, సురేష్‌కు థాంక్స్' అని అన్నారు. నటి రబియా మాట్లాడుతూ, 'ఈ చిత్రంతోనే నేను ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నాను. సినిమాను ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. మేం అందరం కొత్త వాళ్లమే. ఈ సినిమాను అందరూ ఆదరించండి. ఫిబ్రవరి 21న థియేటర్లోకి మేం అంతా రాబోతోన్నామ'ని అన్నారు. వెంకటేష్‌మీనన్ మాట్లాడుతూ, 'ఫిబ్రవరి 21న మా చిత్రం రిలీజ్ కాబోతోంది. మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. రమ్య రంగనాథన్ మాట్లాడుతూ, 'నాకు తెలుగు ఎక్కువగా రాదు. ఈ మూవీతోనే నేను తెరకు పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా ప్రమోషన్స్‌కు హైదరాబాద్ రావడం ఆనందంగా ఉంది. మా సినిమాను ఫిబ్రవరి 21న థియేటర్లో చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. పవిష్ మాట్లాడుతూ, 'వెంకీ అట్లూరి వల్లే నేను కెమెరా ముందుకు రాగలిగాను. మా చిత్రం ఫిబ్రవరి 21న రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.



# గడ్డి గులాబీతో ఆదాయం

**పూల వ్యాపారమవగానే గులాబీ, ఢిల్లీ, చామంతి... కొన్నిసార్లు చాలా ఖరీదైన పూలూ గుర్తొస్తాయి. కానీ గడ్డి గులాబీతోనూ సంపాదించొచ్చని ఊహించగలమా? అదే చేస్తోంది. పార్వతీ మోహనమ్!**



పార్వతి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. పనిదినాల్లో పడిన కష్ట మంతటినీ వారంతా ఇంటిదగ్గర పూలను చూడగానే మర్చిపోయేది. ఈమెది కేరళలోని ముహమ్మ గ్రామ్, ఉద్యోగమేమో కొచ్చిలో తనకి పోచ్యులకు (గడ్డి గులాబీ)లంటే ప్రాణం. ఎక్కడ భిన్నరకాలున్నాయన్నా తెచ్చేసుకునేది. వాటిని ఏకంగా అర ఎకరంలో పెంచేది ప్రతివారం ఇంటికి రావడం... ఆ వారంలో తన మొక్కలు ఎంత పెరిగాయో చూసుకుంటే ఒత్తికంతా ఎవరో తీసేసినట్టుగానే పోతుందట. ఈ అభిరుచి మొదలయ్యింది. లాన్‌లోనే పీజీ చదువుతుండగా, కాలేజీ మూత పడింది. ఆన్‌లైన్‌లో తరగతులకు హాజరవుతూ ఖాళీ సమయంలో తనకు నచ్చిన గడ్డిగులాబీను సేకరించడం మొదలు పెట్టిందట. తొలిరోజుల్లో 30 రకాలను సేకరిం చింది. వాటి ఫొటోలను ఫేస్ బుక్‌లో పంచుకుంటోంటే గార్డెనింగ్ గ్రూప్ సభ్యులు చాలామంది మాకూ కావాలని సంప్రదించడం మొదలుపెట్టారు. దీన్ని వ్యాపారంగా మార్చుకుంటే ఎలా ఉంటుంది అని ఆలోచించిన పార్వతి చిన్న కుండీల్లో మొక్కలను ఉంచి, అమ్మకానికి పెట్టింది. ఆర్డర్లు మొదలయ్యాయి. తన వ్యాపారం గురించి ఎవరో



యూట్యూబర్ పోస్టు పెడితే వైరలైంది. దీనితో ఆర్డర్లు పెరిగాయి. ఎలాగూ ఆదాయం వస్తోంది కదా... మరిన్ని రకాలను తెప్పించుకుంటూ వెళ్లింది. అలా ఇప్పుడు తన దగ్గర 300 రకాల గడ్డి గులాబీ లేదా నాచు పూల మొక్కలు ఉన్నాయి. వీటిలో థాయ్‌లాండ్ బ్రెజిల్ నుంచి తెప్పించుకున్నవి ఉన్నాయి. వాట రేటు పెంచుతూ... కుండీల్లో అమ్ముతూ ఆదాయాన్ని పొందుతోంది. నెలకు వీటిద్వారా కనీసం రూ. లక్షకుపైగా రాబడి పొందుతోంది. ఉద్యోగం చేస్తూనే దీన్నీ నిర్వహిస్తోంది. అభిరుచిని ఆదాయంగా మలుచుకున్న 23 ఏళ్ల పార్వతి ఆలోచన భలేగుంది! □

# రన్‌టైలర్.. కోట్లలో వ్యాపారం..



**అబ్బా టైలర్ 'ఫోన్ ఎత్తట్లేడు' 'వేడుక దగ్గర పడుతోంది ఇంకా దుస్తులు కుట్టడం అవ్వలేదు' డ్రెస్... పెట్టడం కోసం ఎన్నిసార్లు తిరగాల్సి వస్తోందో... దుస్తులు కుట్టించుకునే అమ్మాయిల నుంచి తరచూ వినపడే మాటలే ఇవి. టైలరింగ్‌పరంగా ఎదురయ్యే ఇలాంటి సనుస్యలన్నింటికీ చెక్ పెట్టాలనుకున్నారు అనమాయ రెడ్డి అలా తీసుకొచ్చిన 'రన్ టైలర్' తక్కువ వ్యవధిలోనే రూ. కోట్ల సంస్థగా తీర్చిదిద్దారు. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..**

ఒకరు చెప్పింది కాదు... ఏదైనా సొంతంగా చేయాలన్నది నా తత్వం. మాది కడప. వ్యాపార స్థలమే... కాకపోతే సంప్రదాయ కుటుంబం. అమ్మాయిలను త్వరగా బయటికి పంపేవాళ్లు కాదు. నాకేమో ప్రపంచాన్ని చూడాలి. సొంతంగా ఏదైనా చేయాలని ఉండేది. ఉన్నత చదువులు నాకా అవకాశాన్నిచ్చాయి. వ్యాపారాలకు సంబంధించి ఎక్కడ మీటింగ్‌లున్నా వెళ్లిపోయేదాన్ని, ట్యూషన్లు చెప్పా, ఎంబీఏ చదువుతున్నప్పుడు మార్కెటింగ్ కూడా చేశా, చివరికి మనసు వ్యాపారం వైపే మళ్లింది. పెళ్లయ్యాక హైదరాబాద్‌లో స్థిరపడ్డా. ఇక్కడే డేకర్, హోమ్ రెస్టారెంట్, వెల్నెస్ సంస్థ,.. ఇలా ఒక్కొక్కటి ప్రయత్నిస్తూ వచ్చా. కానీ విజయం సాధించలేక పోయా, టెక్నాలజీతో ఫుడ్, ట్రావెలింగ్ వంటి పరిశ్రమలెన్నో అప్‌డేట్ అయ్యాయి. అలా నేనూ ఈసారి ఏదైనా కొత్తగా ప్రయత్నించాల నుకుంటున్నా.

**ఆమె దారి మార్చింది:** ఏం చేయాలా అని ఆలోచిస్తున్నప్పుడు... మా పనిమనిషి ఓరోజు పెద్ద కవర్తో రావడం గమనించా. ఆమెని అడిగితే 'నేను ఇంటిపనితోపాటు జాకెట్లూ కుడతాను. సీజన్‌లో రూ.40 వేల వరకూ సంపాదిస్తా'నంటే ఆశ్చర్యమేసింది. కూర్చోబెట్టి సీజన్, అన్సీజన్ ఏంటని అడిగా తను చెప్పిన విషయాలు నాకు ఆసక్తిగా తోచాయి. దీంతో హైదరాబాద్, ఢిల్లీ సహా భిన్న నగరాల్లో చిన్నా పెద్దా టైలర్లందరి దగ్గరికి వెళ్లా, కస్టమర్ల ఇబ్బందులు, టైలర్ల సమన్వయ లోపమే కాదు... కొందరు నైపుణ్యమున్నా ఎదగలేక పోవడం గమనించాక ఈ రంగంలో అడుగుపెట్టాలనుకున్నా, 2022లో 'రన్ టైలర్' మొదలు పెట్టా, మొదట్లో నేనూ అందరిలాగే టైలరింగ్ సేవలే అందించా. 2023లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాక స్టిచింగ్ సంస్థనే ఉండకూడదు. డిజిటల్ అగ్రిగేటర్‌గా మారాలి అనుకున్నా. ఇదే నా టర్నింగ్ పాయింట్. ముందు ఒక క్యారవ్యాన్ తీసుకుని కమ్యూనిటీలకు వెళ్లేవాళ్లం. ఇళ్ల నుంచి దుస్తులు తీసుకొచ్చి కుట్టి, తిరిగిచ్చేవాళ్లం. తరువాత సైట్ ఏర్పాటుకు సౌకర్యాలు వెబ్‌సైట్. ఆల్టరేషన్, సాదా బ్లవుజులు చిన్న టేబుల్ ఇస్తే ఇంట్లోనే కుట్టిస్తాం. స్టోన్ వర్క్, పెద్ద అలంకరణ దుస్తులు. అవుట్లెట్కి తీసుకెళ్తాం కుట్టాక ఆల్టరేషన్ అక్కడికక్కడే చేస్తాం. ఇంటికే వచ్చి కుట్టివ్వ ఆలోచనకి సోషల్మీడియాలో ఆదరణ వచ్చింది. దాంతో వేలమందికి చేరువయ్యాం. కొని బొటిక్‌లను అన్‌బోర్డ్ చేసుకున్నాం. ఫ్రాంచైజీలనూ ఇస్తున్నాం. వాళ్లకి సాంకేతిక అంశాల్లో, వనరులపరంగా సాయమందిస్తాం. రూ.2.5 కోట్లు పెట్టుబడి పెట్టా. నెలల్లో రూ.100కోట్ల వ్యాపారంగా మారబోతున్నాం. త్వరలో యాప్‌ని అందుబాటులోకి తేబోతున్నాం.

**పట్టించుకోవద్దు....** మొదట్లో వైఫల్యాలు వచ్చినప్పుడు నాపై నాకే సందేహంమొచ్చింది. కానీ ఈసారి గట్టిగా ప్రయత్నించాలని చాలా కష్టపడ్డా. మనమేదైనా గట్టిగా ప్రయత్నించే ప్రకృతీ సాయపడు. అయితే మధ్యలో ఆపకూడదు. ఒకప్పుడు నేనూ సాధారణ మహిళనే విజయవంతమైన వాళ్ల బ్యాలెన్స్ చేసుకుంటారు. అవరోధాలు ఎదురైనప్పుడు ఎలా అధిగమిస్తారో గమనిస్తూ నన్ను నేను మార్చుకున్నా. వినయ్ మహేశ్వరి అని ఇండియా టీవీ సీఈఓ నాకు మెంటా మీటింగ్లు, పనితో నిల్వ ఉంటా. బాబు ఇబ్బంది పడకూడదనీ, ముఖ్యంగా వాడు ఎవడా ఆధారపడకూడదనీ వంట, సొంతంగా హోమ్ వర్క్ చేయడం నేర్పించా. ఇది అమ్మ కల సాదించడానికి కష్టపడుతోంది. అర్థం చేసుకోమని మాత్రం చెప్పా. అమ్మాయిలకి చెప్పేదొకటే మీరు చేసేది సరైనదైతే చేసుకుంటూ వెళ్లండి. ఎప్పుడైనా కలని బయట పెట్టినప్పుడు అర్థం కొందరు వద్దంటారు. విఫలమవు తామేమోనని కొందరు నెగెటివ్‌గా చెబుతున్నారు. అలాంటప్పు చెప్పకపోవడమే మేలంటాను. ఇక, ఇబ్బందు లంటారా... ఇంట్లో ఉన్నా వస్తాయి. □

# పెంపకాలు పలు రకాలు !

అమ్మాయి గుమ్మం దాటడానికి భయపడతాడు. పొరుగింటి పిల్లాడేమో స్వేచ్ఛగా మనసుకు నచ్చింది చేస్తుంటాడు. ఇక ఎదురింటి పిల్లాడు రాము ఎప్పుడూ ఏదో కోల్పోయినట్లు దిగులుగా ఉంటాడు. ఇదంతా తల్లిదండ్రులు పెంపక ప్రభావమే అంటున్నారు. నిపుణులు. పెంపకాలు పలురకాలనీ, ఏ రకమైనదైతే పిల్లలు మంచి వ్యక్తిత్వం ఉన్నవారిగా ఎదుగుతారో చెబుతున్నారు.



మీకేం తెలియదు. చెప్పినట్లు వినండి. బాగుపడతారు అంటూ పిల్లలను దారిలో పెడుతున్నామనుకుంటారు కొందరు తల్లిదండ్రులు, ఈ 'అధికారపూర్వకమైన పెంపకంలో పిల్లలకంటూ సొంత నిర్ణయం, అభిప్రాయం ఉండదు. అమ్మానాన్న చెప్పినదాన్ని శిరసావహిస్తూ, ఆ మార్గంలోనే నడవాలి. ఈ రకమైన పెంపకంలో కొన్నిసార్లు పిల్లలపట్ల తల్లిదండ్రులు నిరంకుశత్వంతో ప్రవర్తిస్తారు. ఆంక్షలతో పెరగడంవల్ల పిల్లలు తమలోని భావోద్వేగాలను వ్యక్తీకరించలేకపోతారు. ఇది క్రమేపీ వాళ్లను కుంగుబాటుకు గురిచేస్తుంది. అలాగే తమకంటూ అభిరుచి లేదా మనసుకు నచ్చిన కెరియర్ను ఎంచుకునే స్వేచ్ఛ లేకపోవడంతో స్వీయ నిర్ణయాలు తీసుకునే సామర్థం కొరవడుతుంది. నచ్చిన పని చేయలేకపోయామనే నిరాశ, నిస్పృహాలకు భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో గురవుతారు.

**నిరక్ష్యధ్లోరణితో.....** ఈ రకమైన పెంపకంలో పెద్దవాళ్లు పిల్లలపట్ల శ్రద్ధవహించరు. వాళ్ల అవసరాలు తీర్చడంతో తమ బాధ్యత తీరిందనుకుంటారు. పిల్లల కోసం సమయాన్ని కేటాయించి వాళ్ల ఆలోచనలను పంచుకోవాలని తల్లిదండ్రులకు అనిపించదు. దీంతో పిల్లలు ఒత్తిడి, ఆందోళనలకు లోనవుతారు. ఒంటరితనానికి గురవుతారు. హైపర్యాక్టివ్గా ఉంటూ తీవ్ర కోపం, నిరక్ష్యధ్లోరణి, అవిదేయత ప్రదర్శిస్తారు. చదువులో వెనకబడతారు. జీవన నైపుణ్యాలు కొరవడతాయి. ముఖ్యంగా భావోద్వేగాల నియంత్రణ ఉండదు. మానవ సంబంధాలను మెరుగు పరచు కోలేరు. అడిగిన దానికల్లా ఒకే చెబుతూ, నీ ఇష్టమొచ్చినట్లు చేయి అంటూ పూర్తి స్వేచ్ఛనిచ్చే తల్లిదండ్రుల వల్ల కూడా పిల్లలు మంచి భవిష్యత్తును పొందలేరు. బాల్యం నుంచి సరైన మార్గదర్శకం చేస్తూ, వాళ్ల అభిరుచులను గుర్తించి ప్రోత్సహించాలి. పిల్లల కోసంప్రత్యేకంగా సమ యాన్ని కేటాయించి భావోద్వేగాలను సమన్వయం చేయడంనేర్పాలి. స్ఫూర్తి కథనాలతో పిల్లల్లో లక్ష్యాలను నింపాలి. జాలి, దయ, ప్రేమ పిల్లలపై చూపి స్తేనే, తిరిగి అది ఇత రుల కు వాళ్లు అందిం చగలుగు తారు. అప్పుడేవాళ్లలో ఆరోగ్యకరమైన ఎదుగుదల కనిపి స్తుంది. □

# ఆసుపత్రి నుంచే సాధించింది

**ఆసుపత్రినుంచేసాధించింది. కూర్చొని తదేకంగా సన్నద్ధమవుతోందా అమ్మాయి. అమ్మ, నాన్న, అక్క... చదివింది చాల్లే... ఇక రెస్ట్ తీసుకోమంటున్నారు. మధురిమ వైద్య మాత్రం 'ఇంకొంచెం సేపే' అంటోంది కానీ పుస్తకం వదలడమే ఆమె లక్ష్యం డాక్టర్ అవ్వడం మరి. తనెక్కడ నీరసపడుతుందో అని మిగతా భయం.** అంతలా కష్టపడింది కాబట్టే నీట్లో ర్యాంకు పునాది. అది విన్న క్షణం ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందభాష్పాలు. మధురిమ అంతలా చదివింది. తరగతి గదిలో ఇంట్లోనో కాదు.



ఆసుపత్రి బెడ్డు మీద ఆమెకు అరుదైన రక్త క్యాన్సర్. అది కూడా స్టేజ్ 4-12 ఏళ్ల వయసులో బయటపడింది. ఈమెది త్రిపుర దగ్గర చిన్నపల్లె. క్యాన్సరని తెలిశాక ముంబయి ఆసుపత్రే ఇలా అయింది. కీమో థెరపీ, రేడియేషన్, బోన్మ్రో ట్రాన్స్ ప్లాంటేషన్.... ఇలా ఎన్నో చికిత్సలు, ఆసుపత్రిలో స్నేహితులను మాత్రమే మిస్ అయ్యేది మధురిమ. కానీ చదువులో వెనకబడలేదు. పదిలో 96, ఇంటర్లో 91 సీట్లలో 87 పర్సంటైల్ ఉంది. ఇన్ని చికిత్సల మధ్య శరీరం సహకరించేది కాదు. ఇమ్యూనిటీ తగ్గి పదే పదే అనారోగ్యాల పాలయ్యేది. అయినా పట్టు వదలలేదు మధురిమ ఆలైన్ తరగతులకు హాజరు అయ్యేది. స్టడీమెటీరియళ్లను తెప్పించుకుని చదివేది. తన కష్టం ఫలించింది. 'చిన్నప్పుడు ఒక టీచర్' నీవంతు నువ్వు ప్రయత్నించు... ఫలితం అదే వస్తుంది' అన్న మాటలు నా మనసులో నాటుకు పోయాయి. అందుకే ప్రయత్నించు. అమ్మా నాన్నలు, అక్క తోడు నిలిచారు. నేనీరోజు బతికున్నా నంటే డాక్టర్లే కారణం. అందుకే ఆ రంగంలోకి అడుగు పెట్టి అందరికీ సాయ పడాలన్నది నా కోరిక అంటోంది మధురిమ. జీవితంలో ఒడుదొడుకులు సహజం. అలాంటప్పుడు కాస్త విరామం తీసుకోండి తిరిగి శక్తి పుంజుకుని ప్రయత్నిస్తే విజయం ఖాయమన్న సలహా ఇస్తోంది. □

# బ్రేక్ ఫాస్ట్ చేస్తున్నారా !

**కర్ణుడి చావుకి చాలా కారణాలున్నట్లే మహిళలు బ్రేక్ ఫాస్ట్** చేయకపోవ డానికి కారణాలు బోలెడు. సమయం సరిపోక, అనలిటిక బరువు పెరుగుతామని, ఏం తినాలో తేల్చుకోలేని అలవాటులేద ఇలా ఎన్నో కానీ శ్రీకృష్ణతో కలిగే లాలాల్ని తెలుసుకుంటే కచ్చితంగా మీ ఆలోచనల్లో మార్పు రావాల్సింగ్రాఫెర్లో తగు మొత్తంలో ప్రొటీన్లు, ఫైబర్, కొవ్వులు ఉంటే అది శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని స్థిరీకరిస్తుంది. శక్తిని ఇవ్వడమే కాదు. తిన్నామన్న భావనతో ఆరోజు ఆహారాన్ని మతంగా తీసుకునేలా చేస్తుంది.



.. రాత్రి నిద్రకముందు ఏదైనా తినుంటే కొందరిలో ఉపయానికి జీర్ణం కాదు దానివల్ల బ్రేఫాస్ట్ మావేస్తారు. తర్వాత అభ్వతే ఒకేసారి ఎక్కువ మోతాదులో తనే ప్రమాదం ఉంది. తద్వారా మీ జీర్ణవ్యవస్థ మీద ఒత్తిడి ఎక్కువవుతుంది. విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో ఎక్కువ పనిచెబితే నిద్ర లేమి. బరువు పెరగడంలాంటి సమస్యలు తలెత్తుతాయి. జాగ్రత్తగా గమనిస్తే ఫాస్ట్ తీసు కోమంటూ కోటీరం చాలా సంకేతాలు ఇస్తుంది. శరీరానికి శక్తి కావాలి, రాత్రి భోజనం తర్వాత గ్యాప్‌కూడా ఎక్కువగా ఉంచటంవల్ల ఆకలి అనిపిస్తుంది. అలాగే కొన్ని నెల, సంవత్సరాలు తినకుండా ఉంటే శరీరం దానికి అలవాటు పడిపోతుంది. రోజులు అలవాటు చేసుకుంటే మళ్లీ శరీరు స్పందించే తీరు సాధారణమవు తుంది.! టీ, కాఫీలు అకలిని తగ్గిస్తాయి. కాస్త శక్తినీ ఇస్తాయి. కానీ అది కొద్ది సేపే ఆ తర్వాత ఇకని మొదలవుతుంది. ఇప్పుడు నచ్చిన వన్నీ ఒక్కొక్కటిగా తినడం మొద లు పెట్టి ఎక్కడి వరకూ వెళ్తామో తెలీదు. ఇక ఉన్నా లేక పోయినా పొద్దున్న ఏదో ఒకటి తినాల్సిందే కాస్త యోగర్ట్, అరటి పండు తీసుకున్నా మంచిదే . కొందరు ఏది మంచిదో తేల్చుకోలేక మానేస్తుంటారు.కచ్చితంగా ఇవే తినా లన్న నియమం లేదు. ప్రాంతానిననబట్టి, అందుబాటులో ఉన్న వాటినిబట్టి నచ్చింది తీసుకోవచ్చు. బ్రేక్‌ఫాస్ట్‌తో లాభాలు అనేకం.. బరువు తగ్గడం లేదా అదుపులో ఉండటం జరుగుతుంది. భిన్నమైన పోషకాలు అందడంవల్ల గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. ఆందోళనను పరిష్కరిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే జీవితకాలాన్ని పెంచుతుంది. □

# లోభత్వంతో మోక్షమా ?


ఒక వ్యాపారి ఓ సాధువును 'నేను ముక్తిని పొందాలంటే ఏం చేయాలో చెప్పండి స్వామీ!' అనడిగాడు. దానికాయన 'మహాత్ములు చెప్పిన మార్గాన్ని అనుసరించాలి. అభాగ్యులకు దాన ధర్మాలు చేయాలి! అన్నాడు. పిసినారి అయిన ఆ వ్యాపారి ఎక్కువ ఖర్చుపెట్టేందుకు మనసొప్పక, రోజూ పిడికెడు బియ్యం దానం చేయడం ప్రారంభించాడు. కొన్నాళ్లకు మళ్లీ సాధువు వద్దకు వెళ్లాడు. 'నేను చెప్పినట్లు దాన ధర్మాలు చేస్తున్నావా? అంటూ ప్రశ్నించా డాయన. "అవును స్వామీ! రోజూ పిడికెడు బియ్యం ఇస్తున్నాను' బదులిచ్చాడు వ్యాపారి. లోభి అంతరంగం స్వామీజీకి అర్థమైంది. ఏమీ బదులివ్వకుండా.. పక్కనున్న చెట్టు మొదల్ని గోటితో గిల్లసాగాడు. అది లోభి స్వామి మీరే ఏమి మాట్లాడకుండా చెట్టును గిల్లుతున్నారు. మధ్యలో ఆకాశం వంక చూస్తున్నారు. నాకేమీ అర్థం కాలేదు అన్నాడు. 'ఏం లేదయ్యా' నేనీ గోటితో చెట్టును నరుకుతున్నాను. నువ్వలా చూస్తుండు' అన్నాడు సాధువు. ఆ మాటలకు వ్యాపారి నవ్వి అదేంటి స్వామీ! గోటితో చెట్టును నరుకుతున్నారా? గొడ్డలితో చేయాల్సిన పనిని గోటితో చేస్తే అయ్యే పనేనా? అంటూ వ్యంగ్యాస్త్రం విసిరాడు. అప్పుడా సాధు పుంగవుడు పెడికెడు బియ్యంతో మోక్షం ఆశిస్తున్నావు. అదే సాధ్యమైతే, గోటితో చెట్టును నరకటం సాధ్యం కాదా?! అంటూ ఎదురు ప్రశ్నించాడు. ఆ మాటలతో, వ్యాపారి కళ్లు తెరుచుకున్నాయి. తన లోభత్వం, దురాశ తెలిసొచ్చాయి. సాధువుకు నమస్కరించి వచ్చాడు. అప్పటి నుంచి విరివిగా దానాలు చేయటం ప్రారంభించాడు. □



ఆధ్యాత్మికం

# పులిహోర పౌడర్ ఇంట్లోనే..

**పూజ, వ్రతం, పెళ్లి, పేరంటం.. ఇలా ఎన్నో సందర్భాల్లో పులిహోర తప్పని సరిగా ఉంటుంది.** దీన్ని ఇష్టపడనివాళ్లు దాదాపుగా ఉండరు. చింతపండు పులుసు ఉడికించటానికి ఎక్కువ టైం పడుతుంది. పులిహోర మిక్స్ గనుక ఉందంటే క్షణాల్లో పనైపోతుంది. అది కొనకుండా మనమే చేసుకోవచ్చు. అందు కోసం.. యాపిల్ పండంత చింతపండు, అందులో ఎండు సగం బెల్లం, అర కప్పు కొబ్బరి తురుము, 6 చెంచాల ఉప్పు (మీకు తగ్గట్టు కాస్త ఎక్కువలేదా తక్కువ వేసుకోవచ్చు), 5 చెంచాల నువ్వులు, 15ఎండుమిరప కాయలు, 4 చెంచాల చొప్పున శనగ, మినప్పప్పులు, జీలకర్ర, ధనియాలు, అరంచా, మిరియాలు, ఆవలు



**..తాలింపు..** 5 చెంచాల పల్లీలు, నువ్వులు, 2 చెంచాల చొప్పున శనగ, మినప్పప్పులు, చెంచ ఆవాలు, చారెడు జీడిపప్పు, పావు కప్పు నూనె, ఆరేడు కరివేపాకు రెబ్బలు తీసుకోవాలి. **ఎలా చేయాలంటే..** నువ్వులు, ఎండుమిర్చి, శనగ మినప్పప్పులను విడివిడిగా వేయించాలి. వాటిని.. ఆవాలు, మెంతులు, మిరియాలు, ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. అన్నీ చల్లారాక కొబ్బరి తురుము, పసుపు, ఇంగువ, జత చేసి గ్రైండ్ చేయాలి. చింతపండు పొడిపొడిలాడేలా దాన్ని కూడా కొంచెం వేయించి.. బెల్లం పొడి, ఉప్పు కలిపి నూరి.. పప్పుల మిశ్రమంలో కలపాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. పల్లీలు, ఆవాలు, శనగ పప్పు, మినపప్పు, జీడిపప్పు, నువ్వులు, కరివేపాకు ఒక్కొక్కటిగా వేయాలి. ఈ తాలింపు చల్లారనిచ్చి.. పొడర్లో కలపాలి. దీన్ని తడిలేని గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకుంటే సరి. □

# మెడపై ముడతలు పడుతుంటే..

**వయసు పెరుగుగున్న కొద్దీ మెడ వద్ద చర్మం వదులుగా మారి ముడతలు పడడం, సన్నని గీతలు రావడం.. వంటి వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుంటాయి. వీటికి చెక్ పెట్టి యవ్వనంగా కనిపించాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నా సౌందర్యనిపుణులు.**



**మర్దన మృదువుగా..!** ముందుగా గోరువెచ్చని నీళ్లతో, ఆపై నూనె రహిత క్లెన్సర్తో ముఖం, మెడ భాగాలను శుభ్రం చేసుకోవాలి. ఆపై కొద్దిగా ఆలివ్ నూనె తీసుకొని చేతి మునివేళ్ల సహాయంతో ఈ నూనెను మెడ వద్ద అప్లై చేస్తూ గుండ్రంగా రుద్దుతూ రెండు నిమిషాల పాటు మృదువుగా మర్దన చేయాలి. ఇలా మెడ చుట్టూ ఆలివ్ నూనెతో మర్దన చేయడం వల్ల అక్కడి చర్మకణాలకు సహజ తేమ అందడమే కాకుండా వదులైన చర్మం తిరిగి బిగుతుగానూ మారుతుంది.

**వ్యాయామం..** మెడ భాగానికి సంబంధించిన వ్యాయామాలు తప్పకుండా చేయడం ద్వారా అక్కడ చర్మకణాలు పునరుత్తేజితమవుతాయి. ఫలితంగా కొలాజెన్ ఉత్పత్తే అక్కడ చర్మం బిగుతుగా మారుతుంది. అక్కడ మెడ భాగం వద్ద చర్మంపై ఉండే ముడతలు తగ్గుముఖం పట్టడమే కాదు.. వదులుగా మారిన చర్మం తిరిగి బిగుతుగా మారుతుంది.



**తెల్లసొన, తేనెతో..** కోడిగుడ్డులోని తెల్లసొనలో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్ర మాన్ని ముఖం, మెడకు ప్యాక్ వేసుకోవాలి. 15 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికోసారి క్రమం తప్పకుండా ఈ ప్యాక్ అప్లై చేసుకోవడం వల్ల త్వరితగతిన ఫలితం ఉంటుంది.

**పెరుగు, నిమ్మరసంతో...** రెండు చెంచాల పెరుగులో రెండు చుక్కల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ వద్ద ప్యాక్ అప్లై చేసుకోవాలి. తర్వాత పది నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసు కోవాలి. అనంత రం ఐదు నిమి షాల పాటు అలాగే



ఉంచుకొని ఆపై గోరువెచ్చని నీటితో కడిగేసు కోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కలబందతో..** కలబంద గుజ్జు, తేనె.. చెంచా చొప్పున ఒక బౌల్లోకి తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ వద్ద ప్యాక్ వేసి 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే మెడపై ఉన్న ముడతలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. □




## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా ఇండొనేసియా
### 3-1తో చైనా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ఇండోనే సియా జట్టు తొలిసారి విజేతగా అవతరించింది. డిఫెండింగ్ చాంపియన్ చైనా జట్టుతో చైనాలోని కింగ్డావోలో జరిగిన ఫైనల్లో ఇండోనేసియా 3-1తో నెగ్గింది. తొలి మ్యాచ్‌గా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో రివాల్డీ- ఫాదియా జంట 21-11, 21-13తో జువాన్-మెంగ్ యింగ్ జోడీని ఓడించడంతో ఇండోనేసియా 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక రెండో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఫర్హాన్ 21-15, 21-13తో హు జె ఆన్‌ను ఓడించడంతో ఇండోనేసియా ఆధిక్యం 2-0కు పెరిగింది. మూడో మ్యాచ్‌గా జరిగిన మహిళల సింగిల్స్‌లో జు వెన్ జింగ్ 21-12, 21-13తో కుసుమ వర్ధినిపై గెలవడంతో చైనాకు తొలి విజయం దక్కింది. నాలుగో మ్యాచ్‌గా జరిగిన పురుషుల డబుల్స్‌లో షోహిబుల్ ఫిక్రి-డానియల్ మారిన్ట్ జోడీ 21-15, 21-9తో చెన్ జుజున్-హువాంగ్ ది (చైనా) ద్వయంపై గెలిచి ఇండోనేసియాకు టైటిల్‌ను ఖరారు చేసింది.



## ప్రొ హాకీ లీగ్‌లో భారత్ జట్లకు
# మిశ్రమ ఫలితాలు

**ఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ హాకీ లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో భారత జట్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ముందుగా భువనేశ్వర్‌లో జరిగిన భారత మహిళల జట్టు షూటౌట్‌లో 1-2తో ఇంగ్లండ్ జట్టు చేతిలో ఓడిపోగా, అనంతరం భారత పురుషుల జట్టు 2-0 గోల్స్ తేడాతో స్పెయిన్ జట్టుపై విజయం సాధించింది. భారత జట్టు తరఫున మన్దీప్ సింగ్ (32వ నిమిషంలో), దిల్‌ప్రీత్ సింగ్ (39వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. అలాగే ఇంగ్లండ్-భారత్ మహిళల జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో నిర్ణీత సమయం ముగిశాక రెండు జట్లు 2-2తో సమంగా నిలిచాయి. భారత్ తరఫున నవనీత్ కౌర్ (53వ నిమిషంలో), రుతుజా (57వ నిమిషంలో), ఇంగ్లండ్ తరఫున పెయిజ్ గిలోట్ (40వ నిమిషంలో), టెసా హువార్డ్ (56వ నిమిషంలో) ఒక్కో గోల్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించారు. తొలి ఐదు షాట్లు ముగిశాక రెండు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఆ తర్వాత ఆరో షాట్లో రెండు జట్ల క్రీడాకారిణులు విఫలమయ్యారు. ఏడో షాట్లో భారత ప్లేయర్ లాల్‌రెమ్‌సియామి గురి తప్పగా ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ హామిల్టన్ బంతిని లక్ష్యానికి చేర్చడంతో భారత్‌కు ఓటమి ఖరారైంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక
# వికెట్ల హీరోలు




### టాప్ 5లో భారత్‌కు స్థానం నిల్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు కౌంటౌండన్ ప్రారంభమైంది. మరో 24 గంటల్లో ఈ టోర్నమెంట్ మొదలు కానుంది. ఈ నెల 19 నుంచి స్టార్ట్ అయే ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. పాకిస్థాన్, దుబాయ్ వేదికగా మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. 23న పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే ఇప్పటి వరకు జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో చాలా మంది బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. వారిలో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లలో భారత్‌కు స్థానం దొరకలేదు. న్యూజిలాండ్ ఆటగాడు కైల్ మిల్స్ 28 వికెట్లతో నంబర్ వన్ ప్లేస్‌లో ఉన్నాడు. 2002 నుంచి 2013 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 15 మ్యాచ్‌లు ఆడిన మిల్స్ 17.25 యావరేజ్‌తో 28 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 4 వికెట్ల హాల్ సాధించాడు. ఎకానమీ 4.29గా ఉంది. ఇక రెండు స్థానంలో శ్రీలంక దిగ్గజ మాజీ బౌలర్ లసిత్ మలింగా ఉన్నాడు. తన వేగంతో, ప్రత్యేకమైన బౌలింగ్ శైలితో గుర్తింపు తెచ్చుకున్న మలింగా 2006 నుంచి 2017 మధ్య ఛాంపియన్స్ ట్రోఫీల్లో 16 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 30.64 యావరేజ్‌తో 25 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 4 వికెట్ల హాల్ సాధించాడు. ఎకానమీ వచ్చేసి 5.31గా ఉంది. మూడో స్థానంలో కూడా మరో శ్రీలంకన్ ఆటగాడే ఉన్నాడు. అతను మరెవరో కాదు దిగ్గజ బౌలర్ ముత్తయ్య మురళీదరన్. ఈ లెజెండ్ 1998 నుంచి 2009 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 17 మ్యాచ్‌లు ఆడి 20.16 యావరేజ్‌తో 24 వికెట్లు సాధించాడు. రెండు స్లారు నాలుగు వికెట్ల హాల్ సాధించాడు. ఇతని ఎకానమీ 3.60గా ఉంది. ఇక నాలుగో స్థానంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ నిలిచాడు. లీ 2000 నుంచి 2009 మధ్య కాలంలో 16 ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాడు. 26.86 యావరేజ్‌తో 22 వికెట్లు సాధించాడు. బెస్ట్ స్టాట్స్ వచ్చేసి ఓ మ్యాచ్‌లో 38 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించాడు. ఎకానమీ 4.79గా ఉంది. ఐదో స్థానంలోనూ మరో ఆస్ట్రేలియన్ ఆటగాడే ఉన్నాడు. అతనే ది గ్రేట్ గ్లెన్ మెక్‌గ్రాత్. ఫర్ఫెక్ట్ లైన్ అండ్ లెంత్ బౌలింగ్‌కు పెట్టింది పేరైన మెక్‌గ్రాత్ 2000 నుంచి 2006 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 12 మ్యాచ్‌లు ఆడి 19.61 యావరేజ్‌తో 21 వికెట్లు సాధించాడు. ఒక మ్యాచ్‌లో 5 వికెట్ల హాల్ సాధించాడు. అతని ఎకానమీ వచ్చేసి 4.03గా ఉంది.

## రెండో వన్డేలో.. ప్రతీకారం తీర్చుకున్న ఐర్లాండ్
### ఆరు వికెట్ల తేడాతో జింబాబ్వే ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి వన్డేలో జింబాబ్వే చేతిలో ఎదురైన పరాభవానికి ఐర్లాండ్ ప్రతీకారం తీర్చుకుంది. రెండో వన్డేలో ఐర్లాండ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 49 ఓవర్లలో 245 పరుగులకు ఆలౌటైంది. వెస్లీ మెదెవెరె (61), సికందర్ రజా (58) అర్ధ సెంచరీలతో రాణించి జింబాబ్వేకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించారు. వెల్లింగ్టన్ మసకద్జ (35), బ్రియాన్ బెన్నెట్ (30) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, బెన్ కర్రన్ (18), కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (4), జోనాథన్ క్యాంప్బెల్ (2), టిమరుమణి (0), ముజరబా నీ (0), ట్రెవర్టర్ గ్వాండు (2) నిరాశపరిచారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అదైర్ నాలుగు, కర్టిస్ క్యాంఫర్ మూడు వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాశించారు. హ్యూమ్, జాషువ లిటిల్, ఆండీ మెక్‌బ్రైన్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 246 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఐర్లాండ్, 48.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ (89), వన్‌డౌన్ బ్యాటర్ కర్టిస్ క్యాంఫర్ (63) అర్ధ సెంచరీలతో రాణించి ఐర్లాండ్ విజయానికి గట్టి పునాదాలు వేశారు. లోర్కాన్ టక్కర్ (36 నాటౌట్), జార్జ్ డాక్రెల్ (20 నాటౌట్) ఐర్లాండును విజయతీరాలకు చేర్చారు. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో ఆండ్రూ బల్బిర్నీ (11), హ్యారీ టెక్టార్ (7) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. జింబాబ్వే బౌలర్లలో గ్వాండు 2, నగరవ, ముజరబానీ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో ఐర్లాండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జింబాబ్వే ఆధిక్యాన్ని 1-1కి తగ్గించింది. ఈ సిరీస్‌లో నిర్ణయాత్మక మూడో వన్డే ఈ నెల 18న జరుగనుంది.






## ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో..
# బోణీ కొట్టిన గుజరాత్ జెయింట్స్
### యుపి వారియర్స్ ఆరు వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో గుజరాత్ జెయింట్స్ బోణీ కొట్టింది. యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6వికెట్ల తేడాతో గుజరాత్ తొలివిజయం సాధించింది. కాగా ఆర్సీబీతో జరిగిన మొదటి మ్యాచ్‌లో గుజరాత్ ఓటమి పాలైంది. దీంతో రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో ఆ జట్టును చిత్తు చేసింది. వారియర్స్ నిర్దేశించిన విజయ లక్ష్యాన్ని జెయింట్స్ 12 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 18 ఓవర్లలో గుజరాత్ 4 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసి విజయం సాధించింది. వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగినఈమ్యాచ్‌లో గుజరాత్ స్పష్టమైన ఆధిపత్యం చూపించింది. కాగా రెండో మ్యాచుల్లో గుజరాత్‌కు ఇది తొలి విజయం. అంతకు ముందు ఫిబ్రవరి 14న బెంగళూరు చేతిలో గుజరాత్ 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది. లక్ష్యఛేదనలో గుజరాత్‌కుశుభారంభం లభించలేదు. బెత్ మూనీ, దయాళన్ హేమలత ఇద్దరూ డకౌట్ అయ్యారు. అయితే ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు అద్భుతంగా బ్యాటింగ్ చేసి గుజరాత్‌ను గెలిపించారు. కెప్టెన్ ఆష్లే గార్డ్నర్ 52 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. లారా వోల్వార్డ్ 22 పరుగులు చేసింది. ఆ తర్వాత హర్లీన్ డియోల్, డి ఆండ్రా డాటిన్ ఐదో వికెట్‌కు 58 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. హర్లీన్ 30 బంతుల్లో 34 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచింది. డి ఆండ్రా డాటిన్ 18 బంతుల్లో 33 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. యూపీ తరఫున సోఫీ ఎక్లెస్టోన్ 2 వికెట్లు పడగొట్టింది. గ్రేస్ హారిస్, తహిలా మెక్‌గ్రాత్ ఇద్దరూ చెరో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. ఆ జట్టులో చాలా మంది బ్యాటర్లు బాగానే ఆడినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. దీంతో నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. గుజరాత్ తరఫున ప్రియా మిశ్రా 3 వికెట్లతో అత్యధిక వికెట్లు పడగొట్టింది. కెప్టెన్ ఆష్లే గార్డనర్, డిఆండ్రా డాటిన్ ఇద్దరూ చెరో 2 వికెట్లు పడగొట్టారు. కాశ్వి గౌతమ్ 1 వికెట్ పడగొట్టింది.

# వాణిజ్యం

## లిక్విడిటీ లోటు భర్తీకి ఆర్‌బిఐ రూ.43 లక్షల కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 17:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ సవాళ్లను పరిష్కరించడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటు న్నారు. 2024 డిసెంబరులో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బ్యాంకింగ్ వ్యవస్థకు ఊతమిచ్చే చర్యలపై దృష్టి సారించారు. గత నాలుగు నెలల్లో సవాళ్లతో కూడిన లిక్విడిటీ పరిస్థితులను సమర్థంగా నిర్వహించేందుకు ఆర్‌బిఐ రూ.43.21 లక్షల కోట్లను చొప్పించింది. 2024 డిసెంబరు 16నుంచి 2025ఫిబ్రవరి 14 మధ్య బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ లోటు రూ.30వేల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్లకు పెరిగింది. పన్ను ప్రవాహాలు, పరిమిత ప్రభుత్వ వ్యయం, రూపాయికి మద్దతుగా విదేశీ మార్కెట్లో ఆర్‌బిఐ భారీగా జోక్యం చేసుకోవడం ఈ మార్పునకు కారణంగా భావిస్తున్నారు. పెరుగుతున్న లిక్విడిటీ లోటును పరిష్కరించేందుకు, బ్యాంకింగ్ వ్యవస్థలోని సవాళ్లను ఎదుర్కోవడానికి ఆర్‌బిఐ కీలక చర్యలు తీసుకుంది. వేరియబుల్ రేట్ రెపో (విఆర్‌ఆర్) వేలం ద్వారా రూ.16.38 లక్షల కోట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. రోజువారీ విఆర్‌ఆర్ వేలం ద్వారా రూ.25.79 లక్షల కోట్లను అందించింది. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా రూ.60,020 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేసింది. విదేశీ కరెన్సీ కొనుగోలు-అమ్మకం ద్వారా సుమారు రూ.45 వేల కోట్లను వ్యవస్థలోకి చొప్పించింది. లిక్విడిటీ లోటు సమస్యలున్నప్పటికీ, ఓవర్‌నైట్ మనీ మార్కెట్ రేట్లు ఆర్‌బిఐ రెపోరేటు కంటే కొంచెం అధికంగానే ఉన్నాయి. 6.6శాతం నుంచి 6.74 శాతం మధ్య ట్రేడ్‌అవుతున్నాయి. కార్పొరేట్లు, బ్యాంకుల రుణ వ్యయా లపై ఇది నిరంతర ఒత్తిడిని పెంచుతోంది. దీన్ని పరిష్కరిం చాలని బ్యాంకర్లు ఆర్‌బిఐను కోరుతున్నారు. ఆర్థిక సవాళ్లను నిర్వహించడానికి, ఆర్థిక స్థిరత్వానికి మద్దతు ఇవ్వడానికి ఆర్‌బిఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఇటీవలి పాలసీ రేటు కోతకు మద్దతు ఇచ్చింది. దాంతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థలోకి లిక్విడిటీని చొప్పిస్తోంది.



## భారత్‌లో ఎఫ్ఐఐలకు భారీ రిటర్నులే


**ముంబై, ఫిబ్రవరి 17:** భారత ఈక్విటీ మార్కెట్లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) తరలిపోవడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ స్పందించారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి మెరుగైన ప్రతిఫలం అందుతోందని, అందుకే వారు లాభాల స్వీకరణకు దిగుతున్నారని చెప్పారు. పెట్టుబడులకు మెరుగైన రాబడులు ఇచ్చే వాతావరణం భారత్‌లో ఉందని పేర్కొన్నారు. ముంబైలో ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇదే అంశంపై ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే మాట్లాడుతూ, ప్రపంచం ఎదుర్కొంటున్న ఒడుదుడుకుల్లో ఇదీ ఒకటి అని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికాకు చెందిన ఎఫ్ఐఐలు తిరిగి వారి దేశానికి వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, ముమ్ముందూ వృద్ధి కొనసాగుతుందన్నారు. ద్రవ్యోల్బణానికి సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, ధరలను స్థిరంగా ఉంచేందుకు సప్లయ్‌కు సంబంధించి చర్యలను ప్రభుత్వం చేపడుతోందని, డిమాండ్‌కు సంబంధించిన ఆర్‌బిఐ నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ కింద ఉన్న బీమా హామీ మొత్తాన్ని రూ.5 లక్షలకు మించి పెంచాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం నాగ రాజు వెల్లడించారు.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. వరుసగా 8 సెషన్లుగా నష్టాలు చవిచూసిన సూచీలు, ఎట్టకేలకు స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయమంతా నష్టాల్లో చలించిన సూచీలకు ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. ముఖ్యంగా బ్లూచిప్ స్టాక్స్ అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇంట్రాడేలో 75,294.76 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 57 పాయింట్లు పెరిగి 75,996.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.25 పాయింట్ల లాభంతో 22,959.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 86.87 రూపాయలుగా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.05 డాలర్ల వద్ద కొనసాగింది.




## జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్‌కు కొత్త ఎండి

**ముంబై, ఫిబ్రవరి 17:** జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తన కొత్త మేనేజింగ్ డైరెక్టర్‌గా 'అనురాగ్ మెహ్రోత్రా'ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఆటోమోటివ్ పరిశ్రమలో దాదాపు మూడు దశాబ్దాల అనుభవం ఉన్న అనురాగ్, ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీలలో పనిచేశారు. సేల్స్, మార్కెటింగ్, స్ట్రాటజీ, వ్యాపార అభివృద్ధిలో కీలక పదవులు చేపట్టిన 'అనురాగ్ మెహ్రోత్రా' జెఎస్‌డబ్ల్యూ మోటార్ ఇండియాలో చేరడానికి ముందు, టాటామోటార్స్ కమర్షియల్ వెహికల్స్‌లో స్ట్రాటజీ అండ్ ఇంటర్నేషనల్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. అంతకంటే ముందు ఫోర్డ్ ఇండియాకు ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కంపెనీ మాజీ సిఇఒ, రాజీవ్ చాబా ఇకపై జాయింట్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా నిర్వహణ, వాటాదారులకు సలహా ఇస్తుంటారు. బ్రాండ్‌ను దేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ ప్లేయర్‌లలో ఒకటిగా తీర్చిదిద్దడంలో రాజీవ్ చాబా కీలక పాత్ర పోషించారు. ఈయన సారథ్యంలోనే కంపెనీ అనేక కొత్త ఉత్పత్తులను ప్రారంభించింది.



## హ్యుండాయ్ ఎగుమతుల్లో భారత్ టాప్

**ముంబై, ఫిబ్రవరి 17:** భారత దేశంలో 1999లో మొదలైన హ్యుండాయ్ ప్రస్థానం నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. ఇక్కడి నుంచి దాదాపు 60 దేశాలకు కార్లను ఎగుమతి చేస్తోంది. ఇలా ఇప్పటి వరకూ 3.7 మిలియన్లకు పైగా కార్లను రవాణా చేసింది. హ్యుండాయ్ కార్లకు ప్రపంచ వ్యాప్తంగా ఎందరో అభిమానులు ఉన్నారు. ఆధునిక టెక్నాలజీ, లేటెస్ట్ ఫీచర్లు, అనుకూల ధర కలిగిన ఈ కార్ల విక్రయాలు మార్కెట్‌లో జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఐ10 విభాగంలోని ఐ10, గ్రాండ్ ఐ10, గ్రాండ్ ఐ10 నియోస్ కార్లు మన దేశం నుంచి దాదాపు 1.5 మిలియన్ల యూనిట్లకు పైగా ఎగుమతి అయ్యాయి. అలాగే వెర్నా, వెర్నా ట్రాన్స్ ఫార్మ్, ఫ్లూడిక్ తదితర వెర్నా విభాగానికి చెందిన 5 లక్షల యూనిట్లు తయారయ్యాయి. 2024లో ఎక్స్ టర్ మైక్రో ఎస్ యూవీ ఎగుమతులను కంపెనీ ప్రారంభించింది. క్రెటా, అల్కాజార్, వెర్నా, ఎక్స్ టర్, ఐ10 తదితర అనేక మోడళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. సుమారు 25 ఏళ్లలో భారత్ నుంచి దాదాపు 150కి పైగా దేశాలకు కార్లను సరఫరా చేసినట్టు హ్యుండాయ్ కంపెనీ తెలిపింది. ఈ సంస్థకు తమిళనాడులో తయారీ కేంద్రాలు ఉన్నాయి. దక్షిణ కొరియా వెలువల ఈ కంపెనీకి అతి పెద్ద ఎగుమతి దారుగా మన దేశం మారింది. ఇటీవలే దక్షిణాఫ్రికాకు ఎక్స్‌టర్ మోడల్ ఎగుమతులు మొదలయ్యాయి. అక్కడి మార్కెట్‌లో భారత్ తయారు చేసిన ఎనిమిదో వాహనంగా ఎక్స్ టర్ గుర్తింపు పొందింది. భారత దేశం నుంచి ప్రయాణికుల వాహనాలను ఎగుమతి చేసే అతి పెద్ద సంస్థగా హ్యుండాయ్ మోటారు ఇండియా నిలిచింది. గత 25 ఏళ్లలో 3.7 మిలియన్ యూనిట్ల కు పైగా ఎగుమతి చేసి, మన దేశానికి గణనీయమైన ఫారెక్స్‌ను సంపాదించి పెట్టింది. అలాగే ప్రపంచ పటంలో మన దేశానికి మంచి గుర్తింపును తీసుకువచ్చింది. 2024లో హ్యుండాయ్ 1,58,686 వాహనాలను ఎగుమతి చేసినట్టు కంపెనీ తెలిపింది. అలాగే ఆఫ్రికాకు ఒక మిలియన్ వాహనాలను ఎగుమతి చేయడం ద్వారా మైలురాయిని సాధించింది. భారతీయ ఇంజినీరింగ్‌పై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న నమ్మకానికి చిరునామాగా మారింది.



## ఎగుమతులపై ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్ తక్కువే!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** తమ దేశ ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతి సుంకాలతో విరుచుకుపడుతున్న విషయం విదితమే. ఇందులో మిత్ర దేశమైన భారత్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండబోదని ఇటీవల ప్రధాని మోడీ సమక్షంలోనే తేల్చి చెప్పారు. దీంతో మన దేశంపై వాణిజ్య ఆంక్షలు ఉండొచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే అమెరికా సుంకాల పెంపువల్ల భారత ఎగుమతులపై తక్కువ ప్రభావమే ఉంటుందని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. 'ఇప్పుడున్న అంచనాలప్రకారం, భారతఉత్పత్తులపై అమెరికా అత్యధికంగా 15-20 శాతం వరకు సుంకాలు విధించినా ఆ ప్రభావం మనపై పరిమితంగానే ఉంటుంది. మనఎగుమతులపై కేవలం 3నుంచి 3.5శాతం మాత్రమే ప్రభావం పడుతుంది. దాన్ని కూడా ఎగుమతుల లక్ష్యాలు పెంచుకొని తగ్గించుకునే అవకాశం మనకు ఉంది' అని ఎస్‌బిఐ తమ నివేదికలో పేర్కొంది. అంతేకాకుండా ఎగుమతుల్లో వ్యూహాత్మక వైవిధ్యం, విలువలు పెంచుకోవడం, కొత్త వాణిజ్య మార్గాలను అన్వేషించడం వంటి చర్యలతో అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని ఎస్‌బిఐ అంచనా వేస్తోంది. ఐరోపా, మధ్యప్రాచ్యం, ఇతరదేశాలతో న్యూఢిల్లీ వాణిజ్య బంధం పెరుగుతున్న వేళ, సరఫరా గొలుసును బలోపేతం చేసుకునే అవకాశాలపై భారత్ దృష్టిపెట్టొచ్చని తెలిపింది. అప్పుడేఎగుమతుల్లో స్థిరత్వం సాధించొచ్చని అభిప్రాయపడింది. భారత్ ఉత్పత్తులపై అమెరికా గత కొంతకాలంగా స్థిరమైన సుంకాలను విధిస్తోంది. ప్రస్తుతం మన దేశ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు సగటు రేటు 3.3శాతం అయితే అమెరికా ఉత్పత్తులపై మన దేశం విధిస్తున్న టారిఫ్‌ల సగటు రేటు 17శాతంగా ఉంది. భారత్‌కు అమెరికా ఎగుమతి చేస్తున్న వస్తువుల విలువలో 75శాతం వరకు సగటు టారిఫ్ 5శాతం లోపే ఉంది. అందువల్ల సుంకాలు పెంచినా మనపై ప్రభావం తక్కువేనని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.